ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
30-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 119, పేజీలు : 12 వెల : 6.50

జూన్ 7న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 2లో

ఎపిలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు

# కాల్వల అభివృద్ధికి చర్యలు

## గట్లను ఆధునీకరించి ఉద్యానాల ఏర్పాటు

## ప్రతి కాల్వకట్టపైన మురుగునీటి శుద్ధి కేంద్రాలు

## నాడు, నేడులో భాగంగా రాష్ట్రాభివృద్ధికి చర్యలు: సిఎం జగన్



**విజయవాడమే29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.దాంతో పాటు కాల్వలను ఆధునీకరించి,వాటిపై ఉద్యానాలు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాలి. నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకుని ఎక్కడిక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలు అందుబాటులో తీసుకుని రావాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని బాధ్యతయుతంగా నిర్వహించాలి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అమలవుతున్న పనులను సత్వరం పూర్తి చేయాల్సి ఉంటుంది. నీటి శుద్ధి, పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటికి విస్తరించడం, పూడిక తీయడం, కట్టలను అభివృద్ధి వంటి కార్యక్రమాలను సత్వరం పూర్తి చేసే దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంది. కాల్వలను అభివృద్ధి చేయడం ద్వారా నీటి ప్రవాహ సామర్థ్యం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి వీలు చిక్కుతుందని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.

ఆయన ఆదేశాలను అనుసరించి ఇరిగేషన్ అధికార యంత్రాంగం కాల్వల ఆధునీకరణపై దృష్టిని కేంద్రీకరించింది. సిఎం జగన్మోహనరెడ్డి కాల్వల ఆధునీకరణకు సంబంధించి ఆయా అధికారులకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తూ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్‌ను పరిశీలించినప్పుడు తగినరీతిలో అభివృద్ధి చెందలేదన్నారు.వీటి ద్వారా పూర్తి స్థాయిలో సాగునీరు అందాలన్నారు.అందుకు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వీటి పూడికతీత, విస్తరణతో పాటుగా కట్టలు అభివృద్ధి చేయడంతో పాటుగా నిర్దేశిత ప్రాంతాల్లో నీటిశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ, అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు. కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు.మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలను వివరించారు. కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్ట్రన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్ట్‌లుగా చేయాలి. ఈ కార్యక్ర ≫2




## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్-12

## నిర్ణీత కక్ష్యను చేరిన ఉపగ్రహం

## గగన్‌యాన్ ప్రయోగానికి షార్‌దే మేజర్ రోల్: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో భారత్ ఒక ప్రతిష్టాత్మక ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి సోమవారం ఉదయం జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ గురి తప్పకుండా గగన విహారం చేసింది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 2018 తర్వాత క్రయోజనిక్ దశ ఇబ్బంది లేకుండా ఈ ప్రయోగం విజయవంతమైంది. భారత శాస్త్రవేత్తలు క్రయో ఇంధనంతో జిఎస్ఎల్‌వి తరహా ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత షార్ నుంచి ఇది 15వ ప్రయోగం. అయితే ఇందులో నాలుగు అపజయాలు, రెండు పాక్షిక విజయాలు ఉన్నాయి. 2018 డిసెంబర్ 19న జిఎస్ఎల్‌వి ప్రయోగం విజయం తర్వాత ఈ తరహా రాకెట్లు సోమవారం మాత్రమే సక్సెస్ సాధించడం విశేషం. 2021 ఆగస్టు 12న శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ మూడవ దశ అయిన క్రయో ఇంధన దశ వైఫల్యంతో నేలకూలింది. అప్పటి నుంచి శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా ఈ తరహా రాకెట్‌ను రూపొందించలేకపోయారు. దీనికి గల కారణాలను ఇస్రో పెద్దలను సోమవారం మీడియా సెంటర్‌లో ప్రశ్నించినప్పటికీ 'ఏ దిల్ మాంగే మోర్' అని నవ్వుతూ ఇస్రోచైర్మన్ సోమనాథ్ ≫2

# మరిన్ని సీట్లతో పవర్‌లోకి



సోమవారం తాడిపత్రిలో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## మళ్లీ జగనే సిఎం

## టిడిపి మేనిఫెస్టోలో అన్నీ అసత్యాలే

## - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ఎవరెన్ని కుట్రలు పన్నినా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతం కంటే వచ్చే ఎన్నికల్లో అధిక సీట్లు సాధించి అధికారంలోకి వస్తారని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పాత అపద్దపు హామీలతో కొత్త అపద్దపు హామీలు కలిపి ఇటీవల టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిందని మంత్రి ఆరోపించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి రూరల్ మండలంలో నిర్వహించిన పాదయాత్రను సోమవారం ముగించారు. ఇప్పటికే పెద్దపప్పూరు పెద్దవడుగూరు మండలాల్లో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా తాడిపత్రిలోని కడప రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడారు. 2014 ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చారు. 100 పేజీలతో ఆ ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టో విడుదల చేసింది. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించినట్లు మంత్రి గుర్తు చేశారు.

ఇప్పుడు మళ్లీ చంద్రబాబునాయుడు అపద్దపు హామీలతో కలిపి టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిందని, ఇప్పటి నుంచి ఆ మేనిఫెస్టోనే ప్రజలను మభ్య పెట్టేందుకు టిడిపి కార్యకర్తలు యత్నిస్తున్నారని, ఆ ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి ప్రాంతంలో ఫ్యాక్షన్ పాలిటిక్స్‌ను పక్కనపెట్టి ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నాడని ఆయన అభినందించారు. తాడిపత్రి ప్రాంత ప్రజలు పెద్దారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమంలో పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించి మహానటుడు అయ్యారని ≫2

## సివిసిగా ప్రవీణ్ కుమార్

# బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 29:** కేంద్ర ప్రభుత్వపరిధిలోని విజిలెన్స్‌కమిషన్‌కు కొత్త కమిషనర్ నియామకం జరిగింది. ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ సోమవారం కేంద్ర విజిలెన్స్‌కమిషనర్‌గా పదవీప్రమాణం చేసారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీవాస్తవచేత రాష్ట్రపతిభవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం తాత్కాలిక సివిసిగానే వ్యవహరిస్తున్నారు. గత ఏడాది డిసెంబరునుంచి అప్పటి కమిషనర్ సురేష్ ఎన్‌పటేల్ పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి సివిసి ఖాళీగానే ఉంది. చివరకుపూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీవాస్తవనే పూర్తిస్థాయి సివిసిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

1988 బ్యాచ్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ అసోం మేఘాలయ కేడర్‌కు చెందిన వారు. వివిధశాఖల్లో ఉన్నతస్థాయి కొలువుల్లో కొనసాగారు. తొలుత విజిలెన్స్‌కమిషనర్‌గా చేరిన శ్రీవాస్తవ తన హయాంలో కేంద్రానికి అనేక కీలక అంశాల్లో సేవలందించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ వివాదాల పరంగా అప్పటి వాణిజ్య శాఖ ≫2

## నావిక్ ఉపగ్రహ రూపకర్త

# మన కాకినాడ భాస్కర్

## షార్‌లో పలువురి అభినందనలు



**శ్రీహరికోట (తడ), మే 29 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇటీవల మన తెలుగు శాస్త్రవేత్తలు కూడా వినువీధుల్లో విజయపతాక ఎగరేస్తున్నారు. కాకినాడకు చెందిన కోట వెంకట సత్య భాస్కర్ సోమవారం శ్రీహరికోటనుంచి విజయవంతంగా కక్ష్యలో చేరిన ఎన్‌విఎస్01 నావిగేషన్ ఉపగ్రహానికి శాటిలైట్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. నావిగేషన్ సిరీస్‌లోనే ఇది పెద్ద ఉపగ్రహం కావడమే కాకుండా ఇందులో అత్యంత శక్తివంతమైన సుదీర్ఘకాలం ఉపయోగకరమైన ఆధునిక టెక్నాలజీని రూపొందించారు. నావిక్ తరహాలో సెకండ్ జనరేషన్ మొదటి ఉపగ్రహం ఇది. ఇందులో ప్రవేశపెట్టిన ఎల్1 అనే ఫ్రీక్వెన్సీ ద్వారా మొట్టమొదటిసారి ఇప్పటికే పనిచేస్తున్న ఇతర జిపిఎస్ వ్యవస్థలతో కలిసి పనిచేసే అద్భుత అవకాశం ఉంటుంది. అందుచేత ఈ ఉపగ్రహం కొంత భిన్నమైనది, కీలకమైనదిగా శాస్త్రవేత్తలు అభివర్ణించారు. కోట వెంకటసత్యభాస్కర్ ఇంతకుముందు కూడా మైక్రోశాట్ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకున్నారు. మిషన్ శక్తిగా ఈ శాటిలైట్ గగనంలోకి దూసుకెళ్లింది. సిఎంఎస్ 01 కమ్యూనికేషన్ ఉపగ్రహ తయారీలో కూడా ≫2

# న్యూఢిల్లీలో ఎపి స్విమ్మర్ల జైత్రయాత్ర



న్యూఢిల్లీలో జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో విజయఢంకా మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు

## 59 పతకాలు కైవశం

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్ఏ) సభ్యులు విజయదుందుభి మోగించారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఈతల పోటీల్లో మరో చరిత్ర సృష్టిస్తూ జైత్రయాత్ర కొనసాగించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో మొత్తం 59 పతకాలను కొల్లగొట్టారు.

సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్‌బికెఎఫ్) 8వ జాతీయ ఈతల పోటీలను న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈపోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స అసోసియేషన్ (డిఎస్ఏ) స్విమ్మర్లు 8 మంది పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొన్నారు. అసోసియేషన్ (డిఎస్ఏ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీ దంపతులు స్విమ్మర్లకు శిక్షణ ఇచ్చారు. ఐఎం, ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్‌స్ట్రోక్ 400, 200, 100, 50, 25 మీటర్ల విభాగంలో వయసుల వారీ కేటిగిరుల్లో వీరు తలపడ్డారు. కోచ్ పాండురంగారావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం పోటీల్లో గంజి మోహన్‌బాబు (75+) 2 పసిడి, 1 రజితం, దిడ్డి పాండురంగారావు (65+) 3 పసిడి, పి పాండురంగారావు (57+) కోచ్ 3 పసిడి, బి వన నాగలక్ష్మి (55+) 1 పసిడి, 2 రజితం, పి లక్ష్మి (51+) 3 పసిడి, పి రమాదేవి (45+) 3 రజితం, ఎం శోభా (45+) 2 పసిడి, 1 కాంశ్యం, ఎస్ ఆదిలక్ష్మి (40+) 3 పసిడి, కె సరితాదేవి (40+) 3 పసిడి, ఎం వినుషా (40+) 3 పసిడి, వై రామారావు (35+) 2 పసిడి, 1 రజితం, వి సురేష్ 1 పసిడి, డి జైతేజ్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, సిజి దీపక్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, డి సతీష్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, ఏ తనిష్క అండర్ 14లో 1 పసిడి, 2 రజితం, జి మాధవ్ అండర్ 14లో 2 రజితం, 1 కాంశ్యం, కుశాల్ అండర్ 14లో 1 పసిడి, 1 కాంశ్యం, టిఎం చరణ్‌తేజ్ అండర్ 14లో 1 పసిడి, 1 రజితం, జి లోకేష్ అండర్ 14లో 2 రజితం, వి నాగార్జున అండర్ 11లో 2 రజితం, ఎం అనన్య లక్ష్మీసాయి అండర్ 8లో 1 పసిడి పతకం సాధించారు.

విజేతలను ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకర్, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, మేనేజ్ మెంట్ ఆర్గనైజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, అధ్యాపకులు జల్లా తిరుపతిరావు, ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు, న్యాయవాది ఆకుల స్వాతి-విజయ, మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, అధ్యక్షులు పి పాండురంగారావు, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, చెరుకూరి రమేష్, సీనియర్ స్విమ్మర్లు కొల్లి మార్షల్‌స్టాలిన్, డాక్టర్ సామినేని దీపకకుమార్, పి చంద్రమౌళి, కుర్ర శ్రీనివాస్, చిట్యాల మోహన్ రావు, ఏ అయ్యప్ప, కృష్ణ, రాధాకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## త్రిపురాంతకంలో

# ఘోర ప్రమాదం

## కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ఐదుకు చేరిన మృతులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య సోమవారానికి ఐదుకు చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడ నుంచి హిందూపురం వెళ్లేందుకు ప్రయాణికులతో బయలుదేరింది. అయితే అది త్రిపురాంతకం మండల కేంద్రానికి వెళ్లకుండా వెలుపల ఉన్న జాతీయ రహదారిపై వెళ్తుంది. అదే సమయంలో విజయవాడకి చెందిన కొందరు వ్యక్తులు అనంతపురం నుండి విజయవాడ కారులో బయలుదేరారు. విజయవాడ నుంచి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, అనంతపురం నుంచి వెళ్తున్న కారు 544డి జాతీయ రహదారిపై ఉన్న ≫2

## కేంద్ర మంత్రులతో

# సిఎం విస్తృత చర్చలు

## రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించాలని కోరిన సిఎం జగన్

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన ముగిసింది.ఆయన సోమవారం రాష్ట్రానికి బయలు దేరారు.ఈ నెల 26 సాయంత్రం ఢిల్లీ వెళ్లిన సిఎం జగన్ 28వ తేది రాత్రి పొద్దుపోయేవరకు బిజిబిజిగా గడిచింది. ఢిల్లీలో అడుగుపెట్టిన తొలిరోజునే ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లు పైగా రెవెన్యూలోటు నిధులను అందించినందుకు ఆయన ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆమెతో జరిపిన భేటీలో రాష్ట్రానికి విభజన హక్కుల చట్టం పరిధిలో రావాల్సిన నిధులు, పోలవరానికి అత్యవసర నిధుల కేటాయింపు తదితరంశాలపై ప్రస్తావించారు. తొమ్మిదేళ్లగా అపరిష్కృతంగా ఉన్న అనేక ప్రాజెక్టుల నిర్మాణ సమస్యలు,నిధుల విడుదల తదితర అంశాలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించాలని కోరారు. మలి రోజున ఆయన ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన కీలకంగా. ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సి వుందన్నారు.లాజిస్టిక్ రంగంలో వ్యయం తగ్గాలని కోరారు.దేశంలో సరుకు రవాణా కారిడార్,జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం చేస్తున్న వ్యయం ప్రశంసనీయమన్నారు.

ఎపిలో కుడా పోర్టు ఆధారిత రవాణా అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు.పలు విషయాల్లో రాష్ట్రం అమలు చేస్తున్న కార్యక్రమాన్ని వివరించారు. ఆయన ప్రసంగానికి ప్రధాని మోడీను అభినందనలు లభించినట్లు సమాచారం. అదే రోజు సాయంత్రం సిఎం జగన్ కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు. పోలవరం నిర్మాణానికి తక్షణ సహాయంగా రూ.10వేల కోట్లు నిధుల కేటాయింపు, రావాల్సి బకాయిల విడుదల,ఇతర సాగునీటి పథకాల గురించి సిఎం జగన్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్ చర్చించారు. నిన్న సిఎం జగన్ నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాత్రి కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో బేటీ అయ్యారు.ఈ సమావేశంలో అమిత్‌షాతో సిఎం జగన్ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు,విభజన చట్ట హామీలు అమలు. తెలంగాణా నుంచి రావాల్సిన డిస్కం బకాయిలు,పోర్టులు, కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు, విశాఖ ప్రైవేటీకరణ చర్యలు నిలుపుదల, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదితరంశాలపై చర్చించారు. వీటన్నింటికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఆయన నేడు రాష్ట్రానికి చేరుకున్నారు.



షార్ మీడియా సెంటర్‌లో రాకెట్ శాటిలైట్ నమూనాలు ప్రదర్శిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, శాస్త్రవేత్తలు

# కాల్వల అభివృద్ధికి చర్యలు

మాల్సిని నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలి కల్వలపై పార్కులు, పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లుతో వాటిని ఏర్పాటు చేయాలి.మిషన్ ఫర్ క్లీన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తా రన్నారు. అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారు.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను అధికారులు రూపొందించాలన్నారు కల్వల సుందరీకరణతో పాటుగా నదుల గట్లును ఆధునీకరించాలన్నారు. స్థలాభావ ఇతరకాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక ఆకర్షణీయంగా రూపొందించాలన్నారు. సాగుకు, మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర,గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ధి చేయడమే లక్ష్యంగా పున్నయన్నారు,కాలవల గట్టపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాకింగులు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు.ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను ఇదే సమా వేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు. 10 వేల కిలో మీటర్లు గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు.ముందుగా 1344 కిలో మీటర్లు,36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సౌందర్యరీకరణ విషయంలో లైనింగ్‌లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వలకట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్‌వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి,సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు.

# త్రిపురాంతకంలో ఘోర ప్రమాదం

సివిల్ సప్లై గోడౌన్ వద్దకు వచ్చే సరికి అదుపు తప్పి ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ఉన్న ఆరు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడికి అక్కడే ముగ్గురు మృతిచెందారు. మృతులు పిల్లి శ్రీను(28), పిల్లి చంద్రశేఖర్ (21), గ్రంధి వెంకట సాయి కుమార్(31) అక్కడికక్కడే మృతి చెందగా ఆర్‌కే రాజు (27) వినుకొండ వైద్యశాలకు వెళ్లిన తరువాత మృతి చెందాడు.ఆర్ భవాని శంకర్ వినుకొండ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అతనితో పాటు వినుకొండ తరలించిన కోయని రాజు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. అయితే రాత్రి నుంచి చికిత్స పొందుతున్న కోయాని రాజు(32) సోమవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 5 కి చేరింది. ఎస్సై వెంకట సైదులు అతని సిబ్బంది కొందరు ప్రయాణికులు సహాయంతో కారులో ఇరుక్కు పోయిన క్షతగాత్రులను బయటకు తీశారు. ఎస్సై వెంకట సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 'నావిక్' ప్రయోగం సక్సెస్

సమాధానమిచ్చేశారు. ఇదిలావుంటే సోమవారం ఉదయం శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లే సరిగ్గా 10.42 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్‌వి సిరీస్‌లోని అతి పొడవు ఉన్న రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. 420 టన్నుల బరువు ఉన్న మూడు దశల రాకెట్‌లో మొదటి ఘన ఇంధన దశ ఎస్ 139 సక్రమంగా మండి నిటారుగా పైకి ఎగిరింది. ఆ తర్వాత ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉన్న నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్లు మండుకోని అత్యంత వేగంగా రాకెట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లాయి. 40 టన్నుల బరువు ఉన్న రెండవ ద్రవ ఇంధన దశ కూడా సక్రమంగా నడిచి గమ్యస్థానం వైపు రాకెట్ పయనించింది. అయితే ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు కొంతకాలంగా కొరకరాని కొయ్యగా మారిన క్రయో ఇంధన దశ అంటుకుంది. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛీఫ్‌తో సహా పలువురు శాస్త్రవేత్తలు ఈ దశ పయనాన్ని ఊపిరి బిగబట్టి వీక్షించారు. మొత్తంమీద రాకెట్‌ను ప్రయోగించిన అనంతరం 18 నిమిషాల 45 సెకన్లకు భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01ని ఈ రాకెట్ భూమికి ఉపరితలంలోని 170 కిలోమీటర్ల (పెరిజి) వద్ద క్షేమంగా విడిచిపెట్టింది. అప్పటికి రాకెట్ వేగం సెకనుకి 9 వేల 750 మీటర్లుగా ఉంది. ఉపగ్రహం అంతరిక్షంలో చేరిన దృశ్యాలను వీడియో తెరల మీద చూసిన శాస్త్రవేత్తలు, షార్‌లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన ఐదువేల మంది సందర్శకులు, మీడియా సెంటర్‌లోని ప్రతినిధులు ఒక్కసారిగా చప్పట్లు చరుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**ఇతర దేశాల వ్యవస్థలతో కలిసి నావిగేషన్ సేవలు**

సోమవారం అంతరిక్ష కక్ష్యను చేరిన 2232 కిలోల బరువు ఉన్న మన నావిగేషన్ ఉపగ్రహం ఇప్పటిదాకా ప్రయోగించిన నావిక్ ఉపగ్రహాలలో అతిపెద్దది. ఈ ఉపగ్రహం బరువు ఎక్కువ కావడంతో జీఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా మాత్రమే ప్రయోగించాల్సి వచ్చింది. అయితే బరువు ఎక్కువైనప్పటికీ ఈ ఉపగ్రహంలో ఎల్1 అనే సాంకేతిక వ్యవస్థను మొట్టమొదటిగా ప్రవేశపెట్టారు. ఈ ఫ్రీక్వెన్సీ వల్ల ఇప్పటివరకే వినియోగంలో ఉన్న ఇతర దేశాల జీపిఎస్ వ్యవస్థలను అనుసంధానం చేసుకొని ఇది భారతదేశానికి సేవలందిస్తుందని శాటిలైట్ డైరెక్టర్ అయిన మన తెలుగు శాస్త్రవేత్త కోట వెంకటసత్య భాస్కర్ తెలిపారు. 12 సంవత్సరాల పాటు ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి భారత్‌కు సేవలందిస్తుంది. నావిక్ ఉపగ్రహాలు మరిన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే వినియోగంలో ఉన్న వాటితో సోమవారం ప్రయోగించిన తాజా ఉపగ్రహం చేరుతుందని, అయితే మరో నాలుగు ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రతి ఆరు నెలలకొకసారి ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నావిక్ వ్యవస్థ భవిష్యత్ అవసరాలకు, ముఖ్యంగా వాహన దారులకు ఇంకా చేరువవుతుందన్నారు. ముఖ్యంగా జీఎస్ఎల్‌వి రాకెట్ వైఫల్యాల తర్వాత తమకు కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు సంపూర్ణ సహకారం మరవలేనిదని ఇస్రో ఛీఫ్ చెప్పారు. షార్‌లో త్వరలో జరగనున్న వివిధ ప్రయోగాల గురించి కూడా ఆయన చెప్తూ ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి శ్రీహరికోట మేజర్ రోల్ పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. షార్‌లో ఈ ఏడాది నాలుగు నెలల్లో నాలుగు విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించామని, ఇందుకు సంబంధించిన లాంచ్ ఆథరైజేషన్ బోర్డ్ ఛైర్మన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, అధికారులను అభినందించారు. వచ్చే ఏడాది గగన్‌యాన్‌కు సంబంధించిన వ్యోమగాములు లేకుండా పంపించే మానవ రహిత ప్రయోగం కూడా శ్రీహరికోట నుంచి ఉంటుందని సోమనాథ్ స్పష్టం చేశారు.

**మండే ఎండలో రాకెట్ ప్రయోగ వీక్షణ**

శ్రీహరికోటలోని విజిటర్స్ గ్యాలరీలో సోమవారం ఎండలో వీక్షకులు ఇబ్బందిపడ్డారు. ఐదువేలమందికి పైగా సందర్శకులు రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఆన్‌లైన్‌ద్వారా పేర్లు నమోదుచేసుకున్నారు. అయితే ఉదయం పెద్దగా జనసందడి కనిపించలేదు. రాకెట్ ప్రయోగసమయానికి వాహనాలు బారులుతీరాయి. రాకెట్ ప్రయోగాన్ని చూశామోచ్చేలా అన్నట్లుగా ఎండను తట్టుకోలేక ఎక్కువమంది వాహన దారులు తిరిగి వెళ్లిపోయారు.

## నావిక్ ఉపగ్రహ రూపకర్త మన కాకినాడ భాస్కర్

భాస్కర్ శాటిలైట్ డైరెక్టర్. ఈ ఉపగ్రహం సైతం అత్యంత ఉపయోగకరమైనది. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన కోట గణపతిరావు, సుబ్బలక్ష్మిల కుమారుడు భాస్కర్ దుర్గాపూర్‌లోని ఎన్ఐటిలో విద్యాభ్యాసం చేశారు. బిట్స్ పిలానిలోనూ ఆయన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ కోర్సులో ఉత్తీర్ణులయ్యారు. ఆయన తండ్రి గణపతిరావు సైతం ఇస్రోలో ఉద్యోగిగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో శాస్త్రవేత్తగా ఉంటూ కీలకమైన నావిక్ ఉపగ్రహానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు. తనకు సహకరించిన ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సహచర శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సోమవారం కొత్త సివిసి ప్రవీణ్‌కుమార్ బాధ్యతల స్వీకారానికి హాజరైన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ

# సివిసిగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

డిప్యూటీ కార్యదర్శి డైరెక్టర్ హోదాలో సేవ లందించారు. రైట్స్‌లో చీఫ్ విజిలెన్స్ అధికారిగా పనిచేసారు. జెఎన్ఎన్‌యుఆర్ఎంలోను మిషన్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. హోంశాఖలో అదనపు కార్యదర్శి, ప్రత్యేకకార్యదర్శిగాపనిచేసిన శ్రీవాస్తవ ఐపిఎస్, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలనియామకాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవహారాలను పర్యవేక్షించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధానిమోదీ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 7న కేబినెట్ భేటీ

**విజయవాడ,మే29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జూన్ నెల7న జరుగనున్నది. సిఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశ ప్రాంగణంలో ఉదయం 11గంటల ప్రాంతంలో ఈ సమావేశం జరుగుతుంది. రాష్ట్రంలో పలు సంక్షేమ కార్యక్రమాల అమలు,అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితరఅంశాలపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు తీసుకునేందుకు ప్రభుత్వం తీసుకునే పలు నిర్ణయాలపై మంత్రి వర్గం చర్చిస్తుంది.మంత్రివర్గ సమావేశ నేపథ్యంలో ఆయా కీలక సంక్షేమ శాఖలను ప్రతి నివేదికను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.ఆయా ప్రభుత్వ యంత్రాల నుంచి వచ్చే అంశాల ఆధారంగా మంత్రివర్గంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

## రఘునందన్‌రావుపై రూ.1000 కోట్ల పరువు నష్టం దావా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే29:** దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఐఆర్‌బి సంస్థ లీగల్ నోటీసు పంపింది. ఔటర్ రింగ్ రోడ్డు కాంట్రాక్టుల్లో అవకతవకలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేసినందు వల్ల తమకు పరువు నష్టం జరిగిందని, దీనికి గానూ ఆయనపై ఐఆర్‌బి సంస్థ రూ.1000 కోట్ల పరువు నష్టం దావా వేసింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయనకు లీగల్ నోటీసులు పంపింది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ కాంట్రాక్టును ఐఆర్‌బి సంస్థకు హెచ్ఎండిఏ ఇచ్చింది. 30 ఏళ్ల పాటు లీజ్‌కు ఇచ్చింది. అయితే ఔటర్ రింగ్ రోడ్ నిర్వహణ లీజును ఐఆర్‌బికి కేటాయించడంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, ఐఆర్‌బి సంస్థ బ్లాక్ లీస్టులో ఉందని, రఘునందన్‌రావు పలుమార్లు బహిరంగంగా ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఆర్‌బి సంస్థకు ఓఆర్‌ఆర్ లీజును 30 ఏళ్లు ఇచ్చిందని, దీని వల్ల లక్ష కోట్ల నష్టం జరిగిందని రఘునందన్‌రావు ఆరోపించారు. ఈ విషయమై ఓఆర్‌బి సంస్థ స్పందిస్తూ రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యల వల్ల తమకు పరువు నష్టం జరిగిందంటూ లీగల్ నోటీసు పంపింది. ఈ సందర్భంగా ఆయనపై రూ. వెయ్యి కోట్లకు పరువు నష్టం దావా వేసింది. దీనిపై రఘునందన్‌రావు స్పందిస్తూ లీగల్ నోటీసులపై లీగల్‌గానే ఎదుర్కొంటామని తెలిపారు. న్యాయపోరాటం చేస్తామని, దీనికి సంబంధించిన ఆధారాలు కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 247497
2nd Prize Rs.7000/- 57520
3rd Prize Rs.3500/-
12547 19757 32098 43116 44036
49645 65852 77514 84300 90403
4th Prize Rs.200/-
0088 0231 0868 1736 2507 3524 4398
5772 6150 9074
5th Prize Rs.100/-
0040 0086 1722 5046 5490 6477 7193
7833 8803 9523
6th Prize Rs.50/-
0038 1966 3225 4823 6054 7428 8642
0377 2056 3248 4824 6170 7431 8907
0434 2426 3316 4911 6214 7513 8949
0827 2519 3380 4954 6274 7583 9293
0945 2536 3390 5141 6290 7597 9362
1022 2597 3743 5200 6552 7602 9453
1026 2773 3916 5425 6733 7758 9579
1330 2803 3969 5435 6971 7848 9803
1343 2823 4135 5496 7011 7864 9820
1528 2866 4234 5555 7054 7965 9871
1541 2927 4462 5632 7081 8113
1638 3008 4499 5890 7116 8117
1725 3031 4552 5904 7255 8145
1755 3103 4669 5942 7341 8315
1950 3118 4751 5955 7347 8456

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 137724
2nd Prize Rs.7000/- 96911
3rd Prize Rs.3500/-
01795 15341 15476 33995 53182
55344 58351 88523 91739 98443
4th Prize Rs.200/-
0797 1126 1232 1645 3484 4593 5263
5526 8223 8495
5th Prize Rs.100/-
0950 3139 4957 6041 6689 6925 7118
7258 7365 8701
6th Prize Rs.50/-
0032 1638 3619 5062 6565 8139 9489
0305 1920 3768 5142 6631 8174 9501
0461 2039 3818 5199 6645 8272 9537
0508 2059 4003 5247 6751 8398 9547
0718 2207 4259 5422 6770 8464 9550
0791 2211 4306 5559 7035 8539 9591
0823 2578 4324 5563 7133 8574 9666
0986 2641 4400 5627 7222 8657 9713
0992 2678 4479 5913 7247 8672 9899
1190 2853 4574 5943 7395 8845 9922
1195 2922 4602 6147 7507 8999
1265 2980 4603 6171 7756 9026
1355 3305 4630 6202 7915 9256
1372 3520 4658 6245 7977 9262
1373 3573 4778 6428 8025 9479

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 281359
2nd Prize Rs.7000/- 13462
3rd Prize Rs.3500/-
03564 04798 23538 42755 49161
49983 66962 76342 82104 98079
4th Prize Rs.200/-
0098 0352 1923 2156 4513 4785 5460
7105 7391 7756
5th Prize Rs.100/-
0972 1219 1792 2050 2791 4642 6354
6649 9513 9719
6th Prize Rs.50/-
0102 1591 2792 4271 6317 7614 9009
0125 1662 2959 4296 6464 7616 9132
0137 1714 3155 4373 6498 7627 9286
0166 1742 3177 4637 6903 7628 9312
0257 1828 3217 4866 7055 7737 9444
0426 1840 3259 5098 7128 7959 9597
0473 1946 3417 5262 7170 8076 9809
0489 1972 3454 5550 7189 8108 9846
0523 2083 3455 5565 7228 8109 9881
0786 2123 3683 5707 7246 8416 9899
1054 2251 3770 5718 7361 8606
1180 2522 3784 5735 7367 8847
1261 2615 3996 5885 7376 8924
1395 2679 4073 5886 7412 8960
1553 2715 4264 6237 7592 8996

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 532186
2nd Prize Rs.7000/- 22916
3rd Prize Rs.3500/-
14561 24580 25586 32303 41042
48199 61822 71965 75783 89977
4th Prize Rs.200/-
2705 3826 3828 4889 5408 5703 6726
8745 9468 9723
5th Prize Rs.100/-
0843 2368 2631 3187 3544 3550 5072
5815 7692 9821
6th Prize Rs.50/-
0098 1573 3239 4512 6445 7738 8721
0145 1609 3259 4620 6700 7792 8761
0159 1662 3501 4694 6839 7889 8771
0193 1949 3526 4843 7108 7973 8824
0260 1957 3533 5132 7210 8012 9128
0300 1978 3688 5452 7259 8029 9374
0373 2297 3694 5459 7292 8174 9641
0438 2310 3861 5640 7315 8191 9774
0737 2445 4011 5802 7354 8222 9809
0763 2602 4044 5895 7375 8272 9925
0791 2652 4114 5964 7428 8365
0914 2920 4197 6119 7441 8374
0915 2984 4223 6325 7481 8387
0952 3095 4281 6381 7597 8505
1282 3204 4497 6393 7730 8614

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 189845
2nd Prize Rs.7000/- 27212
3rd Prize Rs.3500/-
05968 08839 10911 12253 41096
41930 74592 78515 79474 93964
4th Prize Rs.200/-
0373 1229 3149 3307 4947 6724 7931
8220 8759 8778
5th Prize Rs.100/-
1551 1565 1788 1864 4081 4312 4670
5409 5579 7058
6th Prize Rs.50/-
0064 0854 3009 4257 5665 7518 8952
0085 0884 3049 4368 5747 7873 8953
0092 0961 3147 4431 5912 8079 9127
0106 1081 3239 4483 6044 8131 9223
0117 1244 3254 4585 6193 8175 9444
0251 1367 3364 4815 6301 8318 9642
0336 1626 3381 4846 6320 8333 9652
0362 1639 3503 4901 6322 8417 9827
0386 1673 3535 4923 6336 8471 9834
0398 2320 3553 5022 6447 8479 9904
0526 2517 3675 5057 6542 8738
0662 2633 3697 5270 6870 8748
0746 2773 3888 5279 6990 8807
0768 2939 3970 5291 7413 8833
0804 2948 3983 5489 7433 8910

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 624863
2nd Prize Rs.7000/- 49873
3rd Prize Rs.3500/-
05626 18619 26065 27161 36395
37210 83506 84482 84957 90961
4th Prize Rs.200/-
0718 2648 2911 3152 3300 3901 5364
6521 8248 8282
5th Prize Rs.100/-
1790 1982 3558 4207 4532 4809 5383
9033 9247 9271
6th Prize Rs.50/-
0017 1405 2784 3741 4978 6701 8748
0024 1470 2803 3749 4998 6789 8816
0182 1618 2857 3819 5003 6821 8956
0328 1988 2877 3937 5084 6938 9034
0330 2016 3105 3971 5135 6950 9047
0407 2105 3185 3976 5223 7351 9053
0726 2121 3217 4157 5246 7387 9080
0793 2208 3256 4172 5336 7493 9593
0880 2235 3292 4215 5357 7612 9870
0970 2259 3401 4360 5418 8166 9994
1084 2280 3526 4363 5895 8202
1091 2375 3586 4436 6136 8249
1121 2503 3608 4774 6373 8533
1216 2513 3666 4920 6603 8562
1307 2546 3732 4963 6635 8576

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 482981
2nd Prize Rs.7000/- 92436
3rd Prize Rs.3500/-
04698 19891 21236 40503 55291
55898 55996 57410 81478 88334
4th Prize Rs.200/-
1176 1226 1238 3099 6050 6853 7708
7774 8149 9805
5th Prize Rs.100/-
1056 1154 3599 4037 4128 4469 4812
5015 5517 6541
6th Prize Rs.50/-
0103 1764 3259 4000 5736 7323 8642
0119 1846 3285 4205 5819 7631 8687
0139 1888 3307 4647 5829 7722 9000
0244 1923 3399 4693 5894 7791 9185
0404 1938 3474 4752 5905 7937 9256
0679 1949 3595 4760 5944 7944 9434
0699 2267 3674 4907 6075 7976 9493
0743 2281 3712 4940 6230 8011 9884
0784 2371 3758 5071 6503 8060 9892
0845 2375 3761 5143 6569 8109 9930
1264 2392 3828 5228 6606 8120
1583 2631 3832 5319 6657 8122
1675 3005 3949 5393 6681 8351
1680 3078 3974 5395 6848 8355
1703 3214 3983 5516 7013 8559

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 846573
2nd Prize Rs.7000/- 93209
3rd Prize Rs.3500/-
11234 17185 24623 35589 52084
58683 60100 67605 73362 83811
4th Prize Rs.200/-
0261 1764 4244 4970 6296 8096 8200
8236 8946 9302
5th Prize Rs.100/-
0690 1222 1228 2722 4213 5510 6149
6325 7157 9969
6th Prize Rs.50/-
0058 2187 3550 4503 5872 7175 8487
0330 2262 3561 4665 6010 7523 8785
0543 2302 3617 4667 6094 7546 9050
0765 2338 3755 4727 6224 7655 9109
0870 2525 3786 4887 6236 7684 9118
0933 2672 3802 4983 6743 7831 9130
0993 2712 4064 5002 6809 7920 9262
1152 2842 4067 5027 6840 8002 9435
1185 3060 4127 5083 6857 8116 9773
1397 3156 4142 5205 6871 8258 9827
1524 3404 4166 5228 6892 8284
1680 3419 4193 5336 6905 8288
1962 3423 4348 5494 6918 8309
1975 3431 4391 5639 6970 8311
2051 3436 4471 5868 7106 8423

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 427720
2nd Prize Rs.7000/- 22102
3rd Prize Rs.3500/-
23465 24577 33253 40816 42677
54238 56823 63422 85200 90612
4th Prize Rs.200/-
0717 1311 1584 1737 1892 3169 4119
6372 6715 8657
5th Prize Rs.100/-
0074 1441 1710 4925 7520 8568 8860
9009 9487 9916
6th Prize Rs.50/-
0026 1541 3054 4902 6582 7608 8909
0043 1565 3380 5261 6863 7639 9038
0393 1586 3625 5437 6940 7644 9519
0403 1938 3701 5514 6956 7971 9635
0463 2066 3791 5618 7013 7990 9638
0472 2072 3822 5624 7025 8078 9691
0817 2347 3832 5830 7065 8094 9714
0867 2391 3895 5854 7084 8291 9804
0900 2708 4061 5909 7186 8295 9829
0976 2747 4143 5941 7233 8399 9900
0993 2803 4200 6191 7325 8451
1093 2901 4253 6205 7366 8501
1338 2931 4558 6268 7386 8642
1428 2935 4671 6309 7416 8680
1498 3022 4770 6388 7473 8771

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 546631
2nd Prize Rs.7000/- 36654
3rd Prize Rs.3500/-
05657 06401 09507 27155 36377
39972 59140 64806 65090 89173
4th Prize Rs.200/-
0354 0383 0904 1298 2074 3166 4170
5359 7541 9556
5th Prize Rs.100/-
1029 1056 3151 3334 4055 4216 4438
7246 9547 9796
6th Prize Rs.50/-
0071 1833 3501 4885 6015 7762 9327
0147 1927 3559 4945 6373 7809 9440
0164 1929 3615 5002 6470 7991 9514
0217 2203 3695 5088 6708 8120 9576
0455 2243 3728 5106 7050 8338 9605
0540 2742 3845 5115 7072 8433 9625
0610 2797 3926 5166 7092 8600 9632
0698 2844 4075 5368 7261 8642 9683
1009 3025 4085 5386 7292 8819 9697
1069 3152 4126 5449 7376 8846 9960
1258 3164 4208 5575 7469 8855
1270 3186 4582 5638 7534 8906
1550 3266 4663 5696 7562 8961
1753 3329 4738 5720 7662 8976
1780 3447 4780 5784 7716 9006

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 831842
2nd Prize Rs.7000/- 86105
3rd Prize Rs.3500/-
18713 29414 31236 42300 42920
53529 64210 75420 86663 97822
4th Prize Rs.200/-
0014 0257 1137 1256 2247 2986 4972
6382 9886 9891
5th Prize Rs.100/-
1953 3857 4467 6032 8147 8340 8757
8942 9230 9250
6th Prize Rs.50/-
0050 1439 2784 4366 6934 7774 8995
0112 1489 2897 4376 6948 7803 9017
0408 1529 2940 5081 7068 7805 9058
0445 1604 2961 5177 7084 7914 9135
0685 1657 3051 5666 7089 7918 9199
0829 1913 3093 5939 7101 8131 9280
0913 1922 3215 6106 7343 8135 9541
1000 2075 3228 6270 7358 8159 9571
1006 2105 3264 6351 7380 8503 9801
1114 2110 3436 6444 7400 8644 9976
1230 2218 3520 6462 7406 8756
1241 2301 3674 6595 7457 8776
1245 2401 3804 6679 7475 8792
1310 2411 3968 6686 7533 8796
1371 2515 4139 6796 7556 8806

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 417613
2nd Prize Rs.7000/- 96863
3rd Prize Rs.3500/-
17355 17989 28207 39124 39877
41733 52502 52968 74274 85510
4th Prize Rs.200/-
0822 1319 1879 5030 5993 6897 7914
8135 8205 9214
5th Prize Rs.100/-
0996 3610 3942 4714 5314 6806 7297
7846 8050 8329
6th Prize Rs.50/-
0059 2280 3622 4620 6147 7596 9501
0068 2386 3688 4629 6156 7658 9511
0123 2469 3712 4669 6258 7820 9588
0273 2603 3748 4686 6276 7883 9674
0295 2772 3790 4911 6349 8004 9678
0620 2946 3865 4932 6424 8543 9683
0728 3015 3868 5282 6516 8682 9737
1024 3022 4000 5347 6802 8749 9890
1084 3026 4112 5448 6888 8877 9915
1150 3062 4121 5534 7306 8983 9998
1260 3186 4261 5595 7313 9066
1277 3251 4297 5682 7319 9174
1443 3312 4457 5996 7332 9293
1459 3574 4612 6016 7383 9349
1929 3592 4617 6090 7482 9491

# టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో మరో ఐదుగురి అరెస్టు

## బ్లూ టూత్ సహాయంతో ఎఇఇ పరీక్ష రాసిన ముగ్గురు అభ్యర్థులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో ఐదుగురు అరెస్టయ్యారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 48కి చేరింది. ఈ కేసులో ఇప్పటి వరకు 43 మంది అరెస్టవగా తాజాగా ఎఇఇ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి కేసుకు సంబంధించి మ రో ఐదుగురు అరెస్టయ్యారు. వీరిలో నలుగురు ఏఈఈ పరీక్ష రాసిన అభ్యర్థులు కాగా ఒక వ్యక్తి మధ్యవర్తిగా వున్నాడు. అరెస్టయిన వారిలో ఆదివారం రాత్రి విప్రో సంస్థ అసిస్టెంట్ మేనేజర్ నర్సింగరావు వుండగా సోమవారం నాడు నరేష్, ప్రశాంత్, మహేష్‌లు పట్టుబడ్డారు. ఈ నలుగరు ఏఈఈ పరీక్ష రాసిన వారు కావడం గమనార్హం. ఈ స్కాంలో మొదట అరెస్టయిన టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగి ప్రవీణ్ నుంచి నర్సింగ్ రావు ఎఇఇ పరీక్ష ప్రశ్నా పత్రం కొనుగోలు చేసి పరీక్ష రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాడని తేలింది. ఇదే సమయంలో నరేష్, ప్రశాంత్, మహేష్‌లు వరంగల్‌లో విద్యుత్ విభాగం డిఈ రమేష్ నుంచి ప్రశ్నా పత్రాన్ని ఖరీదు చేసినట్లు తే లింది. ఈ ముగ్గురు పరీక్షా కేంద్రంలో బ్లూ ట్రూత్ వాడి సమాధానాలు రాసినట్లు తేలింది. ఈ ముగ్గురికి శ్రీను అనే మధ్యవర్తి ఏఈఈ పరీక్ష ప్రశ్నా పత్రం అందించగా అతన్ని కూడా అరెస్టు చేశారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో ఈ స్కాంకు సంబంధించి ఐదుగురు అరెస్టయినట్లయ్యింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ వ్యవహారం వెలుగు లోకి రాకముందు జరిగిన నాలుగు పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన వారిని వరుసగా విచారిస్తున్న సిట్ అధికారులు ఇందులో భాగంగా నర్సింగరావు సహా మిగతా ముగ్గురి ని విచారించగా వారు తన నేరాన్ని అంగీరికరించారు. కాగా ఐదుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో వరంగల్‌లో విద్యుత్ శాఖ డి ఈగా వున్న రమేష్ కూడా సిట్ అధికారుల అదుపులో వున్నట్లు సమాచారం. అతన్ని సిట్ అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. ఇతను ఎంత మందికి ఎఇఇ పరీక్ష కు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని అమ్మాడనే విషయమై ఆరా తీయసాగారు.

# రాష్ట్రంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సోమవారం మధ్యాహ్నం నుంచి పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ఆకస్మికంగా నిలిచిపోయాయి.సాంకేతిక కారణాలు ఏర్పడటం ఈ సమస్య చోటు చేసుకుంది.జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువలు భారీగా పెరుగుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ చార్జీలు గణనీయంగా పెరుగుతున్నాయి.దాంతో గత వారం రోజుల నుంచి భూముల రిజిస్ట్రేషన్‌లు కోసం క్రయ,విక్రయదారులు పెద్ద సంఖ్యలోనే సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకుంటున్నారు.దాదాపు ఇన్ని రోజులుగా రాత్రి పొద్దుపోయినా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగుతున్నాయి.ఇందులోనే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు భారీగానే జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో నెలాఖరు ఇంకా మూడు రోజులే ఉండటంతో రాష్ట్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు బీజీబీజీగా ఉన్నాయి.భూములు క్రయ,విక్రయదారులు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రద్దీగా కన్పించాయి. ఈ క్రమంలో నేటి మధ్యాహ్నం 12గంటల తరువాత సర్వర్ సమస్యతో ఏపీలో 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిలిచిపోయాయి.దీంతో క్రయవిక్రయదారులు భూములు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు.విజయవాడ,గుంటూరుతో సహా పలు నగరాలు,పట్టణాల్లో ఈ సమస్య తలెత్తింది.ఈ సమస్యను పరిష్కరించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖాధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అవసరతను సాంకేతిక సమస్య పరిష్కారమైతే, ఈ రోజు వీలునుబట్టి రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తామని పలు ఎస్ఆర్వో అధికారులు తెలిపారు.

# మరిన్ని సీట్లతో పవర్‌లోకి

విమర్శించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు ఇస్తే.. ఆంధ్ర శ్రీలంకగా తయారవుతుందని చెప్పిన చంద్రబాబు మళ్లీ ఇప్పుడు టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి మరోసారి మోసం చేసేందుకు సిద్దమవుతున్నారని, ప్రజలు నమ్మవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. జడ్పి ఛైర్మన్ గిరిజమ్మ మాట్లాడుతూ.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి, కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించారని గుర్తు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్ర చేయడం విశేషయం అన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు హామీలు నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని, మహిళలకు బంగారం ఇంటికి నడుచుకుంటూ వస్తుందని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మీసాల రంగన్న, వైఎస్సార్సీ నాయకులు ఎరిస్వామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

30-5-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
దశమి ఉ.09-51; హస్త తె.3-33
వర్జ్యం ఉ.10-52 ల 12-34
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు విజయం.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** వాహన యోగం. దంపతుల మధ్య మనస్పర్థలు తొలగుతాయి.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** శారీరక శ్రమ అధికం. దంపతుల మధ్య మనస్పర్థలకు ఆస్కారం.

**మకరం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఉద్యోగులకు సామాన్యం.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. వ్యాపారులకు సమస్యలు.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రమాదకరంగా మారిన మొదటి ఘాట్

## ● తిరుమల మార్గంలో నియంత్రణ లేని వేగం ● మలుపుల్లో అవగాహన లేక ప్రమాదాలు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సుడులు తిరిగే మలుపులు...ఒళ్ళు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం...ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగం వెరసి ప్రతిరోజూ తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల ప్రమాదాలు జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను, రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగురోజుల క్రిందట తిరుమల-తిరుపతి మధ్య నడిచే ఆర్టీసి విద్యుత్ బస్సు మొదటిఘాట్‌లో 28వ మలుపువద్ద తిరుగుతూ అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుమందికి స్వల్పగాయాలు కాగా మిగిలిన 23మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన కర్నాటక భక్తులు 13మంది టెంపోట్రావలర్ వ్యాన్‌లో తిరుపతికి దిగుతుండగా మొదటిఘాట్‌లో 6వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొనిఆగిపోయింది. ఈ సంఘటనలో ముందు వరుసలో కూర్చున్న ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరగడంతో మొదటిఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సుమారు ఇరవై నిమిషాలు పైగా క్షతగాత్రులు రోడ్డుపైనే నిరీక్షించారు. 108 అంబులెన్స్ వాహనంలో తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. వాహనాన్ని పక్కకు తీసి తిరుపతికి తరలించడంతో ఘాట్‌లో వాహనాలు ముందుకు కదిలాయి. టెంపో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడంతో ఘాట్‌లో అవగాహన లేక మలుపువద్ద వేగనియంత్రణ చేయలేక రైలింగ్‌ను ఢీ కొందని యాత్రికులు తెలిపారు.

ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ మొదటిఘాట్‌లో చోటుచేసుకుంటున్నాయి. నాలుగురోజుల క్రిందట ఆర్టీసి విద్యుత్‌బస్సు ప్రమాదానికి కారణం ఏదైనా మొదటిఘాట్‌లో బలమైన రక్షణగోడలు లేకపోవడంతోనే అదుపుతప్పి చిన్నపాటి లోయలో బోల్తా పడింది. కొంతముందుకు వచ్చివున్నా పెద్దప్రమాదం జరిగేది.మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనేనని పోలీసులు పేర్కొన్నారు.

**నియంత్రణలేని వేగం....అదుపుతప్పి ప్రమాదాలు:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన శేషాచలంకొండల్లోని తిరుమలకు రెండు ఘాట్‌రోడ్లు ప్రధాన మార్గాలు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునేది రెండోఘాట్‌రోడ్డు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళేమార్గం మొదటి ఘాట్. రెండోఘాట్‌రోడ్డుకంటే మొదటిఘాట్‌లోనే సుడులు తిరిగే భయంకరమైన మలుపులు... లోయలతో కూడుకుంది. తిరుపతికి దిగే ఘాట్ 18 కిలోమీటర్లు. 14కిలోమీటర్లు వరకు ప్రమాదకరంగానే ప్రయాణం సాగుతుంది. ఈ నేపథ్యంలో తిరుపతికి దిగే వాహనచోదకులు 20-40 కిలో మీటర్లు వేగంమించి వాహనాలను నడుపరాదు. దిగే సమయంకూడా దాదాపు 40నిమిషాలు పాటు తిరుమల జిఎన్‌సి నుంచి అలిపిరి వరకు చేరుకోవాలి. అయితే చాలావరకు తిరుమలకు వస్తున్న యాత్రికుల వాహనాల డ్రైవర్లు సాధారణరోడ్లపై వాహనాలను నడిపే రీతిలోనే ఘాట్‌లోనూ వేగంగా నడుపుతుండటం కనిపిస్తుంది. దీనివల్ల మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించలేక రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోతున్నాయి. పైగా వాహనాలు కండీషన్ కూడా లేకపోతుండటంతో తరచూ ఘాట్‌లో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వారంలో వరుసగా నాలుగుప్రమాదాలు చోటుచేసుకోవడం, పదిమందికిపైగా తీవ్రంగా గాయాలపాలవడం జరిగింది. మొదటిఘాట్‌లో దిగేటపుడు ప్రమాదకరమైన లోయలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

గతంలో మొదటిఘాట్‌లో వాహనాల వేగనియంత్రణ పాటించేలా ట్రాఫిక్ పోలీసులు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేసేవారు. ముఖ్యంగా 7వమైలు వద్ద, ఇంకా 35వ మలుపువద్ద, 33 మలుపు నుంచి 9వ మలుపు వరకు తరచూ తనిఖీలు చేయడంతో వాహనాల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. వేసవిసెలవులు కావడంతో రోజుకు ఐదువేల వరకు యాత్రికుల వాహనాలు దేశంలోని అనేక ప్రాంతాలనుంచి తిరుమలకు వస్తున్నారు. తిరుగుప్రయాణంలో తిరుపతికి దిగే సమయంలో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి.

తిరుమల ఘాట్‌లో వాహనాలు అదుపుతప్పి చిన్నపాటి ప్రమాదమే అయినా దేశవ్యాప్తంగా అందరి దృష్టి తిరుమలపై ప్రభావం చూపుతుంది. మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణకు తనిఖీలు చేయడం, వేగనియంత్రణ పాటించని వాహనదారులకు భారీ మొత్తంలో జరిమానా విధించడం తప్ప మరొకటి లేదనేది పోలీసువర్గాల వాదన. ఇప్పటికైనా తిరుమల ట్రాఫిక్ పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు ఘాట్‌లో భారీ ప్రమాదాలు జరగకుండా ముందే మేల్కొంటే భక్తులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే పరిస్థితి ఉంటుంది. మొదటిఘాట్‌లో రక్షణగోడలు ఎత్తు పెంచడం, క్రాష్‌బారియర్స్ ఏర్పాటు వంటివి చేపట్టాల్సిన అవసరం ఉంది.



## కల్పవృక్షవాహనంపై గోవిందరాజులు

**తిరుపతి,మే 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో కొలువైన గోవిందరాజస్వామి ఆలయంలో కన్నుల పండువగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి గోవిందరాజస్వామి కల్పవృక్షాన్ని వాహనంగా చేసుకుని భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఈ వాహనసేవ జరిగింది. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు ,కోలాటాలతో , మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

ప్రకృతికి శోభను సమకూర్చేదిచెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి.అందులో మేటి వృక్షం కల్పవృక్షం.ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్పవృక్షంగా ఆవిర్భవించిన దేవతా వృక్షం ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు.

ఉదయం వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవి కుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఘోర ప్రమాదం

### ఇద్దరు చిన్నారులు సహా 10 మంది మృతి



**బెంగళూరు, మే 29:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు ఇన్నోవా కారును ఢీకొట్టిన ఘటనలో పది మంది మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ప్రమాదంలో మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మైసూరు జిల్లాలోని కొల్లేగల టీ నర్సిపుర ప్రధాన రహదారిపై కురుబురు గ్రామ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు బళ్లారికి చెందినవారని, మలే మాదేశ్వరుని దర్శించుకుని మైసూరు నగరానికి వస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమయింది. కారులో మృతదేహాలు ఇరుక్కుపోయి తీవ్రంగా చితికిపోయినట్లు కనిపించాయన్నారు.



## భారీగా గంజాయి పట్టివేత

### స్మగ్లర్లు పరార్

**శృంగవరపుకోట, మే29 (ప్రభాత వార్త) :** ఎస్.కోట రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. గంజాయి స్మగ్లర్లు మాత్రం పరారయ్యారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తారకేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారులో సుమారు 210 కేజీల గంజాయి బయటపడిందని ఎస్ఐ తెలిపారు. అయితే గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లు కారును వదిలేసి పరారయ్యారని ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే పరిస్థితి లేదు

### వైఎస్సార్సీ ఎంపి చంద్రశేఖర్

**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్‌తో అవసరం లేదని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కూడా ఇచ్చే పరిస్థితి లేదని విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్‌లో 21మంది ఎంపిలు, 8 మంది రాజ్యసభసభ్యులు పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి చంద్రశేఖర్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## జూన్ 2నుండి మలయప్ప జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జూన్ 2వతేదీ నుండి 4వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. వేసవిలో జ్యేష్టమాసంలో శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు జ్యేష్టాభిషేకాలు జరిపించడం పరిపాటి. ఉత్సవ మూర్తులు ఏడాదిపాటు అరిగిపోకుండా పరిరక్షణకు ఈ ఉత్సవాలు ఆలయంలోపల సంపంగి ప్రాకారంలో నిర్వహిస్తారు. జూన్ 2వతేదీ ఉత్సవమూర్తులకు బంగారు కవచతొడుగులు తొలగించి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించిన అనంతరం ముత్యపుకవచాలు అలంకరిస్తారు. రెండవ రోజు వీటిని తొలగించి వజ్రపుకవచాలను ధరింపజేస్తారు. మూడవరోజు ఉత్సవమూర్తులకు వజ్రపు కవచాలను తొలగించి విశేష ప్రత్యేక స్నపనతిరుమంజనం అనంతరం తిరిగి బంగారుకవచాలను అలంకరిస్తారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

## మొదటిఘాట్‌లో కర్ణాటక భక్తుల వాహానానికి ప్రమాదం



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడంతో కర్నాటక యాత్రికుల వాహనం మొదటిఘాట్‌లో ప్రమాదానికి గురైంది. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం 6వ మలుపువద్ద జరిగింది. కర్నాటక రాష్ట్రం ముళబాగ్‌లకు చెందిన శంకరయ్య 13మంది భక్తులను తీసుకుని తిరుమలకు వచ్చాడు. వెంకన్న దర్శనం అనంతరం యాత్రికులతో తిరుగుప్రయాణం అయ్యాడు. టెంపో వాహనం వ్యాన్ తిరుపతికి దిగే సమయంలో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడంతో తిరుపతి అలిపిరికి చేరుకునే 6వ మలుపువద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ముందు కూర్చున్న ఇద్దరు యాత్రికులకు బలమైన గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ సురేంద్ర, సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108లో తిరుపతి రూయాకు తరలించారు. ఇద్దరికీ చేతులకు, శరీరంపై పక్క ఎముకలు విరగడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి బర్డ్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి నివేదిక అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విజిఒను ఆదేశించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణీకులు తెలిపారు.

## భోళాశంకరుని దర్శనానికి భక్తుల తహతహ

### తొక్కిసలాటలో తమిళనాడు చిన్నారికి గాయాలు



గాయపడిన బాలుడికి చికిత్సను అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తహ తహలాడుతున్నారు. వెసవి సెలవులు కావటం,వారాంతం రద్దీతో ఆలయం కిట కిట లాడుతుంది.ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మహిళ సరస్వతి ప్రమాదవశాత్తు చంద్రపుష్కరిణిలో పడి కాలు విరగొట్టుకుంది. సోమవారం తమిళనాడుకు చెందిన ఓ బాలుడు తోసులాట తొక్కిసలాటలో తలకు బలమైన గాయమైంది.రోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం ఇఒ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపుతున్నారు. గాయపడిన ఇరువురిని దేవస్థానం చొరవ చూపి ఆసుపత్రికి తరలించారు.వారికి మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించాలని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు.కాలువిరిగిన ఆదిలాబాద్‌వాసి అయిన మహిళకు తిరుపతి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిపించుటకు శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు.

**దక్షిణకైలాసం భక్త సందోహం:**

దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారంమేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికెసాగర్‌బాబులు వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీచోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొను గోలు చేసి ప్రవేశించిన వారు 3279 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 180 మంది అభిషేకాలు జరిపించుకోగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 55 జరిగాయి.అర్చనలు 168, గోపూజలకు 151 మంది దీపారాధన 31 హోమాలు 9 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:**

సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు.ఆది,సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

# ఇంట్లోనే భర్తకు దహన సంస్కారాలు

## కొడుకులు రారనే వేదనతో స్వయంగా చేసిన భార్య

### ఉన్నత ఉద్యోగాలలో ఉన్నా తల్లిదండ్రులను పట్టించుకోని బిడ్డలు

**పత్తికొండ,మే 29,ప్రభాతవార్త:** కన్న తండ్రి చనిపోయిన కొడుకులు రారు అన్న ఉద్దేశ్యంతో తల్లి లలిత భర్త పోదిగంటి హారికృష్ణ ప్రసాద్(63)కు ఎవరికీ తెలియకుండ ఇంటిలోనే దహన సంస్కారాలు చేసిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. పట్టణానికి చెందిన పోదుంటి హారికృష్ణ ప్రసాద్ పట్టణంలో మెడికల్ షాప్‌తో జీవనం సాగిస్తున్నాడు. హారికృష్ణ ప్రసాద్‌కు భార్య లలిత,ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్దకుమారుడు దినేష్ డాక్టర్‌గా కర్నూలు పట్టణంలో పని చేస్తున్నాడు,చిన్న కుమారుడు సాఫ్ట్‌వేర్‌గా కెనడా దేశంలో ఉన్నాడు. హారికృష్ణ ప్రసాద్ గత నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ స్టోక్ రావడంతో కాళ్లు చేతులు పడిపోయాయి. హారికృష్ణ ప్రసాద్‌కు భార్య ఒక్కటే సేవలు అందించుకుంటూ ఉండేది ఆదివారం రాత్రి హారికృష్ణ ప్రసాద్ చనిపోవడంతో భర్త బతికుండగానే నా కొడుకులు రాలేదు..ఇప్పుడు కూడా రారు..అనే ఉద్దేశ్యంతో ఇంటిలోనే భర్తకు దహన సంస్కారాలు చేసింది. ఇంటిలో ఉన్న అట్టపెట్టెలు,చీరలు వేసి కాల్చి వేసింది. ఇంటిపక్కల ఉన్న వారికి దుర్వాసన రావడంతో ఇంటిలోకి వెళ్లి చూశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి చుట్టుపక్కల వారు భర్తకు సేవ చేయలేక భర్తను చంపేసిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తండ్రి చనిపోయాడని సమాచారం తెలుసుకున్న పెద్దకొడుకు దినేష్ ఇంటికి చేరుకున్నాడు. పట్టణంలో ఇలాంటి ఘటన ఎన్నడూ జరగలేదని ఇలాంటి ఘోరమైన పరిస్థితి ఏ తల్లిదండ్రులకు రాకూడదని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహానాడు కాదది.. మాయనాడు

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించింది మహానాడు కాదని మాయానాడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తి అయిన సందర్భంగా అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వేలాది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైవోర్‌పై మీదుగా తొలిసారిగా బైక్ ర్యాలీని కొనసాగించారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజామన్ననలను చూరగొంటున్నారన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన మేని ఫెస్టోలోని 98 శాతంపైగా హామీలను అమలు పర్చి విలువలు, విశ్వసతనీయతలు రాజకీయమని, కొనసాగిస్తున్న నేతగా దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారన్నారు. గతంలో 2014 ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి 600లకుపైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క హామీని అమలు పర్చకపోవడమే కాకుండా టిడిపి వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను తీసివేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు, తాను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పి ఓట్లు అడిగే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు మేలు జరిగితేనే ఓట్లు వేయండని అంటున్నారంటే ప్రజలకు చేసిన మేలే కారణమన్నారు.

మరోమారు ప్రజలను వంచించేందుకు మహానాడు వేదికగా అపద్దపు హామీలను చంద్రబాబు గుప్పించారని, ఎన్ని జిమ్మి క్కులు చేసినా రాష్ట్రప్రజలు ఎవరూ చంద్రబాబు నాయుడుని నమ్మరన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలనతో 2024 ఎన్నికల్లోకూడా వైఎస్ఆర్‌సిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మరింత మెరుగైన ఆయుర్వేద వైద్యంపై కేరళలో టిటిడి అధికారుల అధ్యయనం



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఎస్వీఆయుర్వేద కళాశాలను మరింత మెరుగైన వైద్యసేవలందించే దిశగా తీసుకెళ్లేందుకు టిటిడి ఉన్నతాధికారులు కేరళ కోటక్కలోని ఆయుర్వేద ఆస్పత్రిని సందర్శించారు. తిరుపతి టిటిడి జెఇఒ సదాభార్గవి,సిఎఒ శేషశైలేంద్ర తిరుపతి ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్‌తో కలసి సోమవారం కేరళలోని కోటక్కలో ఆయుర్వేద వైద్యపరిశోధన కేంద్రాన్ని, ఫార్మశీని, ఆస్పత్రిని సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా రోగులు కేరళకు రావడం, ఇక్కడి ఆయుర్వేద వైద్యచికిత్స, పంచకర్మ ప్రత్యేకతల గురించి అధ్యయనం చేశారు. ఆస్పత్రికి రోగులు ఆన్‌లైన్‌ద్వారా, నేరుగా వచ్చి ఓపిలు తీసుకోవడం, రోగులు వైద్యం సేవలు అందుతున్న విధానం గురించి తెలుసుకున్నారు. కేరళలోని ఆయుర్వేద కేంద్రంలో ఎలాంటి మందులు తయారుచేస్తున్నారు,ఏ మందులకు ఎక్కువ డిమాండ్ ఉంది అనే వివరాలు తెలుసుకున్నారు. అక్కడి ఆయుర్వేద ఫార్మశీ నుండి ఏటా 500కోట్ల రూపాయలు టర్నోవర్ ఎలా చేయగలుగుతున్నారో చర్చించారు. విదేశాలకు మందులు పంపే మార్కెటింగ్ వ్యవస్థ గురించి అధికారుల నుంచి సమాచారం సేకరించారు. టిటిడి ఆస్పత్రికి కేరళనుండి ఒక బృందాన్ని పంపాలని కోరారు.

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

- విల్ రోగర్స్

# ఆలయాల ఆస్తులు పరిరక్షించలేరా?

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాల్లో కొన్ని దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. దేవుని ఆస్తులను ఆక్రమించుకున్నవారి నుండి స్వాధీనం చేసుకొని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని దశాబ్దాల తరబడి అధికారంలోఉన్న పాలక పెద్దలు చెప్తున్నా అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదని చెప్పొచ్చు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమై ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. వాటి నుండి రావాల్సిన ఆదాయంలో వందోవంతు కూడా ఆయా దేవాలయాలకు చేరడం లేదు. మరొకపక్క ఆలయ భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు నిరంతరంగానే జరుగుతున్నాయి. దేవాలయాల అభివృద్ధి ముఖ్యంగా భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాజాగా తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి శనివారం ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టిన ధూపదీపనైవేద్య పథకం సాధ్యమయ్యేంత త్వరగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విస్తరించనున్నట్లు కూడా వెల్లడించారు. శనివారం దేవాదాయశాఖకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశంలో దేవుని భూములు, లీజ్, అద్దెలు తదితర అంశాలు సమీక్షించారు. ఆలయ భూములకు సంబంధించి పెండింగ్ కేసుల విషయంలో ఆక్రమణదారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు తగిన సమాచారం న్యాయస్థానాల ముందు ఉంచాలని ఆదేశించారు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ చట్టాన్ని పరిశీలిస్తే ఆక్రమణలో ఉన్న భూముల వివరాలను తెలుసుకుంటే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. చట్టాల్లో ఎన్ని మార్పులు చేసినా, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారు. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాల్లోని ఆలయ నిర్వాహణకు 1926 నాటి చట్టాన్ని రూపొందించి అమలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో దేవాలయాల నిర్వహణకు 1939 హైదరాబాద్ రాష్ట్ర ఆలయాల చట్టం అమలులో ఉండేది. రెండు ప్రాంతాల్లో రెండు రకాల చట్టాలు ఉండేవి. 1956లో రాష్ట్రం విలీనమైన తర్వాత కూడా రెండు ప్రాంతాలకు సంబంధించి విడివిడిగానే చట్టాలు అమలు చేశారు. 1966లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న పివి నరసింహారావు ఈరెండు చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమగ్ర అధ్యయనం అనంతరం రెండు చట్టాలను క్రోడీకరించి 1966లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ చట్టాన్ని అమలులోనికి తెచ్చారు. అప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కూడా ఈ చట్టపరిధిలోకే తీసుకువచ్చారు. 1979 మర్రిచెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక చట్టాన్ని రూపొందించారు. ఆ తర్వాత చట్టానికి మార్పులు చేయడానికి తెలుగుదేశం అధ్యక్షుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చొరవ చూపారు. జస్టిస్ చల్లాకొండయ్య నేతృత్వంలో ఒక కమిటీనివేశారు. ఆ కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత పర్యటన చేసి అనేక తర్జనభర్జన అనంతరం 1987లో కొత్త చట్టాన్ని (30/87) అమలులోకి తీసుకువచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టానికి కూడా మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ దేవుళ్ల ఆస్తుల పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. శనివారం తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి సమీక్ష తర్వాత మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరువేల రెండు ఎకరాల భూములు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఆస్తులను స్వాహా చేస్తే దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం చేసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి పతనం మొదలైందనే చెప్పొచ్చు. రాజకీయ అవసరాల కోసం దేవుణ్ణి, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం మొదలైనప్పటి నుంచి పరిస్థితి దిగజారిపోతున్నది. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో పాలకుల జోక్యం రోజురోజుకూ పెరిగిపోతున్నదని గతంలో ఎందరో ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవ ప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని మఠాధిపతులు డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఉద్యమం చేపట్టాల్సిన అవసరం వస్తుందేమోనని కూడా వారు అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నో విదేశీదాడులు ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నేటికీ నిత్యం పూజలు అందుకోలేని దేవుళ్లు, దేవాలయాలు వేలసంఖ్యలో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. ముఖ్యంగా ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించడంలో భాగస్వాములవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంత దేవుళ్లకు, దేవాలయాల ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

స్వర్గాన్ని నరకంగానూ, నరకాన్ని స్వర్గంగానూ మార్చగలది మనస్సు ఒక్కటే.



జాన్ మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు



### అటకెక్కిన మద్య నిషేధం!

**అంచెలంచెలుగా** మద్యనిషేధం అమలులోకి తీసుకువస్తామని చెప్పిన పాలకులు అందకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను పెంచుతున్నారు. పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో మద్యానికి బానిసలవుతున్నవారు అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పనులు లేక, తగినంత ఆదాయం లేక కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంటే మద్యపానం కోసం డబ్బులులేక కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడం, దొంగతనాలకు పాల్పడటం జరుగుతున్నాయి.మరోవైపు నాసిరకం మద్యంతో ఆస్పత్రులపాలై, ఆరోగ్యం సహకరించక పనులు చేయలేని దుస్థితికి వెళుతున్నారు. మద్యం ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అందరికీ భారం అవుతుంది. పాలకులుఇప్పటికైనా మద్యంఅమ్మకాలను నియంత్రించి మద్యపాన వ్యసనాన్ని కట్టం చేయాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఇడుపులపాయలో సామాజిక న్యాయమేది?

**అమరావతి** రాజధానిలో న్యాయస్థానం తీర్పుకు వ్యతిరేకంగా బృహత్తరప్రణాళికను విచ్ఛిన్నంచేసి అనర్హులకు సెంటు భూమి పంచి సామాజిక రాజధాని,సామాజిక న్యాయం అంటూ పాలకులు కొత్తపల్లవి ఎత్తుకున్నారు.సెంటుభూమి ఇచ్చి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆస్తి ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రేపు న్యాయస్థానం తీర్పు వ్యతిరేకంగా వస్తే మరివారికి ముఖ్యమంత్రి రూ.10లక్షలు ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తారా? నిజానికి ఆ భూములు పేదవారివి. పేదవాడి భూములు ఇతరప్రాంతాలలోని అనర్హులకు ఇవ్వడం సామాజిక న్యాయమా? ఇప్పటికే గత ప్రభుత్వం అదే రాజధానిలో నిర్మించిన పేదల ఇళ్లను లబ్ధిదారులకు నాలుగు సంవత్సరాలుగా ఎందుకు ఇవ్వలేకపోయారు? ఇదే సందర్భంలో మరి ఇడుపులపాయలో సామాజిక న్యాయం ఉందా? అక్కడ పేదలకు ముఖ్యమంత్రి భూములను ఎవరు పంచుతారు?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కోతుల హాల్‌చల్

**వారణాసిలోని** ప్రసిద్ధ కాశీవిశ్వనాథఆలయంలో కోతుల గుంపు హాల్‌చల్ చేస్తున్నాయి.దర్శనానికి బారులు తీరిన భక్తుల మీద దాడిచేస్తూ వారు దేవునికి తీసుకువచ్చిన పండ్లు, పాలను, స్వీట్స్‌నుబలవంతంగా లాక్కొనితినడం జరుగుతుంది. భయంభయంగానే గుడిలో ప్రదక్షిణలు చేసి దర్శించు కుంటున్నారు. పోలీసుశాఖ వారి మీద కూడా అరుపులు అరుస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. అధికారులు ఈ విషయం మీద స్పందించాలి.

-కామిడి సతీష్, భూపాలపల్లిజిల్లా

### ప్రభుత్వ సలహాదారుకి తగదు!

**మాజీమంత్రి** వివేకానందరెడ్డి గారి హత్యపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సిబిఐపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపణలు, అనుచితి వ్యాఖ్యలు చేయడం సరికాదు. సజ్జల ప్రభుత్వ సలహాదారుగా ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుస్సంప్రదాయం అవుతుంది. ఒక సలహాదారు మీడియా ముందుకు రావడమే తప్పు. న్యాయ స్థానం తప్పుపట్టినా సజ్జల అసలు లెక్కచేయడం లేదు. ఇలాంటి పోకడలు వ్యవస్థల పనితీరుపై ప్రభావం చూపుతాయి. గవర్నర్ వెంటనే వారిని సలహాదారు పదవి నుంచి తొలగించాలి. వారు సలహాదారు హోదాను వదులుకొని రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు చేస్తే ఎవరికి అభ్యంతరం ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నకిలీ విత్తనంతో రైతుకు నష్టం

**వ్యవసాయం** అభివృద్ధి చెందాలన్నా, రైతు దిగుబడి పెరిగి ఆదాయం ఆర్జించాలన్నా సాగులోవిత్తనాలే కీలకం.విత్తనం మంచిదై పంటచేతికందితే అన్నదాతకు అదే సంతోషం. అలాంటిది మరి వేసవి అనంతరం సాగుమొదలవకముందే నకిలీవిత్తనాల బెడద మొదలైంది.ఇందుకు తెలంగాణలో వేర్వేరుచోట్ల రూ.85 లక్షల విలువైన దాదాపు మూడు టన్నుల నకిలీ విత్తనాలు శుక్రవారం పట్టుబడటం నిదర్శనం. అందులో బిజి-3, హెచ్‌టి విత్తనాలు ఉండడం, అవన్నీ ఓ ప్రముఖ సంస్థకు చెందినవి కావడం గమనార్హం. యాసిడ్‌లు, రసాయనాలు కలిపిన విత్తనాలతో సొమ్ము చేసుకుంటున్నారు. కర్షకుల పట్లకనికరం లేకుండా నట్టేట ముంచుతున్నారు.ప్రభుత్వ నామమాత్రపు చర్యలతో నకిలీలు పేట్రేగిపోతున్నారు.అలాంటి సంస్థలను నిషేధించి వాటి అనుమతులు రద్దుచేయాలి. వ్యాపారం చేసే వారికి పదేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలుతీసుకోవాలి.విత్తన, పెస్టిసైడ్స్,రసాయన, ఎరువుల దుకాణాల్లోవిస్తృత తనిఖీలు చేపట్టాలి.

-తలారి గణేష్, వెలంకి,యాదాద్రిజిల్లా

### బిసిల జనగణన చేయాలి

**ఉత్పత్తి** కులాలుగా ఉన్న బిసిలు దేశ సంపదను పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. కానీదేశంలో బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకకు నెట్టివేయబడ్డారు.దీనికి ప్రధానకారణం బిసిల జనాభా లెక్కలు లేకపోవడమే. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా బిసి కులగణన అంశాన్ని పక్కన పెడుతున్నాయి.దీనివల్ల బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుంది. కేంద్రం తక్షణమే బిసి కులగణన జరిపిఅన్నింటిల్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు అందించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాణాలు తీస్తున్న పొగాకు ఉత్పత్తులు!

*పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భం గా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి.*

**డాక్టర్ టి. సేవకుమార్**

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 48 లక్షల మంది ధూమపానం, ఇతర పొగాకు ఉత్పత్తుల దుర్వసనానికి బలైపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. అందులో 16 లక్షల మంది భారతీయులే కావడం ఆందోళన కలిగించే విషయం. డబ్బిచ్చి ప్రాణాంతక వ్యాధుల్ని కొనుక్కోవడం అంటే అలాంటి వ్యసనాలలో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం మొదటిది అవుతుంది. మనదేశంలో స్వయాన ప్రభుత్వ గణాంక వివరాల ప్రకారమే 145.5 కోట్ల మొత్తం జనాభాలో 34 శాతం పురుషులు, మూడు శాతం స్త్రీలు ఇప్పటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ధూమపాన దుర్వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకొని ఉన్నారు. వీరికి యేటా కొత్తగా 3.6 శాతం మంది ప్రజలు తోడవుతున్నారని ఆధునిక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో పొగాకు వాడకం యేటా 2.3 శాతం వంతున తగ్గుతుంటే మన భారతదేశంలో పొగాకు వ్యసనపరులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పొగాకులో, వాటి వివిధ ఉత్పత్తులలో సుమారు నాలుగువేల విషపదార్థాలు ఉన్నాయని రసాయన విశ్లేషకులు గుర్తించారు. వ్యసనపరుల్లో అవి 25 రకాల వ్యాధులకు ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులకు కారణమవుతున్నాయి. పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న దశాబ్దాలలో ధూమపానంతోసహా పొగాకు ఉత్పత్తులు చేసే చెరుపు అంతా ఇంతా కాదు. ఇప్పటికే ప్రతి మూడు అకాల మరణాలలో ఒక మరణం ధూమపానం వల్లే సంభవిస్తోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ తెలుపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 90 కోట్ల మంది పురుషులు, 20 కోట్ల మంది స్త్రీలు, మొత్తం 110 కోట్ల మంది ధూమపాన ప్రియులని ఒక అంచనా. వీరిలో అభివృద్ధి చెందిన దేశాల పురుషులు 20 కోట్లు, స్త్రీలు 10 కోట్లు. అయితే వీరిలో వర్ధమాన దేశాలకు చెందిన పురుషులు 70 కోట్లు, స్త్రీలు 10 కోట్లు అని ఆరోగ్య సంస్థ గణాంకాలు వివరిస్తున్నాయి. ఎవరికి వారు వ్యక్తిగతంగా ఈ సమస్యను చూసినప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. కానీ ప్రజారోగ్య పరిరక్షణపరంగా సామాజిక దృక్పథంతో చూసినప్పుడు ఈ సంఖ్యలు ఎవరికైనా ఆందోళన కలిగించక మానవు. నేడు భారతదేశానికి పొంచి ఉన్న అణ్వాయుధాల ముప్పు కన్నా దేశంలో నిల్వ ఉన్న పొగాకు, వాటి ఉత్పత్తుల వల్ల సంభవించే ముప్పు అధికమని జాతీయ పొగాకు నిర్మూలన సంస్థ అంటే నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ టొబాకో ఇరాడికేషన్, సంస్థ హెచ్చరిస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువుల్లో భాగమైన హుక్కా, చుట్టా, బీడీ, సిగరెట్, ఖైనీ వాడటం వలన అవి ఆరోగ్యంపై పలు రకాలుగా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రాసయనాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం అభివృద్ధి చెందిన దేశాలలో ప్రభుత్వ చర్యలు, ప్రజా ఉద్యమాల వల్ల పొగాకు వినియోగం బాగా తగ్గిపోయింది.




అందువలన అంతర్జాతీయ పొగాకు వ్యాపారం అంత ఆశాజనకంగా లేదు. ఈ వాస్తవ పరిస్థితులను రైతులు కూడా గుర్తించాలి. పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన మిర్చి, పత్తి వంటి ప్రపంచవ్యాప్త వ్యాపార పంటలవైపు రైతులు దృష్టి మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫలితంగా మనల్ని మనమే రక్షించుకున్నట్టు అవుతుంది. ధూమపానం చేసే వారికే కాక పక్కన ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు కూడా ధూమపానం ప్రమాదకారి అవుతుంది. దీనినే శాస్త్రీయ వారి భాషలో పాసివ్‌స్మోకింగ్‌గా పేర్కొంటారు. ఈ పాసివ్ స్మోకింగ్ వల్లనే ధూమపాన ప్రియులున్న కుటుంబంలోని వారు, ఆఫీస్‌లలోని వారు పొగాకు ఉత్పత్తుల వ్యాధులకు గురి అవ్వడం జరుగుతోంది. వీటిలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, లంగ్‌కేన్సర్, పొగాకు పొగలోని విష పదార్థాలు పక్కన ఉన్న వారినే కాకుండా పర్యావరణాన్ని కూడా కలుషితం చేస్తున్నాయి. పొగాకు పొగలో 85 శాతం నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్ డైయాక్సైడ్ కాగా మిగిలిన 15 శాతం అత్యంత విషరసాయన పదార్థాలు ఉంటున్నాయి. ఈ రసాయనాలు పొగ నుండి వెలువడి వాతావరణంలో కలిసి రసాయన చర్యలు జరిగి మరికొన్ని కొత్త రసాయనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ప్రక్రియనే ఫైరో సింథసిస్ అంటారు. ఈ రసాయనాలన్నీ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫలితంగా పొగతాగని వారు కూడా పొగాకు పొగకు గురి కావడం తర్వాత కొంత కాలానికి ఆరోగ్యం బలికావడం జరుగుతోంది. పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉన్నాయి. పొగాకు వాడకానికి అలవాటు పడినవారిలో రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం, టిబి వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటి అంటే మహిళలు ధూమపానానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి వంటి కొన్ని పూర్వ జిల్లాల్లో మహిళలు చుట్టతాగడం, అది కూడా అడ్డపోగ అంటే చుట్టకాలే వైపు నోట్లో పెట్టుకొని పీల్చడం చాలా మందికి తెలియని విషయమే. ఈ వ్యసనాన్ని మాన్పించే కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ఈ దుర్వ్యసన నిర్మూలనకు కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భం గా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి. ప్రభుత్వం, రైతులు, ప్రజలు సంయుక్తంగా పొగాకు వ్యతిరేక ఉద్యమంలో చిత్తశుద్ధితో భాగస్వాములైన నాడు ధూమపాన దుర్వ్యసనం, పొగాకు ఉత్పత్తులు సమాజం నుండి అంతర్థానమవుతాయి. ఆ రోజు ఎంత త్వరగా వస్తే అంత మంచిది. ప్రజారోగ్యం మెరుగవుతుంది. ●

# ఆచరణలో కానరాని ఫీజుల నియంత్రణ!

**సభావట్ కళ్యాణ్**

ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత మోగుతోంది. ఇది యేటా విద్యార్థుల తల్లిదండ్రులకు భారమవుతోంది. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరుతో నడిపిస్తున్న స్కూల్స్ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇటు విద్యాశాఖాధికారులు కానీ, అటు ప్రభుత్వం కానీ ఆ స్కూల్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలు ఈ స్కూల్స్‌లో క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం దారుణం. ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిది సంవత్సరాల నుంచి చెబుతున్న మాటలను ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. ప్రొ.తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వ పెద్దలు కాలయాపన చేశారు.చివరికి ఈ రెండు కమిటీలు ఇచ్చిన సిఫారసులను పక్కన పెట్టేశారు. దీంతో ఫీజులు మళ్లీ ఎంత పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపుగా 32లక్షల మంది చదువుతున్నారు. ఫలితంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతుంది. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలకు పర్మిషన్ లేకపోయినా అద్దె భవనాలు చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అడ్మిషన్ల పేరుతో డబ్బులు దండుకుంటున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచుతున్నాయి. స్కూల్స్ స్థాయిని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంపకం నడుస్తుంది. కార్పొరేట్ స్కూల్స్ బ్రాంచీల పేరుతో రాష్ట్రంలో నిర్మానుషంగా ఉండేప్రాంతాల్లో స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అడిగే నాథుడే లేడనే ఉద్దేశాలతో విద్యాలయాలు నడిపిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను పరోక్షంగా భయాందోళనకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ విద్యావ్యాపారం చేస్తున్నాయి. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెట్టి అమ్ముతున్నారు. నిజా




నికి ప్రభుత్వ సూచనలమేరకు స్కూల్ పరిధిలో ఇవి అమ్మరాదు అని నిబంధన ఉన్నా పట్టించుకోకుండా వీటిని అమ్ముతున్నారు. పూర్తిస్థాయిలో భవనాలు ఉండవు. క్రీడా స్థలాలు ఉండవు. ఇరుకైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ఉండవు. ఫైర్ సేఫ్టీ ఉండవు. అయినప్పటికీ ఈ స్కూలుకు రెన్యువల్‌కు దరఖాస్తు పెట్టుకుంటే విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చి నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి 52 పేజీల నివేదికను అందించింది. అయితే ఆ ప్రతిపాదనలో ప్రతియేటా దాదాపుగా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చనే ప్రతిపాదన చేసింది. అయితే ఫీజు వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉండాలని సూచించింది. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11మంది మంత్రులతో ఫీజునియంత్రణకు విధి విధానాలు ఏర్పాటు చేసేందుకు ఉపసంఘాన్ని నియమించారు. ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో 10 శాతానికి మించి పెంచడానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసింది. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి. కానీ ఇప్పటివరకు ఆ ప్రయత్నం జరగలేదు. అటువైపు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అడుగులు కూడా పడకపోవడం గమనార్హం. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్,అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా గాని ప్రభుత్వ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి ఏ విద్యాసంస్థనైనా ట్రస్ట్‌పేరిట నడపాలి. దానికి ఒక గవర్నమెంట్ బాడీ ఏర్పాటుచేయాలి. అయితే కార్పొరేట్ పాఠశాలలలో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్న అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో పెట్టుకుంటుంది.కొన్ని స్కూల్స్ ఒకేసారి మొత్తం ఫీజుకట్టాలని నిబంధనలను అమలు చేస్తున్నాయి. లేదంటే అడ్మిషన్లు ఇవ్వడం లేదు.అందుకే వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ●

# వృద్ధాశ్రమాలు లేని సమాజానికై పాటుపడాలి!



మెకిరి దామోదర్

మానవ జన్మ ఒక వరం. ఆ జన్మనిచ్చిన తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవడం కనీస బాధ్యత. అప్పుడే ఆ జన్మకు సార్థకత. ఇలా కుటుంబపరంగా, వృత్తి పరంగా, సమాజపరంగా ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహిస్తే సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి.జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు సంఘజీవియైన మనం సమాజం కోసం సామాజిక బాధ్యతలను విస్మరించరాదనే ఇంగితజ్ఞానం కలిగి ఉండాలి. కాదు కూడదంటే రేపటి సమాజం ఏమైపోవాలి? తల్లిదండ్రులు తమ కన్న బిడ్డల కోసం చిన్నప్పుడు గోరుముద్దలు పెట్టి పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేయడానికి ఎంతోకష్టపడతారు. అలాంటి వారికి ప్రేమను పంచాల్సిన వారే నిరాదరణకు గురిచేస్తూ ఒంటరిగా వదిలేస్తున్నారు. ఆస్తులు పంచుకొని కొందరు, బతుకుతెరువు కోసమని ఇంకొందరు రెక్కలు వచ్చాక వృద్ధ తల్లిదండ్రులను, కుటుంబ పెద్దలను గాలికి వదిలేస్తుండడంతో ఆ పెద్ద మనస్సులు కక్కలేక మింగలేక వెక్కి వెక్కి ఏడుస్తూ కళ్లు చెమ్మగిల్లి చిన్నపోతున్నారు. గుండెల్లో పెట్టుకొని చూడాల్సిన వారసులు నిర్లక్ష్యంగా, అమానవీయంగా వదిలేస్తుంటే కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందని భరించలేని మనోవేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తుల కోసం గొడవ పడుతున్నారు. కానీ వారికి పట్టెడన్నం పెట్టుటకు వంతుల పేరిట వేధిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి కనీసం మందులు కూడా ఇవ్వని వారు కొందరైతే, సూటిపోటి మాటలతో వేధిస్తున్నవారు ఇంకొందరు. కొన్ని సందర్భాల్లో చేయి చేసుకుంటున్న వారూ ఉన్నారు. ఇంకొందరు అమానవీయంగా అవసరమైతే కర్కశంగా చంపేసేందుకు కూడా వెనుకాడడం లేదు. వృద్ధ తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు చనిపోయి ఒంటరిగా ఉన్న వృద్ధులు ఏ కవికి,రవికి అందనంత స్థాయిలో జీవితాలను మరీఘోరంగా,దారుణంగా నెట్టుకొస్తున్నారు. ఇలాంటి బాధలను బయటకు చెప్పుకోలేని వారు కొందరైతే, మరికొందరు సహాయం కోసం పోలీసు స్టేషన్లు,వృద్ధుల సహాయ కేంద్రాన్ని సంప్రదిస్తున్నారు. ప్రధానంగా ఆస్తుల పంపకాల్లో అసంతృప్తులే తల్లిదండ్రులపై వేధింపులకు కారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులసహాయ కేంద్రానికి వస్తున్న ఫోన్‌కాల్స్‌లో 80శాతం వరకు ఇలాంటివేనని తెలుస్తుంది. నిరాదరణ కారణంగా ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడుతున్న వృద్ధుల సంఖ్య పెరిగిపోతుండడం బాధాకరం. దీనికి నివారణ మార్గాలను కుటుంబం, సమాజం, పాలకులు ఉంది. కుటుంబ వ్యవస్థ విలువల్ని పలువురు పట్టించుకోవడం లేదు. స్వతంత్ర జీవనశైలికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరం పెడుతున్నారు. వృద్ధుల జీవితం చివరి దశలో చీత్కారాల



కు తోడుగా వంతుల వారి బాగోగుల పేరిట వేధింపులేనా? ఆస్తులు కావాలి తల్లిదండ్రులు వద్దు అనే ఇలాంటి వేధింపుల నిరోధానికి అత్యవసర పరిస్థితుల్లో సత్వర సహాయం కోసం 2020 అక్టోబరులో ప్రభుత్వం వృద్ధుల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రానికి యేటా 35వేలకుపైగా ఫోన్‌కాల్స్ వస్తున్నాయని తెలుస్తుంది. ఫిర్యాదును నమోదు చేస్తున్న వృద్ధులకు సంక్షేమ శాఖ క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేసి సహాయం అందిస్తుంది. ఆపదలో ఉన్న వారికి రక్షణతోపాటు న్యాయసహాయం చేస్తుంది. తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుంటే వారి సంతానం నుండి మెయింటెనెన్స్ డబ్బులు వచ్చేలా చేయవచ్చు. అంతేకాదు ఇచ్చిన ఆస్తులను వెనక్కి తీసుకునే హక్కులు కూడా ఉన్నాయని తెలుసుకోవాల్సి ఉంది. వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవలసిన కనీస బాధ్యతను నిర్వహించాల్సిన కుటుంబ వ్యవస్థ, విలువల్ని ఇటు ఇళ్లల్లోనూ, విద్యాలయాల్లోనూ విధిగా పాఠ్యాంశంగా బోధించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎల్డర్లీ లైన్‌కాల్ సెంటర్‌కు రోజుకు 20నుంచి 40 కాల్స్ వస్తున్నాయంటేనే పరిస్థితి ఎంత అమానవీయంగా ఉందో అర్థమవుతుంది. దీనిలో మాట్లాడి బాధలు పంచుకుంటున్నారు. అలాంటి వారితో మాట్లాడి మానసికంగా ఉపశమనం పొందుతుంటారు. కేసుల తీవ్రతను బట్టి వెంటనే అప్రమత్తమై ఎఫ్‌ఆర్‌ఓ పోలీసు సహకారంతో ఆయా కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి చట్టంలోని సెక్షన్లు, శిక్షలు వివరిస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆశ్రమానికి చేర్చాలంటే అక్కడికి తరలిస్తారు. ఇలా నెలకు దాదాపు 15 నుంచి 20 మంది వరకు వృద్ధులను ఆశ్రమాలకు పంపిస్తున్నారని తెలుస్తుంది. మరి కొందరు మానసికంగా, భౌతికంగా, అనారోగ్యం, వయోభారంతో తమ పనులు తాము చేసుకోలేని దీనస్థితిలో ఉండి ఒక మనిషిపై ఆధారపడి కాలం వెళ్లదీసేవారు అభద్రతతో, తీవ్రఒత్తిడికి లోనవుతున్నారు. ఆత్మీయ స్పర్శతో కాసేపు గడపాలని వీరు ఆశించడం నేరమా?అవకాశం ఇవ్వకూడదా. ఇది కనీస బాధ్యత కాదా! సమాజమా నిలదీయలేని వారి స్థితి గమనించి మానవీయతను చాటండి అని ప్రాధేయపడుతున్నారు. మనిషిగా పుట్టినందుకు ఆస్తిపాస్తులు సంపాదించడమే గొప్పతనం కాదు? మనిషి నడవడికతోనే అంటే సామాజిక స్పృహ మానవీయ కోణంపైనే తనగొప్పతనం ఆధారపడి ఉంటుంది.కనిష్టవస్తువైన చీపురుకు ఇంట్లో ఓ మూలన చోటిస్తున్నారు. అంతేకాదు ఇంటికి కాపలా కాసే కుక్కకు బుక్కెడు అన్నం పెడుతూ, ధనవంతులైతే ఖరీదైన పెడిగ్రీ ఆహారంతో పాటు స్నానాలు చేయిస్తూ దాన్ని డాక్టర్లకు చూపిస్తున్నారు. ఆ కుక్కను ఒళ్లో కూర్చోబెట్టుకుంటున్నారు. మీ కోసం పంచప్రాణాలు పణంగా పెట్టి జీవితాంతం విలువైన కాలాన్ని సంతానం కోసం ధారపోసిన వృద్ధ తల్లిదండ్రులకు ఇంట్లో చోటు లేకుండా చేసి వృద్ధాశ్రమాలకు తరలించడం అమానవీయం కాదా? పండుటాకులనే నిర్లక్ష్యం వీడండి. ఏదో ఒకరోజు మనం ఆ దశకు చేరుకోవాల్సిందే. మనకూ అనారోగ్యం వస్తుంది. అనారోగ్యం రాకుండా ఎవ్వరూ తప్పించుకోలేరు. వెనకో, ముందో ప్రతి ఒక్కరిని మృత్యువు కబళిస్తుంది. దాన్ని తప్పించుకోలేం. మరి ఎందుకు ఆ మిడిసిపాటు. అహంకారాన్ని, సంపాదన మీదున్న దురాశను వీడండి. వృద్ధులను, వృద్ధాప్యాన్ని ప్రేమతో పలకరిస్తూ సేవ చేసి మీ బాధ్యతలను నెరవేర్చండి. సమాజం, పాలకులు వృద్ధాశ్రమాలు లేని సమాజం ఏర్పడేలా చూడాలి. ●

# జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు నో పర్మిషన్

**న్యూఢిల్లీ, మే 29:** జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టాన్ని ఉల్లంఘించారని పేర్కొంటూ నిరసనకారుల్ని బలవంతంగా అదుపులోకి తీసుకుని 12 మందిపై కేసులు నమోదు చేశారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో సోమవారం ఢిల్లీ పోలీసులు రెజ్లర్లకు షాక్ ఇచ్చారు. ఇక నుంచి జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అనుమతుల కోసం గనుక వాళ్లు దరఖాస్తు చేసుకుంటే, జంతర్ మంతర్ కాకుండా వేరే ఎక్కడైనా అనుమతులు ఇస్తామంటూ న్యూఢిల్లీ డిసిపి కార్యాలయం ట్విట్టర్ ద్వారా స్పష్టం చేసింది.' వాళ్లు పోలీసుల అభ్యర్థనను పట్టించుకోకుండా పార్లమెంట్ మార్చ్‌ను చేపట్టి, చట్టాన్ని ఉల్లంఘించారని తెలిపారు. అందుకే జంతర్ మంతర్ వద్ద వాళ్లు చేపట్టిన నిరసన దీక్ష ముగిసింది. రెజ్లర్లు గనుక భవిష్యత్తులో మళ్లీ నిరసనకు దరఖాస్తు చేస్తే, జంతర్ మంతర్ కాకుండా అనువైన ప్రదేశంలో వారి నిరసనకు అనుమతిస్తాం' అని డిసిపి ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియా భగ్గుమంది. అయితే రెజ్లర్లు అల్లర్లు, చట్టవిరుద్ధమైన సమావేశాల ద్వారా తమ విధులను చేయకుండా అడ్డుకున్నారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియాతో సహా నిరసనలో పాల్గొన్న రెజ్లర్లందరినీ ఈ కేసులో ప్రస్తావించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఈ నిరసనలు కొనసాగాయి. మొత్తం 38 రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన కొనసాగింది.

భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని, అతన్ని అరెస్ట్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. సుప్రీంకోర్టు జోక్యంతో ఇప్పటికే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లను ఢిల్లీ పోలీసులు నమోదు చేశారు. కానీ రెజ్లర్లు మాత్రం బ్రిజ్‌ను అరెస్ట్ చేసే దాకా నిరసనలు ఆపమని చెబుతున్నారు.



# అంతరిక్షంలోకి నేడే పౌర వ్యోమగామి

**చైనా, మే 29:** అంతరిక్షంలోకి పౌర వ్యోమ గామిని పంపేందుకు చైనా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. టియాంగాంగ్ స్పేస్‌స్టేషన్ మిషన్ లో భాగంగా ఈ యాత్ర జరగనున్నట్లు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ పేర్కొంది. బీజింగ్ విశ్వవిద్యాలయంలో ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసే పేలోడ్ నిపుణుడు గుయ్ హైచావ్‌ను పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటి వరకు చైనా అంతరిక్షంలోకి పంపిన వారు మొత్తం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన వ్యోమగాములే. గుయ్ నాన్ ఆర్బిట్ స్పేస్ ఆపరేషన్స్‌కు బాధ్యత వహిస్తాడు. ఈ మిషన్ వాయువ్య చైనాలోని జ్యూకాన్ శాటిలైట్ లాంఛన సెంటర్ నుంచి మంగళవారం ఉదయం 9.31 గంటలకు ప్రారంభం కానుందని స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రణాళిక అయినో స్పేస్‌డ్రీమ్'ను మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఈ యాత్ర జరుగుతోంది.

# సిఎం గెహ్లాట్‌ను టెన్షన్ పెడుతున్న పైలట్ డెడ్‌లైన్!

**న్యూఢిల్లీ, మే 29:** ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలురాష్ట్రాల్లో త్వరలో జరగబోయే ఎన్నికలపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారించింది. కాగా రాజస్థాన్ రాజకీయాలపై కాంగ్రెస్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. రాజస్థాన్‌లో మరోసారి అధికారంలోకి రావాలంటే సిఎం గెహ్లాట్, పార్టీ సీనియర్ నేత సచిన్ పైలట్ మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే అశోక్‌గెహ్లాట్, సచిన్ పైలట్‌తో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమావేశం కానున్నారు. ఢిల్లీలో నేడు ఇరువురు నేతలతో ఖర్గే వేర్వేరుగా భేటీ కానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు, వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తున్నది. గత బిజెపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి 15 రోజుల్లో విచారణ జరిపించాలని ఈ నెలాఖరు వరకు ప్రభుత్వానికి సచిన్ గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఖర్గే రంగంలోకి దిగినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా రాజస్థాన్‌లో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో చోటుచేసుకున్న అవినీతి, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల పేపర్ల లీకేజీ తదితర అంశాలపై విచారణ చేపట్టాలని సచిన్ పైలట్ డిమాండ్ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా తాను, సిఎం గెహ్లాట్ పోరాడాం. కానీ ఇప్పుడు ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. బిజెపి నాయకురాలు, మాజీ సిఎం వసుంధరా రాజే హయంలో జరిగిన అవినీతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. పేపర్ లీకేజి కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి. 15 రోజుల్లోగా గెహ్లాట్ సర్కార్ ఈ డిమాండ్లపై స్పందించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తా అని పైలట్ హెచ్చరించారు. ఆ గడువు మరో రెండురోజుల్లో ముగియనుంది. మరోవైపు అశోక్‌గెహ్లాట్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఆయన జన సంఘర్షణ్ పేరుతో అజ్మీర్ నుంచి జైపూర్ వరకు అయిదు రోజుల పాదయాత్ర నిర్వహించారు.

# కర్ణాటక మంత్రులకు పోర్టుఫోలియోలు

## సిఎంవద్దే ఆర్థికశాఖ, డికెకు జలవనరులు, నగరాభివృద్ధిశాఖలు



**బెంగళూరు, మే 29:** కర్ణాటకలో పూర్తిస్థాయి మంత్రి మండలిని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మంత్రులకు శాఖలను కేటాయించింది. ఊహాగానాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆర్థిక శాఖను తన వద్దే ఉంచుకున్నారు. ఇక పార్టీ ప్రయోజనాల కోసం సిఎం పదవిని త్యాగం చేసి ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టిన డికె శివకుమార్‌కు నీటిపారుదలతో పాటు, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను అప్పగించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ లకేటాయింపులపై కర్ణాటక సర్కార్ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. సిఎం సిద్ధరామయ్య ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహించి 13 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి కూడా ఆర్థికశాఖలను తానే తీసుకున్నారు. దీంతో పాటు కేబినెట్ వ్యవహారాలు, ఇంటెలిజెన్స్, సమాచార, ఐటి, మౌలికసదుపాయాల అభివృద్ధి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ వంటి శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను కేటాయించారు. త్వరలో జరగబోయే బృహత్ బెంగళూరు మహానగర పాలిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డికెకు ఆ శాఖను అప్పటించినట్లు తెలుస్తోంది. గతంలో హోంశాఖను నిర్వర్తించిన మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వరకు ఈసారి కూడా అదే శాఖ దక్కింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే కుమారుడు ప్రియాంక్‌కు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌శాఖలను కేటాయించారు. కేబినెట్‌లో చోటు దక్కించుకున్న ఏకైక మహిళా మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్‌కు మహిళా, శిశు సంక్షేమ శాఖ, వృద్ధులు, దివ్యాంగుల సాధికారిత శాఖలను అప్పగించారు. మాజీ సిఎం బంగారప్ప కుమారుడు మధు బంగారప్పకు ప్రాథమిక, ఉన్నత విద్య శాఖను కేటాయించాఉ. రామలింగారెడ్డికి రవాణ్రా శాఖను కేటాయించారు. ఈ శాఖపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయగా డికె శివకుమార్ నిన్న ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించడంతో ఆయన అంగీకరించినట్లు తెలిసింది. ఇక దినేశ్ గుండూరావుకు ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కృష్ణ భైరెగౌడకు రెవిన్యూ, సతీశ్ జర్ఖిహోళికి ప్రజావ్యవహారాలు, హెచ్‌సి మహదేవప్పకు సామాజిక సంక్షేమ శాఖలను అప్పగించారు. ఎ34 మందితో పూర్తిస్థాయి మంత్రి మండలి ఏర్పడింది. శాఖల కేటాయింపు సవాల్‌గా మారింది. కేటాయింపులపై పలువురు మంత్రులు అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పెద్దలు అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డారు.

# తొమ్మిది దేశాల్లో ఆహారకొరతతో ప్రజలకు ఆకలి మంటలు

**ఖర్టూమ్, మే 29:** సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం కారణంగా ఆహార కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ఆకలిచావులవైపు ఈ దేశం వేగంగా కదులుతున్నదని ఐక్యరాజ్యసమితి రెండు విభాగాలు హెచ్చరించాయి. సూడాన్‌తోపాటు హైతీ, బుర్కినాఫాసో, మాలి దేశాల్లోకూడా ఈపరిస్థితులు నెలకొన్నాయని, ఆహార ఉత్పత్తుల రవాణా, ప్రజల రాకపోకలపైనా ఆంక్షలు విధించడంతో ఈ దేశాల్లో ప్రజలు అల్లాడిపోతున్నట్లు తెలిపింది. ఈ నాలుగుదేశాలు ఇప్పటికే కొరతను ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్తాన్, నైజీరియా, సోమాలియా, దక్షిణసూడాన్, యెమెన్ దేశాల జాబితాలో చేరాయి. తీవ్రస్థాయిలో ఆహారకొరత ఎదురవుతోందని, ఆకలి చావులతో అలమటిస్తారన ఇకూడా ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగాలు హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి పరిధిలోని ప్రపంచ ఆహార పథకం, ఆహారం వ్యవసాయ విభాగాల సంస్థ ఈ దేశాల్లో ఉపాధి, ప్రజల జీవన స్థితులపైనా దృష్టిపెట్టాలని హెచ్చరించింది. తొమ్మిదిదేశాల్లో ఇపుడు తీవ్రస్థాయి పరిస్థితులు నెలకొన్నాయని, మరో 22 దేశాలుకూడా ఆహార కొరతను ఎదుర్కొనే జాబితాలోకి వస్తు న్నట్లు ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం హెచ్చ రించింది. ప్రపంచవ్యాప్తంగా ఆహారభద్రతను పరిరక్షించేదిశగా వెళ్లాలంటే ముందు ఈ తొమ్మిది దేశాల్లో ఆహారకొరత, ఉపాధి సమస్యనుపరిష్కరించాల్సి ఉంటుందని ఎఫ్ఎఐ డైరెక్టర్ జనరల్ క్యూడాంగ్యూ పేర్కొన్నారు. ఈ ఆకలిదప్పుల నుంచి ప్రజలను బయటపడేయాలంటే ముందు వ్యవ సాయ రంగంపై దృష్టి సారిం చాల్సి ఉంటుం దని డాంక్యూ అన్నారు. ఇందుకోసం దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వే షించాలని, ఆహారభద్రతకు మూలకారణాలను గుర్తించి ఆదిశగాపరిష్కరించాలనిసూచించింది. సూడాన్‌లోని అంతర్యుద్ధం కారణంగా ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోందని, పేద దేశాల్లో ఎల్‌నినో వాతావరణ సంక్షోభాలతో 2023 మధ్యస్తంలో వాతావరణం మరింతగా మార్పులు చెందితే ఈదేశాల్లో పరిస్థితులు మరింత హీనంగా మారతాయని హెచ్చరించారు. సుమారు పదిలక్షల మం దికిపైగా ప్రజలు సూడాన్‌నుంచి తరలివెళుతు న్నార న్నారు. రానున్న కాలంలో మరో 25 లక్షలమంది సూడాన్ ప్రజలు ఆకలి బాధలు ఎదుర్కొంటారని పోర్టుసూడాన్‌లో ఎదుం్ వుతున్న రవాణా సమస్యలే కారణం అవుతాయని అన్నారు.

# కెనడాలో ఓ పెళ్లివేడుకలో పంజాబీ గ్యాంగ్‌స్టర్ హత్య!

**ఛండీగఢ్, మే 29:** పంజాబ్ మూలాలున్న ఓ గ్యాంగ్‌స్టర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. ఓ పెళ్లి వేడుకలో పాల్గొని డ్యాన్స్ చేసిన కొద్దిసేపటికే అతడిపై దాడి జరిగింది. కెనడాలో టాప్-10 గ్యాంగ్‌స్టర్లలో ఒకడైన అమర్‌ప్రీత్ సమ్రా అలియాస్ చిక్కీను అతడి ప్రత్యర్థి గ్యాంగ్ 'బ్రదర్స్ గ్రూప్' సభ్యులు పట్టపగలే హత్య చేశారు. ఈ ఘటన వాంకోవర్ నగరంలో చోటు చేసుకొంది. ఆ నగరంలోని 'ఫ్రెష్‌వ్యూ' హాల్లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో అమర్‌ప్రీత్ తన సోదరుడు రవీందర్‌తో కలిసి పాల్గొన్నాడు. అక్కడ వేదికపై కొద్దిసేపు డ్యాన్స్ చేశాడు. ఆ తర్వాత కొందరు సాయుధులు అక్కడికి చేరుకొని మ్యూజిక్‌ను ఆపాలని ఆదేశించారు. ఈ సమయంలో అక్కడ దాదాపు 60మంది అతిథులు ఉన్నారు. ఆ దుండగులు అమర్‌ప్రీత్‌పై కాల్పులు జరిపారు. అతడి వాహనానికి కూడా నిప్పు పెట్టారు.

# జనాభా లెక్కింపు మరింత ఆలస్యం లోక్‌సభ ఎన్నికల తర్వాతే !

**న్యూఢిల్లీ, మే 29:** రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కింపు ఈ యేడాది కూడా జరిగేలా కనిపించడంలేదు. మనదేశంలో 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల తర్వాతే జనాభా లెక్కింపు ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు తెలిపాయి. పదేళ్లకోసారి నిర్వహించే ఈ జనగణనను 2020లో నిర్వహించాల్సి ఉన్నా కరోనా కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత కేంద్రం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో జనాభా లెక్కింపు ఆలస్యమవుతూ వచ్చింది. చివరి సారి మనదేశంలో 2011లో జనగణన చేపట్టారు. అయితే వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభతో పాటు మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆ లోపు జనాభా లెక్కింపు సాధ్యం కాదని కేంద్ర వర్గాలు వెల్లడించాయి. 2024 ఏప్రిల్ నెల నుంచి మే నెల మధ్య దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం సంబంధిత కార్యక్రమాలు, ప్రక్రియలను చేపట్టాల్సి ఉంది. అయితే జనగణనకు ఎన్నికల సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనేది ఒకే సిబ్బంది కావడం ప్రస్తుత ఆలస్యానికి కారణమని అధికారులు వెల్లడించారు. పాలనాపరమైన పరిధులు, కొత్త జిల్లాల లెక్కలవంటి వాటిపై తుది నిర్ణయానికి వచ్చే తేదీని ఈ యేడాది జూన్ 30గా రిజిస్ట్రార్ జనరల్ , సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా కార్యాలయం జనవరిలో స్పష్టం చేసింది. అయితే ఈ తేదీని ప్రకటించిన మూడు నెలల తర్వాత జనగణను ప్రారంభించాల్సి ఉంటుంది. అంటే అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది సెప్టెంబరు 30 వరకు జనాభా లెక్కింపు సాధ్యం కాదు. అప్పటికీ జనగణన నిర్వహించే 30 లక్షల మంది ఉద్యోగుల శిక్షణకు కనీసం మరో రెండు, మూడు నెలలు పడుతుంది. ఆ సమయంలో వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపు జనాభా లెక్కలు సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా 2011 జనగణన తర్వాత 2021లో జనాభా లెక్కింపు చేపట్టాల్సి ఉంటుంది. దానికి సంబంధించిన ప్రక్రియను 2020 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య చేపట్టాల్సి ఉంటుంది. అయితే కరోనా వైరస్ కారణంగా 2020లో ఆ కార్యక్రమం వాయిదా పడింది. అయితే ఆ తర్వాత కొవిడ్ మహమ్మారి తగ్గిపోయినా అందుకు సంబంధించిన ప్రక్రియను, షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదు. ఈసారి చేపట్టే కార్యక్రమం తొలి డిజిటల్ జనాభా గణనగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రజలు సొంతంగా తమ వివరాలను సమర్పించే అవకాశాన్ని కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన సెల్ఫ్ సెన్సెస్ పోర్టల్‌ను జనగణన చేపట్టే యంత్రాం గం రూపొందించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశ పౌరులు ఆధార్ లేదా మొబైల్ నంబరును అందించాల్సి ఉంటుంది. అలాగే జనగణన పోర్టల్‌లో 31 ప్రశ్నలు రూపొం దించారు. ఇంట్లో ఎంతమంది నివసిస్తున్నారు? యజమాని ఎవరు? టెలిఫోన్ కనెక్షన్, ఇంటర్నెట్ కనెక్షన్, మొబైల్ లేదా స్మార్ట్‌ఫోన్, సైకిల్, ద్విచక్రవాహనాలు, కారు, జీపు, వ్యాను వంటివి ఏమైనా ఉన్నాయా? తినడానికి వినియోగించే ప్రధాన ఆహారధాన్యా లేమిటి? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గొడవ అందరూ చూస్తుండగానే దారుణ హత్య

**న్యూఢిల్లీ, మే 29:** దేశరాజధానిలో దారుణ ఘటన జరిగింది. అందరూ చూస్తుండగానే 16 ఏళ్ల బాలికను ఓ యువకుడు (20) విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. బాలికపై 22సార్లు కత్తితో పొడిచాడు. అంతటితో ఆగకుండా పెద్ద బండరాయితో బాలిక తలపై పలుసార్లు మోదాడు. దీనితో ఆ బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. ఇంత ఘోరం జరుగుతున్న నిందితున్ని ఒక్కరు కూడా నిలువరించలేదు. ఈ వ్యవహారం మొత్తం అక్కడి సిసిటీవిల్లో రికార్డు అయింది. ఢిల్లీ రోహిణి ప్రాంతంలోని షహబాద్‌లో 16 ఏళ్ల బాలిక నివసిస్తోంది. సాహిల్ అనే 20 ఏళ్ల యువకుడితో బాలిక స్నేహంగా ఉండేది. ఇటీవల వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తన స్నేహితురాలి కుమారుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లడానికి ఇంటి నుంచి బయటకు వచ్చింది. అదే సమయంలో ఆమెను అడ్డగించిన నిందితుడు బాలికపై కత్తితో అత్యంత పాశవికంగా దాడి చేశాడు. ఏకంగా 20 సార్లు కత్తితో పొడిచాడు. ఒకదశలో బాధితురాలి తలలో కత్తి ఇరుకుపోయేంత విచక్షణా రహితంగా దాడి చేశాడు. అంతటితో ఆగకుండా బండరాయితో మోదాడు. ఇంత ఘోరం జరుగుతున్నా చుట్టుపక్కల వాళ్లు నిందితున్ని ఆపే ప్రయత్నం చేయలేదు.

అనంతరం ఘటనా స్థలం నుంచి నిందితుడు పారిపోయాడు. ఈ దృశ్యాలు సిసిటివిలో రికార్డు అయ్యాయి. నిందితున్ని సాయిల్‌గా గుర్తించారు. అయితే బాధితురాలు, సాయిల్ ప్రేమించుకున్నారని సమాచారం. అమ్మాయి అతనితో గొడవపడిన అనంతరం నిందితుడు ఇంతటి ఘోరానికి పాల్పడినట్లు తెలుస్తున్నది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-06-23): PX19GOL4314006 ఆదోని (13-06-23): P4J4GOL4215582, 4301907, 4298530 అక్కయ్యపాలెం జిఎల్ GI (13-06-23): PI90GOL3900034, 3957149, 4208946, 4376818, 4382768, 4394275 అమలాపురం (13-06-23): P5T2GOL4043552, 4136424, 4144481, 4144423, 4207083, 4209469, 4209354, 4366216, 4207033, 4209531 అనకపల్లి (13-06-23): P570GOL3870771, 3901115, 3957605, 3964427, 4010167, 4036430, 4036149, 4122038, 4139675, 4254614, 4276457, 4288797, 4373586, 3957725, 4036116, 4254686 అనంత్‌పూర్ (13-06-23): P567GOL3965140, 4106473, 4236320 భీమవరం (13-06-23): P519GOL4109972, 4222529, 4375665 చీరాల (14-06-23): P6R9GOL3857854, 3877223, 3877116, 3929011, 3928269, 3965326, 4144082, 4177479, 4260472, 4288578, 4298188, 4340014, 3965223 కడప (14-06-23): P583GOL4277925, 4333147, 4391417 డాబాగార్డెన్స్ జిఎల్ (14-06-23): PI55GOL4135721, 4201094, 4218634, 4246978, 4246553, 4247160, 4255506, 4256482, 4262668, 4264030, 4271502, 4309399, 4313610, 4325480, 4331330, 4345049, 4376860, 4383362, 4330377 ధర్మవరం (14-06-23): P6Z7GOL4040020, 4230637, 4260359 ద్వారకానగర్ జిఎల్ (14-06-23): PI52GOL4203973, 4239475, 4252558, 4253766, 4261532, 4289017, 4300309, 4301084, 4321289, 4339193, 4357861, 4360797, 4360566, 4376665, 4376404, 4376750, 4376880 ఏలూరు (14-06-23): P566GOL4027620, 4044084, 4170710, 4217073, 4224211, 4251135, 4268998, 4305607, 4338691, 4360032, 4251070, 4269140, 4360172 గుడివాడ (14-06-23): P563GOL4037119, 4061447, 4144541, 4222462, 4259581, 4271034, 4297608, 4336842, 4360050, 4036294, 4037080, 4222396, 4336749, 4336772, 4360161 గూడూర్ (14-06-23): P5N7GOL4305555 గుంటూర్ (14-06-23): P443GOL4287984, 4299513, 4315329, 4390324 హెచ్‌బి కాలోని జిఎల్ (14-06-23): PI58GOL4210634, 4275037, 4343682, 4357527, 4365707 హిందూపూర్ (15-06-23): P4J6GOL4275663, 4299218, 4305495, 4323031, 4329003, 4384444, 4385492, 4382753 జంగారెడ్డిగూడెం (15-06-23): PU29GOL4078628, 4110801, 4129077, 4136662, 4171932, 4216524, 4243520, 4255183, 4262732, 4271535, 4276277, 4289250, 4329473, 4330273, 4359169, 4079049, 4216460 కాకినాడ (15-06-23): P469GOL4224717, 4300008, 4299943, 4300099, 4299892, 4299844, 4299994 కంచర పాలెం జిఎల్ (15-06-23): PI54GOL3900108, 4088619, 4211606, 4221348, 4238998, 4246546, 4244703, 4252634, 4314704, 4349125, 4373334 కాసీబుగ్గ (15-06-23): P6X9GOL4289635, 4330086, 4353137, 4391453 కావలి(15-06-23): P6L6GOL4037013, 4053945, 4070150, 4095278, 4232318, 4239950, 4246658, 4285187, 4036870, 4053779, 4239455 కొత్తపేట గుంటూర్ (16-06-23): P73FGOL4020830, 4045155, 4046883, 4153142, 4224362, 4239490, 4289075 కూర్మన్నపాలెం జిఎల్ (16-06-23): PI57GOL3849004, 3934880, 4231826, 4259709, 4288187, 4290056, 4289499, 4290334, 4290164, 4289762, 4299828, 4297149, 4299681, 4308439, 4314939, 4343692, 4348847, 4349708, 4359791, 4356728, 4374101, 4391231, 4393966, 4289945, 4290628, 4290454, 4290242, 4290118, 4359895, 4359999 కర్నూల్ (16-06-23): P482GOL3878452, 3915634, 4009470, 4006802, 4259373, 4267327, 4276731, 4307056, 4313873, 4336520, 4385131, 4390193, 4006725, 4306922, 4307113, 4307160 మదనపల్లె (16-06-23): P6Q8GOL4300740 మధురవాడ జిఎల్ (16-06-23): PI93GOL3940733, 4225264, 4229707, 4253504, 4315936, 4365210 మార్కాపూర్ (16-06-23): PW03GOL3890258, 4028101, 4185393, 4211112, 4218337, 4238065, 4252161, 4331243, 4374414, 4374190, 4210950, 4374548 మర్రిపాలెం జిఎల్ (16-06-23): PI94GOL4110570, 4238111, 4244493, 4351486, 4376021, 4238077, 4376521, 4376135, 4376261, 4376444 నంద్యాల్ (17-06-23): P4J5GOL4282137 నరసారావుపేట (17-06-23): P6W7GOL3993876, 4315320, 4321886, 4376587, 4376429, 4376511 నెల్లూర్ (17-06-23): P468GOL3871161, 3952571, 3952550, 4015750, 4192139, 4210145, 4209900, 4223998, 4231827, 4236173, 4263342, 4272245, 4270526, 4272584, 4299701, 4308887, 4313630, 4321152, 4329379, 4343647, 4352477, 4351497, 4348886, 4359262, 4357330, 4379149, 4381431, 4393829, 3949417, 3952632, 3952476, 4015682, 4262432, 4262528, 4272438, 4299552, 4299653, 4352201, 4352502, 4352361, 4352259, 4352419, 4352117, 4352315, 4379059, 4379097, 4393795 నెల్లూరు జిఎల్ (17-06-23): P19IGOL3844124, 3877685, 3913876, 3950861, 3965215, 3964256, 4052219, 4052286, 4071067, 4103284, 4105799, 4111730, 4217154, 4232365, 4239782, 4243679, 4252782, 4254569, 4251217, 4269287, 4278750, 4281645, 4288646, 4318175, 4322669, 4329504, 4338412, 4337266, 4343664, 4358294, 4379365, 4381585, 3950942, 3964348, 4052372, 4052515, 4052559, 4052447, 4232298, 4243640, 4252849, 4318293, 4329459, 4358114, 4358205, 4379104 కొత్త గాజువాక జిఎల్ (17-06-23): PI53GOL4221590, 4239781, 4284322, 4315997, 4358993, 4385714 పాత గాజువాక జిఎల్ (17-06-23): PB47GOL4202582, 4211467, 4217624, 4217555, 4225183, 4299900, 4328561, 4337188, 4358420, 4368521, 4377337, 4385888, 4385780, 4391396, 4390465, 4217701, 4217426, 4377411 ఒంగోలె (17-06-23): P564GOL4110463, 4110459, 4165421, 4214203, 4244679, 4290014, 4314557, 4315805, 4323042, 4394325, 4394197, 4394480, 4393997 పాలకొల్లు (19-06-23): P6Y1GOL4357298 పెద్దవాల్టైర్ జిఎల్ (19-06-23): PI56GOL4259905, 4356754 పెందుర్తి జిఎల్ (19-06-23): PI92GOL3836890, 3848317, 3863745, 3868021, 4045755, 4059978, 4061166, 4081692, 4082890, 4099077, 4158761, 4165207, 4177206, 4203633, 4210758, 4207155, 4214709, 4214871, 4229710, 4239207, 4236719, 4260366, 4268095, 4284603, 4283239, 4281780, 4284404, 4288266, 4297809, 4297197, 4321897, 4321329, 4337524, 4353167, 4357190, 4382055, 4386196, 4383812 పీలేరు (19-06-23): P6U9GOL3959935, 3985920, 4325200, 4325312 ప్రొద్దుటూరు (19-06-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (19-06-23): PW04GOL3707820, 3951543, 3948650, 4238558, 4251200, 4368026, 4367920, 4368068 రాజమండ్రి (19-06-23): P467GOL3856472, 4063230, 4088613, 4154403, 4206981, 4224876, 4229942, 4253419, 4275254, 4330988, 4330182, 4385501, 4382144, 4389962, 4225118, 4225111 రాజాం (19-06-23): PU36GOL4078571, 4180310, 4236521, 4306056, 4393316 రవీంద్ర నగర్ జిఎల్ (19-06-23): PI95GOL4006971, 4246884, 4253904, 4350576, 4393298 రాయచోటి (19-06-23): P6Y3GOL3830950, 3830741, 3912759, 3980690, 4095959, 3831329, 4196228, 4209855, 4246375, 4244689, 4282403, 4288842, 4289301, 4289498, 4289534, 4305929, 4329311, 4371731, 4376053, 3980592, 4096081 శ్రీకాకుళం (20-06-23): P525GOL4207110, 4253134, 4307865, 4330855, 4365448, 4375497, 4375023, 4375295, 4375345, 4375113, 4375194, 4374946, 4375242, 4375401, 4375526 శ్రీకాళహస్తి (20-06-23): PX96GOL3914375, 4135608, 4208986, 4261241, 4275401, 4283353, 4297801, 4369756, 4261143 శృంగవరపు కోట (20-06-23): P25WGOL3958943, 4016236, 4112310, 4221915, 4252030, 4261778, 4263135, 4283652, 4289053, 4328861, 4329579, 4336722, 4261876, 4289162, 4328944, 4329618 సూళ్లూరుపేట (20-06-23): PT47GOL3836644, 3914634, 4159068, 4210114, 4252092, 4261218, 4278764, 4325198 తాడేపల్లిగూడెం (20-06-23): P6I5GOL4161778 తాడిపత్రి (20-06-23): P6F5GOL4129074, 4252719, 4283726, 4348521, 4348977, 4348782, 4348669, 4348876 తణుకు (20-06-23): P6I4GOL4208652, 4254940, 4282439, 4316548, 4349104, 4369165, 4366329, 4376652, 4374130 తెనాలి (21-06-23): P5L0GOL4359571, 4366989, 4359608, 4359498, 4367039 తిరుపతి (21-06-23): P442GOL3854993, 3935662, 3963964, 3971932, 3982702, 3982533, 3978428, 4071618, 4079471, 4121065, 4180539, 4208294, 4239466, 4391136, 3963991, 3972037 తుని (21-06-23): P6I3GOL4275408 విజయవాడ (21-06-23): P409GOL3855064, 3904629, 3935136, 3935003, 3959384, 3967349, 3966781, 4020660, 4028779, 4078535, 4131568, 4131551, 4139740, 4137196, 4208639, 4237954, 4287729, 4289040, 4298192, 4316921, 4323601, 3904621, 4368342, 4393036, 3967037, 3967104, 4139716, 4139778, 4208709, 4208791, 4368298 విజయవాడ అడిషనల్ (21-06-23): PA76GOL4124781, 4130299, 4282104, 4309566, 4308516, 4309446, 4323612, 4309652, 4309360 వైజాగ్ (21-06-23): P408GOL3849360, 3980569, 4207452, 4210308, 4217322, 4215939, 4215348, 4223120, 4229642, 4237815, 4245931, 4255788, 4253440, 4253505, 4263492, 4270281, 4268970, 4276976, 4288025, 4298017, 4299378, 4297176, 4300913, 4309555, 4307519, 4314528, 4315193, 4324474, 4322354, 4332043, 4329663, 4330797, 4330003, 4332923, 4352537, 4349195, 4351605, 4368426, 4367772, 4367922, 4365723, 4367744, 4365256, 4367095, 4376856, 4373734, 4383274, 4384472, 4384369, 4386003, 4382237, 4384840, 4393463, 4394834, 4217393, 4216656, 4217193, 4288221, 4288156, 4298572, 4305969, 4332123, 4330887, 4329817, 4352785, 4352649, 4368014, 4368325, 4368196, 4368065, 4367851, 4368128, 4368268, 4382301 వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (21-06-23): PB91GOL3985237, 4194688, 4217303, 4224754, 4244227, 4244846, 4260440, 4281949, 4315411, 4317800, 4331999, 4350853, 4350910, 4367126, 4369644, 4376015, 4244247 విజయనగరం (21-06-23): P470GOL3673016, 3705484, 3885548, 3924659, 3932839, 3933237, 3978936, 4099026, 4106816, 4138061, 4160326, 4173200, 4170150, 4187753, 4211879, 4208139, 4221491, 4288436, 4352875, 4357352, 3924587, 4375405, 4395080, 3933095, 4173121, 4207985, 4352982

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఎన్టీఆర్‌కు చంద్రబాబు, లోకేష్ వారసులు కాలేరు


కొడాలి నాని

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు,ఆయన కుమారుడు ఎన్నటికి దివంగత ఎన్టీరామారావుకు వారసులు కాలేరని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) వ్యాఖ్యా నించారు. ఎన్టీఆర్ శత జయంతిని చంద్రబాబు కేవలం తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నారు. ఏ అర్హతతో చంద్రబాబు ఈ ఉత్సవాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. రామారావును అధికారం నుంచి దించి.రాజకీయంగా క్షోభ పెట్టినందుకా ? అన్నది తెల్చాలన్నారు.వైకాంగ్రెస పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొడాలి నాని సోమవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర పదజాలంతో చంద్రబాబు,నారా లోకేష్‌లపై ధ్వజమెత్తారు. మహానాడులో చంద్రబాబు మాటలు అబద్దాల న్నారు. ఆయన మేనిపెస్టో అమలుకాని చెత్త కాగితమన్నారు. ఇటువంటి హామీలతో కూడిన మేనిఫెస్టోల తోనే 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ వాగ్దానం నేరవేరా చ్చరో చెప్పాలన్నారు. డ్వాక్రా గ్రూపు రుణాలు మాఫీ, రైతుల రుణమాఫీ, నిరుద్యో గులకు భృతి ఇస్తానన్నారు.అవి అమలు అయ్యాయా ? అన్నారు. చంద్రబాబు 30లక్షల మందికి పెన్షన్ ఇస్తే, జగన్ 60లక్షల మందికిపైగా పెన్షన్ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చంద్రబాబు మోసాలు గ్రహించాలన్నారు. మహానాడులో తివంగత తారక రత్న ఫోటో ఎక్కడన్నారు.లోకేష్ పాదయాత్రకు వచ్చి చనిపోతే కనీస గౌరవం ఇవ్వడా ? అని ప్రశ్నించారు.పోనీ ఎన్టీఆర్ కుమారుడు బాలకృష్ణ ఫోటో వేదిక మీద పెట్టారా? ఆయనను అమాయకుడిని చేసి చంద్రబాబు తన వెంట తిప్పించు కుంటు న్నారన్నారు. ఎన్టీఆర్ చైతన్యరథ సారధి నందమూరి హరికృష్ణను ఈ సభలో గుర్తుకు తెచ్చకున్నారా? అని ప్రశ్నించారు.ఎన్టీఆర్ వారసులను దూరంగా పెట్టి మహానాడు చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.తాను చెప్పడం కాదుగాని,వచ్చే ఎన్నికల్లో జనమే చంద్రబాబుకు బుద్ధి చెబుతారనా న్నరు.అస్సలు మహానాడు స్పందన ఎక్కడని ప్రశ్నించారు.టీడీపీ ఎప్పటికైనా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులే దిక్కు అన్నారు. ఎన్టీఆర్‌కు వారసుడిగా లోకేష్‌ను, చంద్రబాబులను జనం ఆమోదించరన్నారు.వేరే పార్టీల ఎన్నికల ప్రణాళికలు కాపీ కొట్టి తన పార్టీ ప్రణాళికని చెప్పు కుంటున్నాడన్నారు.తెలుగుదేశం పార్టీ ఇక రాష్ట్రంలో విపక్షంగా కుడా ఉండదన్నారు.

# దుర్గామల్లేశ్వర స్వామి వార్ల గిరిప్రదక్షిణ


సమావేశంలో మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్, ఈవో, పాలక మండలి సభ్యులు ఆలయ అధికారులు, అనధికారులు

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రధములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రధయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**- ఆలయ పాలక మండలి సమావేశం :** శ్రీ దుర్గామల్లేశ్వర వార్ల దేవస్థానం పాలక మండలి సోమవారం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించి పలు అంశాల్లో దాతలే దేవుళ్లనే అంశంలో వారిని గౌరవంగా ఆహ్వానించే పద్దతిలో భాగంగా కొండపైన రూ.15లక్షలతో ప్రోటోకాల్ ఆఫీస్ పక్కన డోనర్ ఆఫీసు సెల్ ఏర్పాటుకు ఆమోదం తెలియచేయడమైనది. అలాగే ఆలయానికి సంబంధించి పలు విభాగాలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది. కార్య క్రమంలోఆలయ పాలక మండలి చైర్మన్, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, బచ్చు మాధవీకృష్ణ, తొట్టడి వేదకుమారి, కొలుకులూరి రామసీత, అనుమోలు ఉదయలక్ష్మి, ఆలయ ఈఈ మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఒంగోలులో ముదురుతున్న ఫ్లెక్సీల రగడ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఒంగోలులో ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. నగరంలో వైసీపీ ఫ్లెక్సీలను జనసేన కార్యకర్తలు చింపేయగా జనసేన ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చంచివేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత దారి తీసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మధ్య వాగ్వాదం జరిగింది. జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రాజకీయ చర్చకు తావిచ్చాయి. వైసీపీ శ్రేణులు పేదలకి పెత్తనం దారులకి మధ్య జరిగే యుద్ధం అంటూ సీఎం జగన్ చిత్రంతో నగరంలో పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీటికి కౌంటర్గా జనసేన నేతలు రాక్షస పాలన అంతం.. ప్రజా పాలనకు ఆరంభం అంటూ ఫ్లెక్సీలు కట్టారు. ఫోటాపోటీ ఫ్లెక్సీలతో జిల్లాలో రోజురోజుకి రాజకీయ వేడి పెరుగుతోంది. ఒంగోలు నగరంలో కలెక్టర్ ఆఫీసు సమీపంలో, బైపాస్ కూడలిలో ఏర్పాటు చేసిన వైసీపీ జనసేన పార్టీల ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను జనసేన కార్యకర్తలు చించివేయగా జనసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించి వేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో జనసేన నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో జనసేన నాయకులు పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు.

# నాలుగేళ్లు నిండిన జగన్ జనరంజక పాలన

# ప్రజాసంక్షేమమే పరమావధిగా అయిదో సంవత్సరంలోకి: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త** నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన కొనసాగుతున్న సుపరిపాలన నేడు 2023 మే 30 మంగళవారం రోజున ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదున్నర కోట్ల ఏపీ ప్రజలు గతంలో అంటే 1953 అక్టోబర్ 31 మధ్యన (నాటి ఆంధ్ర రాష్ట్రంలో) గాని లేదా 1956 నవబంర్ 1-2014 జూన్ 1 మధ్యన (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) గాని కనిపించని ప్రభుత్వ జన సంక్షేమ పథకాలను, సర్వతోముఖ ప్రగతిని స్వయంగా చూశారని అన్నారు. పేద ప్రజలు, బలహీనవార్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అన్నివర్గాల ప్రజలు చేయిచేయి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్సీపీ సర్కారు 2019 మే 30 నుంచి నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004-2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కారు ఇలాంటి ప్రజాసంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేసింది 2014-2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనతో కుదేలైన ఏపీ ప్రజీనీకాన్ని ఆదుకోవడానికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే జగన్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. ప్రమాణస్వీకార వేదికపైనే వృద్ధాప్యపింఛన్లను పెంచుతూ ఫైలుపై సంతకం చేశారు. ఇలా మొదలైన పరిపాలనతో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు తన ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేశామని ఈనెల 23 సాయంత్రం ప్రియతమ ముఖ్యమంత్రి ట్విటర్ ద్వారా చేసిన ప్రకటన అక్షర సత్యం. మరోసారి తెలుగు ప్రజలకు సేవచేయడానికి ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 175 గెలుచుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్న జగన్ మాటలు వైఎస్సార్సీపీ ఆత్మవాశ్వాసాన్ని మాత్రమేగాక క్షేత్రస్థాయిలో పాలకపక్షానికి ప్రజల అనుకూల స్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఏ ప్రభుత్వమైనా ప్రజల్లో వ్యతిరేకతను, అసంతృప్తిని ఎదుర్కోంటుందని. అలాంటిది ఏపీలో 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాష్ట్ర సర్కారు పాలనపై జనామోదం నిరంతరం వ్యక్తమౌతూనే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపే అధికారంలోకి వచ్చాక జరిగిన పంచాయితీ, పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో, శాసనమండలికి జరిగిన అన్నిరకాల ఎన్నికల్లో జనం తమ పాలకపక్షానికి నీరాజనం పట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జయాపజయాలపై కన్నా అన్ని వృత్తులు, రంగాల్లో ఉన్న ప్రజల ఆయురారోగ్యాలకే ప్రాధాన్యం ఇస్తూ అమలుచేస్తున్న పథకాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలను నగదు బదిలీ ప్రక్రియ ద్వారా అమలు చేయడం వల్ల అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా పోయింది.

# తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో కొత్తదనం లేదు: సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఎటువంటి కొత్తదనం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.2014లో ఏ హామీలనైతే చేస్తానని, ప్రజలను నమ్మించి అధికారంలో వచ్చిన చంద్రబాబు ఇప్పుడు అవే వాగ్దానాలు చేస్తున్నారన్నారు.అయిదేళ్ళ తన పదవి కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబు ఇప్పుడు కొత్త నాయకుడి మాదిరిగా పాత కబుర్లు నూతనంగా చెబుతున్నారన్నారు.మహిళలకు,రైతులకు డ్వాక్రా రుణాల మాఫీలో విఫలమైన చంద్రబాబు తాను అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఏంచేసాడో చెప్పాలన్నారు.సోమవారం మీడియాతో మాట్లాడుతూ పేదలకు ఇంగ్లీష చదువు ఉండకూడదు,ఇళ్ళు ఇవ్వకూడదు,వారు ఆర్థికంగా నిలబడకూడదనే లక్ష్యంతో చంద్రబాబు గత నాలుగేళ్ళగా అనేక సంక్షేమ పథకాలకు న్యాయస్థానాల పరంగా ఎంత ఇబ్బంది కలిగించారో ప్రజలకు తెలుసునన్నారు.పేదలను ధనవంతులను చేస్తానంటూ బురిడి కబుర్లు చెబుతున్నాడనా న్నరు.అమరావతిలో పేదలుంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని వాదించిన చంద్రబాబు ఓట్లు కోసం ఇప్పుడు మాటలు మారుస్తున్నాడన్నారు.ఓట్ల బిచ్చగాడిలా పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన మొదటి సారి మేకప్ వేసుకున్న నటుడి మాదిరిగా ఉన్నాడన్నారు.చంద్రబాబు మహానాడు ప్రసంగానికి,మేనిఫెస్టో ప్రకటిస్తు ంటే కనీస స్పందన రాలేదన్నారు.ఆయన పార్టీ కార్యకర్తలే ఆయనను నమ్మడం లేదన్నారు.చంద్రబాబు మానిప్యులేటర్ అన్నారు.తమ ప్రభుత్వం అన్ని వాగ్దానాలను నేరవేర్చిందన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.సీపీఎస్,ఓపీఎస్‌కు మధ్యే మార్గ ం ఆలోచన చేస్తున్నామన్నారు. వారికి నచ్చవిధంగా పెన్షన్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. 2024లోను,2029లో ప్రజలు వాగ్దానాలు అమలు సంక్షేమం పట్ల అత్యంత గౌరవభావం ఉన్న సీఎం జగన్‌నే మళ్ళీ,మళ్ళీ గెలిపిస్తారన్నారు.తమ ప్రభుత్వం ఇప్పటికే యువతకు,మహిళలు, విద్యార్ధినిలకు,అణాగారిన వర్గ ల అభ్యుదయం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు.ప్రతి పథకాన్ని అత్యంత పారదర్శకంగా అవినీతికి తావులేకుండా అమలు చేసో ందన్నారు.



# టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను చించి చెత్తబుట్టలో వేసిన మంత్రి జోగిరమేష్




**విజయవాడ,మే29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి చించి చెత్తబుట్టలో వేసారు.సోమవారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీడీపీ ఎన్నికల ప్రణాళికపై జోగి రమేష్ మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో చంద్రబాబుపై మండిపడ్డారు. మేనిపెస్టో మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.ఆయన చరిత్రే నకిలీదన్నారు.ఆల్ కాఫీ బాబు,నకిలీ బాబుకు 2024లోను ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు.పొత్తులు లేకుండా ఎన్నికలు వెళ్ళలేని పిరికితనం చంద్రబాబులో ఉందన్నారు.డర్టీబాబు,టిష్యూ మేనిఫోసోంటంట అంటూ ఆవేశపడ్డారు.ఆ ఉద్వేగంలోనే ఆయన టీడీపీ మేనిఫెస్టో ముక్కలు,ముక్కలు చించేసి డెస్ట్‌బిన్ వేసారు.టీడీపీ 2014 ఎన్నికల వాగ్దానాలు చేసి గాలికొదేలాసాడు,వాటిలో 10 వాగ్దానాలను నేరవేర్చలేదన్నారు.14 ఏళ్ళు అధికారంలో ఉండి చంద్రబాబు చేయలేని అభివృద్దిని కేవలం నాలుగేళ్ళలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేసి చూపించారు. వచ్చే ఎన్నికల్లోను సింగిల్‌గానే పోటీ చేస్తాం,పొత్తులు లేకుండా చంద్రబాబు ఎన్నికలకు వెళ్ళగలరా అని ప్రశ్నించారు.పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే,ఇళ్ళ స్థలాలు ఇస్తుంటే,నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే ,వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే తట్టుకోలేని చంద్రబాబు. కోర్టు ద్వారా వాటిని అడ్డుకోవాలని ప్రయత్నించి భంగపడిన చంద్రబాబు.ఇప్పుడు పేదరిక ం గురించి మాట్లాడటం చోద్యంగా ఉందన్నారు.పేదరికం నిర్మూలించే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉందన్నారు.పేదలకు మనిషి జగన్ అన్నారు.చంద్రబాబు అబద్దాలు,పేదలను,బీసీలను మోసం చేసే పనులు మానుకొకుంటే ఆయన కరకట్ట మీద ఇంటి వెళ్ళి నిలదీస్తానన్నారు.

# మార్గదర్శి ఆస్తులు రూ.792కోట్లు అటాచ్ చేసిన ఎపి సిఐడి

**విజయవాడ, మే29, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ మార్గదర్శి సంస్థపై దూకుడు పెంచింది.ఈ సంస్థకు చెందిన రూ.793 కోట్లు విలువైన ఆస్తులరు అటాస్ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ఏపీ సీఐడీ వెల్లడించింది.భారీగా నగదు, బ్యాంకు ఖాతాల్లో నిధులు, మ్యూచువల్‌ఫండ్‌లో డిపాజిట్లును అటాచ్ చేసింది.మార్గదర్శిలో నిధుల మళ్ళింపు, చట్ట వ్యతిరేకత స్కీమ్‌ల నిర్వహణ, చందా దారుల నిధలు చెల్లించకపోవడబ వంటి అక్రమాలను గుర్తించినట్లు సీఐడీ ప్రకటించిది. మార్గదర్శిల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్. ఫోర్‌మెన్.అడిటర్లు కుట్రతో నేరానికి పాల్పడినట్లు పేర్కోంది. మార్గదర్శి చిట్స్ ద్వార సేకరించిన డబ్బును హైదారాబాద్ కార్పోరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచ్యువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వెల్లడించింది.

# రాష్ట్రంలో ఆదాయంలేని రైల్వే స్టేషన్ల మూసివేత

**గుంతకల్లు రైల్వే, మే 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సంఖ్య తగినంతగా లేక పోవడంతోపాటు ఆదాయం లేనందున ఆయా రైల్వే స్టేషన్లను మూసివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-గూడూరు సెక్షన్‌లో కొలనుకొండ, విజయవాడ-దువ్వాడ రైల్వే స్టేషన్‌లో, విరవల్లి, ఉంగుటూరు, బ్రహ్మగూడెం, బాలభద్రాపురం, తిమ్మాపురం, అలాగే విజయవాడ-నర్సాపూర్ సెక్షన్‌లో చింతపర్రు రైల్వేస్టేషన్లను మూసివేస్తున్నా మన్నారు.

# జగనన్నతో చెబుదాంలో సమస్యలను సత్వరం పరిష్కరించాలి!

## ప్రతి సమస్య సొంత సమస్యగా చూడాలి ఎంపిడిఓలు, తహాశీల్దార్ల టెలికాన్ఫరెన్సులో ఆర్‌డిఓ




**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నతో చెబుదాంలో ప్రజలు విన్నవించే సమస్య పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని,మళ్ళీ మళ్ళీ చెప్పించుకోకూడదని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కె.యస్, రామారావు అన్నారు. సోమవారం ఆయన శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. ప్రతి పంచాయతీ,సచివాలయ పరిధిలోని ఉద్యోగులు ప్రజలు అందించే సమస్యలపై సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని ఎంపిడిఓల పనితీరు శ్రీకాళహస్తి మున్సిపల్ పనితీరు ఆశాజనకంగా లేదని ఆర్‌డిఓ రామారావు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తొట్టంబేడు మండల ఎంపిడిఓ మాటలు కాకుండా చేతల్లో పరిష్కారాలు చూపాలన్నారు. మళ్ళీ మళ్ళీ తమ వద్ద చెప్పించుకోకూడదన్నారు. అలాగే రేణిగుంట తహాశీల్దార్ తమ మండల పరిధిలో ఉన్నత స్థాయి టీం పరిశీలనకు వచ్చినపుడు తమకు సమాచారం అందించాలని ఆర్‌డిఓను కోరారు. దానికి స్పందించిన ఆర్‌డిఓ మాట్లాడుతూ సమస్యలను ప్రజలు విన్నవించినపుడు క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తే తాము ఉన్నత స్థాయి కమిటిని ఎందుకు వంవ్పుతామని ప్రశ్నించారు. అయితే కమిటి వచ్చినప్పుడు రాబోవు రోజుల్లో ఆయా మండల తహాశీల్దార్లకు, ఎంపిడిఓలకు సమాచారం అందిస్తామని వివరించారు. ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రజలు విన్నవించే సమస్యపై పరిశీలన, పరిష్కారం ఉండాలన్నారు. ప్రజల ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కారానికే ముఖ్యమంత్రి విన్నూత్నంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాల్ని రూపొందించారన్నారు .ఇందులో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ప్రజలు వివరించినపుడు మీ పరిధిలో పరిష్కారం కానపుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భూ సమస్యలు అత్యధికంగా ఉన్నా యని వాటి పరి ష్కా రానికి అవసర మైతే సర్వే య ర్లను పంపు తామన్నారు. ప్రతి మండలంలో భూసమస్యల పరిష్కారానికి సర్వేయర్లు చొరవ చూపాలన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముఖ్యంగా హౌసింగ్ సమస్య చోటు చేసుకుందన్నారు. తొట్టంబేడు,శ్రీకాళహస్తి మున్సిపాలిటిల్లో హౌసింగ్ అమలు నత్తనడక నడుస్తుందని ఆర్‌డిఓ టెలికాన్ఫరెన్సులో అసంతృప్తి వ్యక్తం చేసారు. గృహనిర్మాణానికి చిన్న చిన్న సమస్యలు సిమెంటు, ఇసుక, కమ్మిలాంటి సమస్యలున్నా యని వాటిని పరిష్కరించుటకు స్థానిక అధికారులు కృషి చేయాలని ఆర్‌డిఓ సూచించారు.మళ్ళీ మళ్ళీ తన వద్ద చెప్పించుకునే పరిస్థితి కల్పించవద్దన్నారు. 'జగనన్నకు చెబుదాం'కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించబడకపోతే ఆయా ప్రాంతాల్లో సిబ్బంది ఇబ్బంది పడతారని సునిశితంగా హెచ్చరించారు.ఇక ఆయా మండలాల్లో జర్నలిస్టుల సమస్యల్లో ముఖ్యమైనది 'ఇంటినివేశన స్థలాలు' కాబట్టి ఆయా మండలాల్లో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ఇంటి నివేశన స్థల పట్టాలతో పాటు గృహనిర్మాణాల్లో కూడా పొందుపరచాలని మండల రెవెన్యూ అదికారులకు ఆదేశించారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో టీచింగ్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ

**విజయవాడ,మే29, ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖ పరిధిలోని సమగ్రశిక్షా సొసైటీ నిర్వహించే రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన మొత్తం 1358 మంది టీచింగ్ సిబ్బందిని ఈ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది.ఆ మేరకు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 30 నుంచి జూన్ 4వ తేది ఇంచుమించు అర్ధరాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటారు.కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 92 ప్రిన్సిపాల్ పోస్టులు, 846 పోస్టు గ్రాడ్యుయేట్ టీచరు పోస్టులు 374 సీఆర్టీ పోస్టు 46 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఆయా ఉద్యోగాలను అనుసరించి డిగ్రీ,పీజీ,బీఈడీ,బీపీఈడీ కనీస ఉత్తీర్ణను అభ్యర్ధులు కలిగి ఉండాలి.18 నుంచి 42 ఏళ్ళ వరకు వయోపరిమితి ఉంటుంది.ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అయిదేళ్ళు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడేళ్ళు, దివ్యాంగులకు 10 ఏళ్ళు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ప్రిన్సిపాల్స్‌కు రూ.34,139లు, సీఆర్టీలకు రూ.26,759లు,పీజీటీలకు రూ.26,759,పీఈటీలకు రూ.26,759 చొప్పున నెల వారి గౌరవ వేతనాన్ని అందిస్తారు.దరఖాస్తు రుసుము రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# కావలి పంచాయతీరాజ్ కార్యాలయంపై ఎసిబి దాడులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

**కావలి(నెల్లూరు), మే 29 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై ఏసిబి అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్‌కుమార్ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. కావలిలో ఏసిబి దాడులు అన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో ఒక్కసారిగా అవినీతి అధికారులు ఉలిక్కిపడ్డారు.కొన్ని కార్యాలయాలలో పనిచేస్తున్న పలువురు అధికారులు పరారయ్యారన్న ప్రచారం జోరుగా సాగింది. కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై జరిగిన ఆకస్మిక దాడుల వివరాల్ని ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్ తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంకు చెందిన కాంట్రాక్టర్ మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు ఏసిబి అధికారులు వలపన్ని లంచం తీసుకుంటుండగా కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్ పట్టు బడ్డాడు. గుడ్లూరు మండలంలో 40 లక్షలతో గ్రామ సచివాలయం, 21 లక్ష 40 వేల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, 17 లక్షల పైచిలుకు వ్యయంతో వైఎస్ ఆర్ విలేజి క్లినిక్ నిర్మాణాలు కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. బిల్లుల కోసం కాంట్రాక్టర్ మాధవరెడ్డి కార్యాలయ అధికారుల చుట్టు తిరుగుతున్నాడు. నెల్లూరుకు చెందిన సి.హెచ్.మనోజ్‌కుమార్ పది నెలల క్రితమే ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడంలో పై అధికారులు ముడుపులు ఇస్తేనే చెల్లింపులు చేయమన్నారో తెలియదు కానీ 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఈ ఉద్యోగి మనోజ్‌కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. దీంతో ఈ కార్యాలయంలోని ఉద్యోగులు ఒక్కసారిగా భీతిల్లిపోయారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్‌తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు రమేష్‌బాబు, కిరణ్, వేణు, జి.ఎల్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఏసిబి అధికారులు అక్కడికక్కడే విచారణ చేపట్టారు.ఈ లంచం ఎవరు తీసుకోమంటే తీసుకున్నావు అన్న వివరాల్ని సేకరించడంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులను విలేకర్లు మాట్లాడారు. కావలి పట్టణంలోని పలు కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు యథేచ్ఛగా లంచాలు తీసుకుంటుంటే కనపడలేదా, పట్టిస్తేనే పట్టుకుంటారా అన్న ప్రశ్నలకు ఏసిబి అధికారులు సమాధానం దాట వేశారు.



# ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను తుంగలో తొక్కిన మోడీ!

## వివేకా హత్య కేసులో జగన్ పాత్ర తేలిపోయింది - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 29 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను మోడీ తుంగలో తొక్కారనడానికి నిదర్శనమే నిన్నటి రోజున పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ మండిపడ్డారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం సిగ్గుచేటన్నారు.బిజెపి నేతలు మూఢ విశ్వాసాలను ప్రగాఢంగా నమ్ముతారు కాబట్టే రాష్ట్రపతి ముర్ముకు ఐదవతనం లేని కారణంగా ఆహ్వానించి ఉండరని అనుమానం వ్యక్తంచేశారు.పార్లమెంట్ సభ్యులందరూ కలిసి ఎన్నుకున్న దేశ అధ్యక్షురాలిని పిలవకపోవడం దారుణమని,దీనిపై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆదేశిక సూత్రాలను,రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తున్న మోడీకి కర్ణాటక తరహాలో బుద్ధి చెప్పే రోజులు త్వరలో ఉన్నాయన్నారు.ఆదివాసీ మహిళ అయిన ఒక రాష్ట్రపతిని మోడీ అవమానించారని,దీనిని 22 రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయని అన్నారు.సిబిఐ,న్యాయస్థానాల పరువు దిగజార్చే విధంగా మోడీ పదవులు అంటగడుతున్నారని,దీనికి ఉదాహరణ బిజెపికి అనుకూలంగా ఉన్న కర్ణాటక డిజిపికి సిబిఐ డైరెక్టర్ పదవి ఇవ్వడమేనని దుయ్యబట్టారు.దేశంలోని బిజెపి శక్తులను ఏకంచేసి మోడీని గద్దె దింపడమే




అక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తామని,జూలైలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సిగ్గు విడిచి మోడీ కాళ్ల ముందు మోకరిల్లుతున్నాడని ఛీత్కరించారు.తనపై ఉన్న సిబిఐ కేసులు,కోర్టు గొడవల పరిష్కారం కోసమే జగన్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని అన్నారు.వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో ఆయన మరణ వార్త బాహ్య ప్రపంచానికి తెలియకముందే జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని సిబిఐ కోర్టుకు నివేదిక సమర్పించిందని, దీంతో జగన్ పాత్ర తేలిపోయిందని పేర్కొన్నారు.తక్షణం జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా,తన సిఎం పదవికి రాజీనామా చేసి సిబిఐ విఆచరణకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు.

# పండుగలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, అధికారులు

## అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**సంగారెడ్డి బ్యూరో, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవతరణ దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు అట్టహాసంగా నిర్వహించతలపెట్టిన రాష్ట్రఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరిం చుకుని సోమవారం సచివాలయం నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లు సన్నద్ధత గురించి జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి శాఖల వారీగా ఫ్లెక్సీలు, కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవాల మొదటి రోజు జూన్ 2న మొదటగా అమరవీరుల స్తూపాల వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించాలని, ఉదయం 9 గంటలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సిఎస్‌కు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి రమణకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ నగేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ సాకారం కాని తెలంగాణ స్వప్నం

## కెసిఆర్ పాలనలో రాష్ట్రం నలిగిపోయింది

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చిన స్వప్నం ఇంకా సాకారం కాలేదని, కెసిఆర్ పాలనలో తెలంగాణ నలిగిపోయిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, సంగిశెట్టి జగదీష్, సమీరుల్లాలతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమాల నిర్వహణ కోసం కమిటీలు వేస్తామన్నారు. జూన్ 2న తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని టిపిసిసి నిర్ణయం తీసుకుందన్నారు. అమరవీరుల స్థూపం నుంచి గాంధీభవన్ వరకు భారీ ర్యాలీని చేపడుతున్నామన్నారు. తెలంగాణ ఎవరివల్ల వచ్చిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. తెలంగాణ ఎలా మోసపోయిందో ప్రజలకు వివరించేలా కాంగ్రెస్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ కోసం కష్టపడ్డ ఎంపిలకు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు జూన్ 2 గాంధీభవన్‌లో సన్మానం చేపడుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబానికి తప్ప ఉద్యమాకరులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలు ఇంకా సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన వాళ్లు కెసిఆర్ కేబినెట్‌లో ఉన్నాన్నారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతు న్నాయన్నారు. ఆచరణ సాధ్యం కాని హామిలు ఇచ్చి కెసిఆర్ ప్రజలందరికి మోసం చేశాడనన్నారు. కెసిఆర్‌కి ఓటేస్తే తెలంగాణ భూములు ఆక్రమించుకున్నారన్నారు. డికె శివకుమార్, షర్మిల కలవడం మంచి పరిణామం అని, సెక్యులర్ పార్టీలు ఎవరైనా కాంగ్రెస్ నేతలను కలవవచ్చునని ఆయన అన్నారు.



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

## ప్రశాంతంగా ప్రారంభమైన పిజి ఇసెట్-2023 పరీక్షలు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలు జూన్ 1 వ తేది వరకు జరగనున్నాయి. మొదటి రోజు జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 6054 మందికి గానూ 5820 మంది(96.13శాతం) హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కు 4597 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4046 మంది(88.01శాతం) హాజరైనట్టు పీజీఈసెట్-2023 కన్వీనర్ డాక్టర్ బి రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగనున్నాయి.

## ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద దొంగల ముఠాపై పోలీసుల కాల్పులు

**నిజామాబాద్, మే 29, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద పోలీసులు దొంగల ముఠా నుంచి రక్షణ కోసం కాల్పులు జరపడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. కొంతసేపటి వరకు ఏమి జరిగిందో అర్థం కాక ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వారు ఆందోళనకు గురయ్యారు. దొంగల ముఠా పయనిస్తున్న కారుతో పోలీసు వాహనాన్ని ఢీకొని వెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంతరాష్ట్ర ముఠాను పట్టుకోవడానికి కాపుకాచి ఉన్న పోలీసులపైకి ముఠా పయనిస్తున్న కారు దూసుకురావడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్ వైర్లను దొంగల ముఠా చోరీకి పాల్పడింది. అంతర్జాతీయ స్థాయి ముఠా ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి పుటేజీలను పరిశీలించారు. ఈ క్రమంలో ఈ దొంగల ముఠా ఇందల్వాయి మీదుగా వెళుతున్నట్లు స్పష్టమైన సమాచారం వారికి లభించింది. దీనితో వెంటనే ఇందల్వాయి, దర్పల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు, ఇందల్వాయి ఎస్ఐ నరేష్, దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డిలు తమ సిబ్బందితో ఇందల్వాయి టోల్‌గేటు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో దొంలముఠా అక్కడకి చేరుకుంది. పోలీసులు తనిఖీలు చేస్తున్న విషయాన్ని గ్రహించి అక్కడి నుంచి పారిపోయే యత్నం చేశారు. ఈ సమయంలో వారిని పట్టుకోవడానికి ముందుకు వచ్చిన దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి వాహనాన్ని ఢీకొన్నారు. అనంతరం ఎస్ఐని సైతం వాహనంతో ఢీకొట్టడానికి ప్రయత్నించడంతో ఆత్మరక్షణ కోసం గాలిలో కాల్పులు జరిపారు. దొంగలు తప్పించుకుని అతివేగంతో అక్కడి నుంచి పారిపోయారు. అంతరాష్ట్ర ముఠాపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సమాచార కమిషన్‌ను పునరుద్ధరించి..

# చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లను తక్షణమే నియమించాలి

### సిఎస్ శాంతికుమారిని కోరిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను వెంటనే పునరు ద్ధరించాలని, ఏళ్ల తరబడి ఖాళీగా వున్న చీఫ్ కమిషనర్, కమిషనర్ల పోస్టులను అర్హులైన వారితో వెంటనే భర్తీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేర కు సంస్థ కార్యదర్శి ఎం.పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి సోమవారం లేఖ రాశారు. పాలనలో పారదర్శకత కోసం 2005లో కేంద్ర ప్రభుత్వం సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాలలో ఇది అమలయ్యేలా ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలలో ఒక చీఫ్ కమిషనర్, పది మందికి తగ్గకుండా కమిషనర్లను ప్రభుత్వాలు నియమించాయని ఆయన తెలిపారు. తెలంగాణ వరకు వస్తే రెండేళ్ల క్రితం చీఫ్ కమిషనర్ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవరినీ నియమించలేదని, ఇదే సమయంలో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మిగతా ఐదుగురు కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో సమాచార కమిషన్ కార్యాలయం పూర్తిగా మూతపడిందని పద్మనాభ రెడ్డి తెలిపారు.

దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గత ఏడాది డిసెంబర్ నెలలోనే సర్కారుకు లేఖ రాసి సమాచార కమిషన్ పూర్తిగా మూతపడకుండా చూడాలని కోరడం జరిగిందని, అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన వెల్లడించారు.

2023 ఫిబ్రవరి నాటికి కమిషన్ వద్ద 9244 అప్పీళ్లు పెండింగ్‌లు వున్నాయని, దీంతో పాటు ప్రతీనెల 650 అప్పీళ్లు సమాచార కమిషన్‌కు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇదే సమయంలో సర్కారు జారీచేస్తున్న ముఖ్యమైన జిఓలు వెబ్‌సైట్‌లో వుంచడం లేదని, దీంతో ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు తెలియడం లేదని, దీనివల్ల పారదర్శకత లోపించి ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ సమాచార కమిషన్ వుండివుంటే ప్రభుత్వ విభాగాల్లో అవినీతి, బంధుప్రీతి కొంతరకైనా తగ్గే వీలుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సర్కారీ విభాగాల్లో జరుగుతున్న విచ్చలవిడి అవినీతి, బంధుప్రీతితో పాటు జవాబుదారితనం లేకపోవడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార కమిషన్‌ను వెంటనే పునరుద్దరించాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. దీనిపై వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని ఆయన కోరారు.

# జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత



జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశ ఏర్పాట్లపై డిజిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డిజిపి అభిలాష్ బిస్త్. చిత్రంలో శాంతిభద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి తదితరులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** జూన్ నాలుగు, ఐదు, ఆరవ తేదీల్లో శివార్లలోని హెచ్ఐసిసిలో జరగనున్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భద్రతా ఏర్పాట్లపై పోలీసు సహా ఇతర సర్కారీ విభాగాల అధికారులు సోమవారం భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీకి పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్ అధ్యక్షత వహించారు. ఇందులో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి సహా పాస్ పోర్టు, సహస్ర సీమా దళ, ఐబి, కస్టమ్స్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిలాష్ బి స్త్ మాట్లాడుతూ కేంద్రంతో పాటు రాష్ట్ర సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత కల్పించనున్నట్లు తెలి పారు. ఇందుకోసం హెచ్ఐసిసిలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంగా ముందుకు సాగాలని ఆమె కోరారు.

## బంగారం షాప్‌లో చోరీ కేసు నలుగురి అరెస్టు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 29, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పాట్ మార్కెట్ బంగారం దుకాణంలో జరిగిన దోపిడీ ఘటనలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇన్‌కమ్‌టాక్స్ అధికారుల ముసుగులో దొంగతనానికి పాల్పడిన నిందితులు జాకీర్, రహీం, ప్రవీణ్, అక్షయ్‌లను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మార్కెట్ పోలీసులు అరెస్టుచేసి విచారిస్తున్నట్లు తెలిసింది. నిందితులంతా మహారాష్ట్రకు చెందిన వారని పోలీసులు తెలిపారు. వారికోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇంటిదొంగల సహకారంతోనే చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. దుకాణాల యజమానులు, అందులో పనిచేస్తున్న సిబ్బంది ఫోన్ కాల్స్ డాటాను సేకరిస్తున్నట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన నలుగురి నింది తులను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 అడ్మిట్‌కార్డులు విడుదల

### జూన్ 4న రెండు సెషన్లలో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన (జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023కి సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో పొందుపర్చినట్టు ఐఐటీ గువాహటి ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఐఐటీ గువాహటి అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 1.90 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇందులో 1.46 లక్షల మంది బాలురు ఉండగా.. 44వలే మంది బాలికలున్నారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్షను జూన్ 4న ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులకు పరీక్ష నిర్వహించిన అనంతరం జూన్ 9న అభ్యర్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. అలాగే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ కీని 11న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. జూన్ 18న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను రూపొం దించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యా ర్థులు ఉండే అవకాశం ఉంటుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికెతో వైఎస్ షర్మిల రెండోసారి భేటీ



**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** కర్ణాటక ఉపముఖ్య మంత్రి డికె శివకుమార్‌తో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. సోమవారం ఉదయం బెంగుళూరు శివకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి ఎంతో కష్టపడ్డారని, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని షర్మిల డికెను అభినం దించారు. మహానేత వైఎస్సార్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా డికె గుర్తుచేసుకున్నారు. ఇటీవల డికె శివకుమార్ జన్మదినం సందర్భంగా షర్మిల కలిసి శుభాకాంక్షలు తెలిపింది. షర్మిల కాంగ్రెస్‌కు వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతున్న నేపథ్యంలో డికెతో తరుచుగా భేటి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా డికె ద్వారానే షర్మిల కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారంటూ వార్తలు గుప్పుమంటున్నాయి.

# రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా?

## ● కేంద్రం తీరుపై మంత్రి కెటిఆర్ ధ్వజం

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** కేంద్రం రెజ్లర్ల విషయంలో వ్యవహారిస్తున్న తీరుపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లను అరెస్టు చేయడంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. రెజ్లర్లకు మంత్రి మద్దతు ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. రెజ్లర్ల తీరుపై ఢిల్లీ పోలీసులు తీరును తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ వేదికపై దేశ ఖ్యాతిని చాటిన రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు పట్ల ఈ విధంగా ఎందుకు ప్రవర్తించాల్సి వచ్చిందో కేంద్ర మంత్రులు ఎవరైనా వివరణ ఇవ్వగలరా? అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు దేశ ప్రజలకు మద్దతుగా నిలవాలని, వారికి మనందరం గౌరవం ఇవ్వాలంటూ ట్విట్టర్ వేదికగా కోరారు.

### మహిళా రెజ్లర్లపై దాడి అమానుషం: సిపిఐ నేత కూనంనేని

తెలంగాణ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆదివారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై పోలీసులు దాడి చేయడం అమానుషమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అక్రంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ రాజధానిలోని జంతర్‌మంతర్ దగ్గర దేశానికి ఎన్నో పతకాలు సాధించి కీర్తి సంపాదించి పెట్టిన మహిళా రెజ్లర్లపై రెజ్లర్ల శిక్షణా విభాగానికి చీఫ్‌గా వ్యవహారిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైగింక వేధింపులకు పాల్పడుతున్నారని.. గత 35 రోజులుగా రెజ్లర్లు తమ నిరసన తెలుపుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎంపీని అరెస్టు చేయకపోవడం మహిళల పట్ల బీజేపీకి ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. నూతన పార్లమెంటు ప్రారంభోత్సవం జరుపుకుంటూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై అరాచక పద్ధతుల్లో దాడి చేయడం అమానుషమన్నారు. బేటీ బచావో.. బేటీ పడావో అంటూనే మహిళలను భక్షిస్తున్నారని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు క్షమాపణ చెప్పాలని.. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు.

## టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని ప్రకటించారు. కమిటీకి చైర్మన్‌గా టిపిసిసి సీనియర్ వైస్ ప్రసిడెంట్ నిరంజన్, కన్వీనర్‌లుగా రాజేష్‌కుమార్, సభ్యులుగా రామచంద్రారెడ్డి, నరేంద్ర తస్నీర్, మహ్మద్ వాజీద్‌హుస్సేన్, రామకృష్ణలు ఉన్నారు.

## నాకే రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు!

### పొంగులేటి, జూపల్లిపై బిజెపి ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బిజెపిలో చేరే అంశంపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలన సందర్భంగా కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి, జూపల్లిలు బిజెపిలో చేరడం కష్టమే అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉందని, బిజెపి బలంగా లేదు. పొంగులేటి, జూపల్లితో రోజు మాట్లాడుతున్నానని అయితే వారు నాకు రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు. ఇప్పటి వరకు వారు కాంగ్రెస్ పార్టీలో చేరకుండా మాత్రమే ఆపగలిగాను అన్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఇప్పటికీ కమ్యునిస్టు ఐడియాజీ ఉన్న జిల్లా ఖమ్మం అన్నారు. దేశానికి కమ్యునిస్టు సిద్దాంతం నేర్పిన గడ్డ తెలంగాణ అన్నారు. ఖమ్మంలో వామపక్షాలు, టిడిపి సహా అన్ని పార్టీలు ఉన్నాయన్నారు. ప్రియాంకగాంధీని అప్పట్లో పొంగులేటి కలిసారని, అంతకుముందే తాను ఖమ్మం వెళ్లి పొంగులేటితో చర్చించినట్లు తెలిపారు. కానీ వారు రివర్స్‌లో మాట్లా డుతున్నారన్నారు.



ఐక్యతను చాటుతున్న మాల సంఘాల నేతలు. చిత్రంలో జి.చెన్నయ్య తదితరులు

## 'మాలల భవన్'ను నిర్మించాలి

### 5 ఎకరాల భూమి కేటాయించాలి: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సబ్బండ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 'మాలల భవన్' నిర్మించకపోవడం అన్యాయమని నూతనంగా ఎన్నికైన మాలల జెఎసి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మాలల భవన్‌కు 5 ఎకరాల భూమిని, నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎసి గార్డ్స్‌లోని వేటూరి టవర్స్‌లో మాల సంఘాల నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ 125 అడుగుల ఎత్తుగల రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిష్టించడం, తెలంగాణ రాష్ట్ర సచివాలయంకు అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, దళితుల సంక్షేమం కోసం 'దళిత బందు' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎంకు కృతజ్ఞుతలు తెలిపారు. అనంతరం మాల సంఘాల జి.చెన్నయ్యను మాలల జెఎసి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. వర్కింగ్ ఛైర్మన్‌లుగా బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, మట్టుపల్లి సుబ్బారాయుడు, గద్ద శ్రీనివాస్, గోపాజు రమేష్, కావలి అనంతరాములు, పుణ్య భానుప్రకాష్, మంచాల లింగస్వామి, పేరోజి మహేశ్వర్‌ను ఎన్నుకున్నారు. తనను జెఎసి ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు మాల సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అమరవీరులను కించపరిచేలా ఆర్థికమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడిన మాటలు అమరవీరులను కించపరిచేలా ఉన్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుల నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలగాణ ఏర్పాటుకు మూలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున 20 రోజులు పాటు ఆవిర్భావ వేడుకలు జరుపుతున్నట్లు వెల్లడించారు. బిఆర్ పార్టీ కెసిఆర్ పాలనలో ఏ విధంగా ఫెయిల్ అయిందో ప్రజలకు వివరిస్తామన్నారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద వేలాది మందితో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే వాటి గురించి ప్రజలల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇప్పటికే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు తెలిపారు. చరిత్ర అనేది బయటకు రాకుండా కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందనేది ప్రజలకు తప్పుగా తెలుపుతున్నారన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో ప్రజలను ఎలా మోసం చేసేశాడనేది ఈ 20 రోజుల్లో తీసుకుని వెళ్తామన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ నాయకుల వితండ వాదలు వాదనలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాధికారంతోనే సామాజిక అభివృద్ధి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 29, ప్రభాతవార్త:** దళిత, గిరిజన, వెనుకబడిన అన్ని కులాలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారం సాధించాలని, రాజ్యాధికారంతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ అన్నారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో దళితబందు కొరకు ఎస్సీ 57 ఉపకులాల లొల్లి పేరుతో తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి బిఎస్పీ నేత ఆర్.ఎస్.ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.

వారు మాట్లాడుతూ జనాభాలో పదిశాతం ఉన్నవాళ్లు పాలిస్తూ ఉంటే తొంభై శాతం ఉన్న బహుజనులు అణచివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం అడగాల్సింది దళితబంధు కాదని, రాజ్యాధికారం కోసం పోరా డాలని, ఉపకులాల నుండి కూడా ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాజ్యాధికా రమే అంతిమలక్ష్యం అన్న అంబేద్కర్ స్ఫూర్తితో ఓటును అమ్ముకోకుండా, మనకు కిరీటంపెట్టే వారికే మన ఓటు వేసుకుని రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు.

ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ టంటం జహంగీర్, ప్రధాన కార్యదర్శి బాణాల మంగేష్ మాట్లాడుతూ దళిత బందు ప్రతి నియోజకవర్గంలో 25 శాతం ఉపకులాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, ఎస్సీ కమీషన్ ఛైర్మన్ ఉపకులాలకు ఇవ్వాలని, గవర్నర్ కోటా కింద ఉన్న ఎంఎల్‌సీ పదవులు ఉపకులాలకు ఇవ్వాలని, 57 ఉపకులాలకు ఐదు ఎకరాలలో భవనం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## తెలంగాణలో ఏం ఒరగబెట్టారని దశాబ్ది ఉత్సవాలు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మే 29, ప్రభాతవార్త:** దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతితో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం జరిపించకుండా ప్రధాని నరేంద్రమోడీ తన ఆధిపత్యాన్ని చెలాయించారని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. దేశంలోని ప్రజాప్రతినిధులను ముచ్చెమటలు పట్టేలా చేస్తున్న మోడీ తన పక్షం కోసమే పాకులాడుతూ తన పార్లమెంట్ సభ్యులను వెనకేసురావడంపై విరుచుకుపడ్డారు. దేశంలో ప్రధాని వ్యవహారం ఇలా ఉంటే ఇక్కడ తెలంగాణలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఏం ఒరగబెట్టాడని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని వృదా చేస్తున్న వైనాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో హామీలను నెరవేర్చు తున్నట్లుగా ప్రకటించాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. జూన్ నాలుగున ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షమంది సమీకరణతో భారీ బహిరంగసభను నిర్వహించనున్నట్లు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గడిపె మల్లేష్, జాగీరు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్‌బ్యాగ్ ఇలా ధరిస్తే ముప్పేనట !



గడప దాటుతున్నామంటే మన వెంట ఓ హ్యాండ్ బ్యాగ్ ఉండాల్సిందే. మేకప్ సామగ్రి దగ్గర్నుంచి వ్యాలెట్, ఫోన్, ఛార్జర్, పవర్ బ్యాంక్, హెడ్ ఫోన్స్, పుస్తకాల వరకు అన్నీ అందులో నింపేసి దాన్నో చిన్న సైజు లగేజ్ బ్యాగ్‌లా మార్చేస్తాం. ఇలా బరువైన హ్యాండ్ బ్యాగ్‌ను భుజానికి వేసుకొని ఎంత దూరమైనా ప్రయాణిం చేస్తాం. ఈ క్రమంలో కొంతమంది బ్యాగ్ లూప్‌ను చిన్నగా ఉండేలా ఎడ్జస్ట్ చేసుకుంటే.. మరికొంతమంది స్లింగ్ మాదిరిగా పొడవుగా ఉండేలా జాగ్రత్తపడతారు. ఏదేమైనా.. హ్యాండ్‌బ్యాగ్‌ను ఎక్కువ సమయం పాటు ఒకే వైపు భుజానికి తగిలించుకోవ డం వల్ల శరీరం భంగిమలో పలు సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. దాంతో పాటు మరికొన్ని ఆరోగ్య సమస్యలూఏ తప్పవంటున్నారు. ఇంతకీ ఏంటవి? అలా జరగకూడదంటే హ్యాండ్‌బ్యాగ్‌ను ధరించే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? తెలుసుకుందాం...

**ఎలాంటి సమస్యలొస్తాయ్....** అవసరం ఉన్నా లేకపోయినా.. ముందు జాగ్రత్తగా మనం నిత్యం ఉపయోగించే వస్తువులన్నీ హ్యాండ్‌బ్యాగ్‌లో నింపేస్తుంటారు చాలామంది. దీంతో బ్యాగు బరువు తడిసి మోపెడవుతుంది. ఇక ఇది జారిపోకూడదని బ్యాగ్ లూప్ తగ్గించేసి భుజానికి దగ్గరగా ఉండే ఆ ఎడ్జస్ట్ చేసుకుంటారు. మరికొందరు. పొడవుగా వేలాడదీసుకుంటారు. అయితే హ్యాండ్‌బ్యాగ్ ఎలా.

**ధరించినా..** జారిపోకూడదన్న ఉద్దేశంతో మనకు తెలియకుండానే ఆ భుజం కాస్త పైకి లేచినట్లుగా మరో భుజం కిందికి వంచినట్లుగా ఆటోమేటిక్‌గా మన శరీర భంగిమ మారిపోతుంది. దీంతో ముందు నుంచి చూస్తే రెండు భుజాలు సమానంగా కాకుండా కాస్త ఏటవాలుగా కనిపిస్తుంటాయి. ఇలా రోజూఏ ధరించడం వల్ల కొన్నాళ్లకు బ్యాగ్ వేసుకోకపోయినా రెండు భుజాలు సమానంగా ఉంచలేం. దీంతో శరీర భంగిమలో తేడాలొస్తాయి. అంతేకాదు ఇలాంటి అసమాన శరీర భంగిమల వల్ల మెడనొప్పి, భుజాల్లో నొప్పి, వెన్ను నొప్పి, నడుం నొప్పి.. వంటి ఆరోగ్య సమస్యలు వేధించే ప్రమాదం ఉందంటున్నా నిపుణులు.



**ఇలా ధరిస్తే మంచిది?** శరీర భంగిమలో తేడాలు, తద్వారా వచ్చే ఆరోగ్య సమస్యల్ని నివారించాలంటే హ్యాండ్‌బ్యాగ్ వేసుకునే క్రమంలో కొన్ని అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

- హ్యాండ్‌బ్యాగ్‌ను ప్రతిసారీ ఒకే భుజానికి తగిలించుకునే అలవాటుంటుంది చాలామందికి. కానీ ఇలా ఒకవైపు కాకుండా నిర్ణీత వేళల్లో మరో భుజానికి మార్చుతూ.. ఒకే బుజంపై పడే అదనపు భారాన్ని తగ్గించాలి. తద్వారా శరీర భంగిమ, శారీరక నొప్పులు రాకుండా కొంతవరకు నివారించవచ్చు.
- హ్యాండ్‌బ్యాగ్ అంటే ఎప్పుడూ భుజానికే తగిలించరుకోనక్కర్లేదు. కొన్నిసార్లు చేతికి తగిలించుకోవడం లేదంటే లగేజ్ బ్యాలా చేత్తో పట్టుకోవడం వంటివి చేసిన ఫలితం ఉంటుంది.
- కొంతమంది హ్యాండ్‌బ్యాగ్‌లోని లంచ్‌బాక్స్ వాటర్ బాటిల్ వంటివి పెట్టి క్యారీ చేస్తుంటారు. దీనివల్ల ఒకే భుజంపై ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి లంచ్ బాక్స్, బాటిలో వంటివి వేరే బ్యాగ్‌లో పెట్టి భుజానికి హ్యాండ్‌బ్యాగ్, మరొక లంచ్ బ్యాగ్ తగిలించుకోవడం మంచిది అలా ఏ రెండు భుజలకు మార్చుతుండాలి.
- మన వేసుకునే హ్యాండ్‌బ్యాగ్/ పర్స్ బరువు మన శరీర బరువులో 10 శాతానికి మించకూడదని ఓ అధ్యయనం చెబుతోంది కాబట్టి అవసరం ఉన్నా లేకపోయినా వస్తువులన్నీ ఇందులో నింపేసి దీని బరువు తడిసి మోపెడు చేయకుండా. తక్కువ బరువుండేలా జాగ్రత్తపడడం మంచిది.



- హ్యాండ్‌బ్యాగ్‌కు బ్యాక్‌ప్యాక్ చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. దీనివల్ల భుజలపై సమానంగా ఒత్తిడి పడి శరీర భంగిమలతో తేడాలు రాకుండా జాగ్రత్త పడచ్చంటున్నారు అయితే బ్యాక్ ప్యాక్ కూడాఎక్కువ బరువు లేకుండా తేలిగ్గా ఉండేలా చేసుకోవాలి. తద్వారా నడుము, వీపుపై ఒత్తిడి పడకుండా ఉంటుంది.



- హ్యాండ్‌పాయక్ కూడా ఎక్కువ బరువు లేకుండా తేల్గిగా ఉండేలా చూసుకోవాలి. తద్వారా నడుము, వీపుపై ఒత్తిడి పడకుండా ఉంటుంది.
- హ్యాండ్‌బ్యాగ్ కంటే ఔక్రాస్‌బాడీ జ్యాగ్ కాస్త బేటర్ అంటున్నారు నిపుణులు. అయితే దీనివల్ల మెడలపై ప్రభావం పడచ్చంటున్నారు. కాబట్టి ఈక్రాస్ బాడీ బ్యాగ్ కూడా భుజాలు మార్చుతూ వేసుకోవడం మంచిదంటున్నారు.
- వీటితొఓ పాటు ప్లాంక్స్, సిటప్స్,క్రంచెస్, వెనక్కి వంటి చేసే వ్యాయామాలు యోగదంలవ తరచూ సాధన చేస్తే.. అటు ఫణిట్‌గా ఉండ వచ్చు. ❑

# వందల మంది గాథలను చిన్న కథలుగా..



తాతయ్య అమ్మమ్మల జీవిత ప్రయాణం, ఒడుదొడుకుల్ని ఎదుర్కొని విజయం సాధించిన యువకుని కథ, క్యాన్సర్ నుంచి కోలుకున్న ఓ యువతి గాథ.. ఇలా తరచి చూస్తే ప్రతి ఒక్కరి జీవితంలో ఒక్కో మలుపు. అవన్నీ విన్నప్పుడూ, చూసినప్పుడు మనకేమనిపిస్తుంది. గుండెలు బరువెక్కుతాయి. స్ఫూర్తి రగిలిస్తాయి కదా! అలాంటి భావనే భోపాల్‌కు చెందిన ద్రిష్టి సక్సేస్'కు రోడ్డు పక్కన ఛాయ్ అమ్ముకునే మహిళతో మాట్లాటినప్పుడు కలిగింది. ఇటువంటి వారి జీవిత కథలను ఒకే వేదికపైకి ఎందుకు తేకూడదూ అనుకుంది. 'పీపుల్ ఆఫ్ ఇండియా అనే ఆన్‌లైన్ వేదికను ఏర్పాటుచేసి వందల మంది గాథలను చిన్న కథల రూపంలో తెలియజేస్తోంది. తన ప్రయాణాన్ని మనమూ తెలుసుకుందాం..

మనుషుల హృదయాలను తట్టిలేపే శక్తి కథలకు ఉంటుందని నమ్మే ద్రిష్టి చాలామందిని వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేసేది. వారి జీవితాల్లోని సన్నివేశాలను హృదయంగా మలిచి చిన్న వీడియోల రూపంలో తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేసేది. 2008లో విష్ణుతో నాకు పెళ్లయింది. మాకు ఇద్దరు పిల్లలు. ఒకరికి తొమ్మిదేళ్లు. మరొకరికి ఐదేళ్లు. 2021లో కరోనాతో ఆయన చనిపోయారు. కళ్లముందే తన ఆరోగ్యం క్షీణిస్తుండటాన్ని చూశాను. నాన్న తిరిగివస్తాడని అనుకునే పసితనం నా పిల్లలది. అన్నం తినేటప్పుడు మొదటి ముద్ద నాన్నముద్దే కావాలి వాళ్లకు. అనేక భావోద్వేగాలు, జీవితంపై ఆశని కోల్పోయా. ఒకానొక దశలో చని పోదామనుకున్నా వారి జీవితాలను తెలుసుకున్నా నేనెందుకు వాళ్లలా ఉండలేను అనుకున్నా. విష్ణుతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుంటూ బతుకుతున్నా. నాన్న లేరన్న విషయాన్ని పిల్లలు చెప్పలేదు. ఇప్పుడిప్పుడే అవాగాన చేసుకుంటున్నారు. జీవితంలో ముందుకు సాగుతున్నాం. ఇదంతా పూర్వ అనే యువతి జీవిత ప్రయాణం. నాకు పదకొండేళ్లప్పుడు బోన్ కాన్సర్ సోకింది. ఏడాదికంటే ఎక్కువ రోజులు బతకనని వైద్యులు అమ్మతో చెప్పారు తరువాత ఆ క్యాన్సర్ నా తుంటి ఎముకకి సోకింది. నా కాలు వెంటనే తీసెయ్యాలని డాక్టర్లు చెప్పారు. అమ్మకు అది ఏ మాత్రం ఇష్టం లేదు. బతికున్న కొంతకాలంలో నేను బాధ పడటం ఆమె చూడలేదు. నాకు ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ణయించుకున్నారు. తర్వాత కర్రలతో నడవటం మొదలుపెట్టాను. నన్ను నేను అంగీకరించుకోటానికి చాలా సమయం పట్టింది. 5 సార్లు కీమోథెరపీ చేయించుకున్నా, దేవుని దయవల్ల క్యాన్సర్ మహమ్మారి నుంచి బతికిబయటపడ్డా. తర్వాత పదహారేళ్లపాటు ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు లేకుండా బతికా. తిరిగి 28 ఏళ్లప్పుడు నా రొమ్ముభాగంలో ఓ గడ్డను గుర్తించా. రొమ్ము క్యాన్సర్‌గా వైద్యులు తేల్చారు. స్కానింగ్ తర్వాత అది ఉదర భాగానికి సోకిందని నిర్ధారించారు. వైద్యులు మళ్లీ 8సార్లు కీమోథెరపీ చేయించుకున్నా. వాసనను కోల్పోయా. నాకే ఎందుకు ఇదంతా అని భగవంతుణ్ని ఎప్పుడూ ప్రశ్నిస్తా. మా అమ్మకు ధైర్యాన్నిచేది. ట్రీట్‌మెంట్ తీసుకుంటేనే ఉన్నా. నాకు ప్రపంచాన్ని చుట్టి రావాలని కోరిక నచ్చిన ప్రదేశాలన్నీ చూస్తుంటా. మా అమ్మని సంతోషంగా ఉంచాలనుకుంటా. ఇప్పుడు చిన్న వ్యాపారం చేస్తున్నా. జీవితంలో మిగిలున్న ఒక్క రోజుని కూడా నేను వృథా చేసుకోవాలనుకోవటం లేదు. అనేది మరో వీడియోలోని యాస్మిన్ గ్లోరియా అనే అమ్మాయి జీవితం. ఇవి 'పీపుల్ ఆఫ్ ఇండియాలో గుండెల్ని పిండేసి కొన్ని జీవిత కథలు మాత్రమే. నిజ జీవిత ప్రయాణాలనే వీడియోలు మలుస్తోన్న ద్రిష్టి ఇప్పటికి 12 వందల మంది స్ఫూర్తిదాయక కథలను పోస్ట్ చేసింది. సుమారు 2 వేల మందిని ఇంటర్వ్యూ చేసింది. ద్రిష్టి మానస పుత్రికకు పేపుల్ ఆప్ ఇండియాకు ఇప్పటికే 7 లక్షల ఫాలోయర్లు ఉన్నారు. నెలకు 22 మిలియన్ల వీక్షణలు సొంతం చేసుకుని దేశంలోని అత్యంత వేగంగా ప్రజాధారణ పొందుతున్న స్టోరీ టెల్లింగ్ ప్లాట్‌ఫామ్'గా ఎదిగింది. భవిష్యత్తులో దీన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయాలనుకుంటున్నారీమె. ఇంజినీరింగ్ చదివిన ఈమె ప్రస్తుతం పిహెచ్‌డి చేస్తోంది అరప్రన్యూర్‌గా శ్రమిస్తోన్న ఆమె టెడ్‌ఎక్స్ స్పీకర్‌గానూ అనేక మంది ప్రశంసలు అందుకుంటున్నారు. ❑



## చెలి చిట్కా



వేపుళ్లలో నూనె ఎక్కువైతే బ్రెడ్ ముక్క లేదా ఉడికించిన బంగాళదుంప ముక్క వేసి తీస్తే సరిపోతుంది.

# ఇవి పాటిస్తే జిడ్డు సమస్య ఉండదు!



ఏ కాలంలోనైనా కొంతమంది చర్మం జిడ్డుగానే కనిపిస్తుంటుంది. ఇక వేసవిలో అయితే చెప్పే పనే లేదు. ఇలాంటివారు ఎన్ని క్రీములు రాసుకున్నా సరే. ముఖంపై జిడ్డు పేరుకుని.. అలంకరణ చేసుకున్న కొద్దిసేపటికే ముఖం మళ్లీ నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని నియామబాలు పాటిస్తే సరిపోతుంది.

**పసుపు:....** దీనిలో యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువ. ఇవి జిడ్డుదనాన్ని దూరం చేస్తాయి. ప్రతిరోజూ రాత్రిపూట చెంచా పసుపులో కొన్ని పాలు పోసి.. మెత్తటి ముద్దలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు రాసుకోవాలి. పావుగంటయ్యాక కడిగేస్తే ముఖంపై పేరుకున్న జిడ్డు తొలగిపోతుంది.

**వంటసోడా...** చెంచా నిమ్మ రసంలో అర చెంచా బేగింగ్ సోడా కలపాలి. మొటిమలు ఉన్నచోట.. ఈ మిశ్రమాన్ని పూతలా వేయాలి.



కాసేపయ్యాక తడి చేత్తో మర్దన చేసిన ఆ పూతను తొలగించాలి. ఇలా చేయడం వల్ల మృత కణాలు తొలగిపోతాయి. మొటిమలు కూడా తగ్గుముఖం పడతాయి. నూనె గ్రంథులు మూసుకుపోతాయి. జిడ్డు సమస్య తగ్గుతుంది.


**ఉప్పు...** స్ప్రే సీసాలో నీళ్లు తీసుకుని అందులో చెంచా ఉప్పు వేయాలి. ముఖం మీద ఆ నీటిని తరచూ స్ప్రే చేసుకుంటూ తుడుచుకోవాలి. కల్లపై మాత్రం ఆ స్ప్రే పడకుండా చూసుకోవాలి. ఈ నీళ్ల వల్ల జిడ్డు సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది.



**నిమ్మరసం...** జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి నిమ్మరసం చక్కగా పనిచేస్తుంది. నిమ్మరసంలో కాసిన్ని నీళ్లు కలిపి అందులో దూదిని ఉండలుగా చేసి వేయాలి. కాసేపు ఆ ఉండల్ని ఫ్రిజ్‌లో ఉంచి ఆ తర్వాత బయటికి తీసి వాటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై మురికి తొలగిపోయి శుభ్రపడుతుంది. తేమ అందుతుంది. జిడ్డు కూడా పేరుకోకుండా ఉంటుంది.

**టమాటో...** విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ అధికంగా లభించే వాటిల్లో టమాటో ఒకటి. జిడ్డు చర్మంతత్వం ఉన్నవారు టమాటో ముక్కతో ముఖంపై మర్దన చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం తాజాగా మారుతుంది. జిడ్డు తొలగి పోతుంది.

**. మొక్కజిన్న పిండి...**



ముఖం కడుక్కున్న వెంటనే మొక్కజొన్న పిండిలో.. నీళ్ళు కలిపి ముఖానికి పూతలా వేసుకోవాలి. పదిహేను నిమిసాల తర్వాత కడిగేసుకోవాలి. ఈ పిండి అదనంగా పేరుకున్న జిడ్డును తొలగిస్తుంది. ఈ పూత వేసుకున్నాక మేకప్ వేసుకున్నా ఎక్కువ సమయం తాజాగా కనిపిస్తోంది. ❑

# పాలపళ్లు వస్తున్నాయా..



**కొత్త అమ్మలకు పిల్లల పెరుగుదలలో ప్రతి దశా అమూల్యమే. అందుకు పన్ను మినహా యింపేంకాదు. మనకి సంబరమే కానీ.. అవి వచ్చే సమయంలోనే చిగుళ్ల దురద, నొప్పితో పిల్లలు తెగ ఇబ్బంది పడతారు. దాన్ని తొలగించేయండిలా...**

- శుభ్రమైన వస్త్రాన్ని తీసుకొని ఫ్రిజ్‌లో కొద్దిసేపు ఉంచండి. చల్లగా అయ్యాక తీసి, పాపాయికివ్వండి. దంతాలు వచ్చేప్పుడు చిగురు వాచి, నొప్పి వస్తుంది. ఈ చల్లదనం నొప్పిని లాగేస్తుంది. అయితే మరీ గడ్డ కట్టించొద్దు. సన్నగా పేరుకున్న మంచు ముక్కలు చిన్నారుల నోట్లో గాయానికి కారణమవొచ్చు. మార్కెట్‌లో బోలెడు రకాలు టీతర్లు పేరుతో దొరుకు తున్నాయి. వాటిలో ప్లాస్టిక్‌వి ఎంచుకోవద్దు. సిలికాన్‌వి తెచ్చుకొని, వాటినీ కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి, ఇస్తే మంచిది.
- మృదువైన బ్రష్‌ను ఎంచుకొని మృదువుగా చిగుళ్లపై రుద్దండి. దురదే కాదు. రక్తప్రసరణ బాగా జరిగి, వాపు కూడా తగ్గుతుంది.
- టొమాటో, వంకాయ, యాపిల్, కీర వంటి పైచర్మం మృదువుగా ఉండే పండ్లను ఉప్పు నీటిలో కడిగి ఇవ్వండి. ఇవీ సాయపడే మార్గాలే ఒత్తిడికి అవి చితికి ఇల్లు కాస్త పాడువొచ్చేమో కానీ పిల్లలకు మాత్రం మంచి ఉపశమనం.
- పాల దంతాలు వచ్చే సమయంలో కొందరు చిన్నారులు విపరీతంగా కొరుకుతుంటారు. ఇంకొందరికి జ్వరం వంటివీ వస్తాయి. చిగుళ్ల వద్ద వచ్చే విపరీతమైన నొప్పే అందుకు కారణం. తట్టుకోలేకపోతున్నారు అనిపిస్తే వైద్యులను సంప్రదించండి. వాళ్లకి హాని కలిగించని మందులు జెల్స్ వంటివి సూచిస్తారు. ❑


# బెల్లం ఎందుకు మంచిదంటే..



తీపి తినాలనుకుంటే చక్కెరే అవసరం లేదు. దానికి ప్రత్యామ్నాయంగా బెల్లం ఎంచుకోవచ్చు. రుచితో పాటు ఆరోగ్యాన్నీ అందించే బెల్లం ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది.

- ఇందులో క్యాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది.
- దీనిలో అనుము ఫాస్మరస్ మూలకాలు ఉంటాయి. ఇవి రక్తహీనత సమస్య ఎదురుకాకుండా చేస్తాయి. రక్త వృద్ధికి తోడ్పడతాయి. రక్తాన్నీ శుద్ధిచేసే గుణం దీనికి ఉంది. గర్భిణులు దీన్ని తరచూ ఆహారంలో తీసుకోవడం వల్ల రకరకాల వ్యాధులు, అలర్జీల బారిన పడకుండా చూసుకోవచ్చు.
- చక్కెర బదులు దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇందులో యాంటీకాల్సి డెంట్లూ ఎక్కువే ఇవి రోగనిరోధక భక్తిని పెంచుతాయి. దీన్ని తీసుకుంటే మలబద్ధకం సమస్యా ఉండదు.
- బెల్లం తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. కంటి చూపు బాగుంటుంది. ఇది డిటాక్స్‌లా పనిచేసి కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. బరువూ నియంత్రణతో ఉంటుంది.
- రోజుకో చిన్న బెల్లం ముక్క తినే మహిళల్లో నెలసరి సమయంలో ఎదురయ్యే సమస్యలు చాలావరకూ తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా కడుపునొప్పి, తలనొప్పి వంటివి అదుపులో ఉంటాయి.
- నీరసంగా అనిపించి నప్పుడు చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుని చూడండి అప్పుడకప్పుడు శక్తి అందుతుంది.
- . సమయం ఉన్నప్పుడు బెల్లంతో చిక్కీలు, ఇతర పోషక పదారా కలిపి ఎనర్జీ చేసుకోండి. పాలల్లోనూ చక్కెరకు బదులు బెల్లం వేసుకుని చూడండి. ❑

# దుర్గాదేవి



దుర్గాదేవి ఈ పేరు వింటే చాలు ఎక్కడలేని ధైర్యం వస్తుంది. ఆది శక్తి పరాశక్తి ఆమే. భక్తుల కోరికలు తీర్చే కల్ప వల్లి. దుష్ట సంహారం కావిం చిన మహా తల్లి. భక్తి శ్రద్ధలతో కొలిస్తే కరుణించే మాత. ఇంద్ర కీలాద్రి పై వెలిసిన కనక దుర్గమ్మ అశేష జనావాళికి వరాలు ఇచ్చే దేవత. అమ్మాల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ మాయమ్మ చాలా పెద్దమ్మ అని నోరారా పలికితే ,చాలు ఆ తల్లి పులకించి పోతుంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఆ తల్లిని మనసారా వేడుకుంటే కష్టాలన్నీ తీరుతాయని ప్రతీతి. ప్రతి రోజు ఒకసారైనా ఆయమ్మను తలచుకుంటే చాలు పనులు నెరవేరుతాయి. ఆ దేవి ప్రతిమే ఉండక్కర లేదు. మనసులో దుర్గమ్మను తలచుకుంటే విజయం సిద్దిస్తుంది అంటారు. దేవి నవరాత్రులలో ఒక్కక్క రోజు ఒకొక్క అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తుంది. చెడుపై విజయం సాధించాలంటే, వ్యక్తిలోని దుర్గుణాలు నశించి పోవాలంటే దేవి ఉపాసన చేస్తే ఉన్నత ఫలితాలు ఉంటాయి. సర్వ మంగళకారిణి, సర్వ పాపహారిణి, సర్వ విజయ కారిణి అయిన దుర్గాదేవిని, ఆ దుర్గమ్మ తల్లిని వేడుకుందాం. అమ్మా అని పిలిసస్తూ ఓ తల్లిలా ఆదుకుంటుంది. చిన్నా, చితక, ముదుసలి బేధభావం లేకలుండ ఆ ఆ తల్లిని మనసారా మన హృదయాలలో ప్రతిష్టించుకుందాం.



**కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# వేసవిలో మొక్కలకు చలువ ఎరువులు

**ఈ మండుటెండలకు పచ్చని మొక్క కూడా సాయంత్రానికి వడలిపోయినట్లు కనిపిస్తుంది. దానికి పరిష్కారమే చల్లని ఎరువులు? ఇవి మొక్కలను పచ్చగా ఉంచుతాయి. వీటిని ఇంట్లోనే చేసుకోవచ్చు తెలుసా !**

కూరగాయలు, పండ్ల తొక్కలు, వంటింటి వ్యర్థాలలో పోషకాలు నిండుగా ఉంటాయి. ఈ వేసవిలో ఎక్కువగా తీసుకొనే పుచ్చకాయ, దోస తొక్కలను వృథాగా పడేయకూడదు. వీటన్నింటినీ కలిపి రెండు మూడు తీసుకొనే పుచ్చకాయ, దోస తొక్కలను వృథాగా పడేయకూడదు. వీటన్నింటినీ కలిపి రెండుమూడు రోజులు నీటిలో నానబెట్టాలి. రోజుకొకసారి ఈ నీటిని కర్రతో కలియబెడుతూ ఉండాలి. 3 రోజుల తర్వాత ఈ నీటిని వడకట్టాలి. పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం, కార్బోహైడ్రేట్లు సహా సూక్ష్మ పోషకాలతో ఎరువుగా మారిన ఈ నీటిని మొక్కలకు ఉదయం ఎండ రాకముందే అందించాలి. ఆవుపేడతో... ఒక బకెట్‌లో 7 లీటర్ల నీటిని తీసు కొని ఆవుపేడను కలిపి మూత పెట్టాలి. 3 రోజుల తర్వాత ఈ మిశ్రామాన్ని బాగా కలియబెట్టి ఉదయాన్నే మొక్కలకు పోస్తే, వేసవిని తట్టుకొంటాయి. పేడలో ఉండే ప్రత్యేక సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియాలు మొక్కను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి మట్టిలోని పోషకాలతను వేర్లు తేలికగా పీల్చుకోవడానికి దోహదపడతాయి. ఈ ఎరువు మట్టిని గుల్లగా ఉంచుతుంది. అలాగే మొక్కల తొట్టెలను బాగా ఎండ పడేచోట కాకుండా మధ్యాహ్నం నీడవైపు మార్చడం మంచిది. తోటలో మొక్కలైతే ఈ పద్ధతిలో ఎరువును వేసి పరిసర ప్రాంతంలోనూ చెమ్మ ఉండేలా చూస్తే వేసవిలోనూ చిగురిస్తాయి. కడుగునీటితో.. బియ్యం, పప్పులు కడిగిన నీటిని ఒక బకెట్‌లో భద్రపరచాలి. ఇందులో అరటిపండు, నిమ్మ తొక్కలను వేసి 3 రోజులు నాననివ్వాలి. ఆ తర్వాత తొక్కలను వడకట్టిన నీటిని బాగా కలియబెట్టి మొక్కకు పోయాలి. ఇందులోని క్యాల్షియం మట్టిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచి మొక్క ఎదుగుదలకు ఉపయోగపడుతుంది. మెగ్నీషియం మొక్కకు ఫొటోసింథసిస్‌లో సహాయపడితే, సల్ఫర్ వేర్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఎరువు మట్టిలో ఖనిజలవణాలు, పోషకాల శాతాన్ని పెంచి మొక్కను ఆరోగ్యవంతంగా చేస్తుంది. ❑





## రాఘవ్, జానకిల మధ్య ప్రేమలోని గాఢత

ఇండియాస్ మోస్ట్ అవెటెడ్ మూవీ ఆదిపురుష్ నుంచి అద్భుతమైన పాట విడుదలైంది..రాఘవ్, జానకిల మంత్రముగ్ధులను చేసేకథతో మనల్ని ఆదిపురుష్ ఆకర్షించబో తోంది.. సీతారాములుగా ప్రభాస్, కృతిసనన్ ద్వయం మెస్మరైజింగ్‌గా పోషించారు.ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలున్న ఈచిత్రం నుంచి రాఘవ్, జానకిల ప్రేమలోని గాడతను తెలియజేసేలా సాగే మెలొడియస్ జర్నీ రామ్ సీతారామ్..పాట పూర్తి ట్రాక్‌ను విడుదలచేశారు.. సచేత్ పరంపర స్వరపరిచిన ఈగీతం మధురమైన స్వరగాలతో నెమ్మదిగా సాగుతూ హృదయాలను తాకేలా ఉంది.. రామజోగయ్యశాస్త్రి అందించిన సాహిత్యం , సీతారాముల మధ్య పంచుకున్న లోతైన అనుబంధాన్ని స్పష్టంగా చిత్రీకరిస్తుంది.. మంత్ర ముగ్ధులను చేసే సంగీతం, మనోహరమైన గాత్రాలకు అతీతంగా, శ్రావ్యమైన ట్రాక్ ప్రభు శ్రీరామ్, సీతమ్మ గుణగణాలను వర్ణిస్తూ వారి ధర్మాన్ని , కరుణ దైవిక దయను హైలెట్ చేస్తూ, మంత్రముగ్ధులను చేసే ఆదిపురుష్ ప్రపంచలోకి ప్రేక్షకులను తీసుకెళుతుంది.. 2023లో మోస్ట్ అవెయిటెడ్‌మూవీగా ఉన్న ఈచిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.



## అంచనాలు పెంచేస్తున్న 'బ్రో'

మేనమామ-మేనల్లుడు ద్వయం పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్‌తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'.. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీస్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి పి.సము ద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు.. అభిమానులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఇప్పటికే విడుదలైన పవన్‌కల్యాణ్ ఫస్ట్‌లుక్, సాయి ధరమ్‌తేజ్ ఫస్ట్‌లుక్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఇక తాజాగా ఈచిత్రం నుంచి పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ ద్వయం కలిసి ఉన్న పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. బ్రో ద్వయం పేరుతో పవన్, సాయిధరమ్‌తేజ్ కలిసి ఉన్న పోస్టర్ మే 29న ఉదయం విడుదల చేశారు.. బైక్‌మీద ఒక కాలుపెట్టి పవన్‌కల్యాణ్ నిల్చొని ఉండగా, ఆయన మోకాలిపై చేతులు ఉంచి సాయిధరమ్‌తేజ్ నిల్చొని ఉన్నారు.. సాయిధరమ్‌తేజ్ చేతులపై పవన్ కల్యాణ్ చేయి ఉండటం చూస్తుంటే నేనున్నాను. .అని భరోసా ఇస్తున్నట్టుగా ఉంది. పవన్‌కల్యాణ్ కంటిచూపుతోనే దేన్నైనా శాసించగలరనే అంతలా శక్తివంతంగా కన్పిస్తుం డగా, సాయిధరమ్‌తేజ్ ముఖంలో మాత్రం సున్నితత్వం ఉట్టిపడుతోంది.. మొత్తానికి మామ-అల్లుడు ద్వయం పోస్టర్, సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్లేలా ఉంది..మే 18న బ్రో టైటిల్ ప్రకటిస్తూ పవన్‌కల్యాణ్ ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ విడుదల చేయగా, అద్భుతమైన స్పందన వచ్చింది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు సినీ పరిశ్రమలోబ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థగా దూసుకుపోతోంది.. ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్నారు. ఈసినిమా చాలా కాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవటమే కాకుండా , పీపుల్ మీడియా ఫ్యాక్టరీ స్థాయిని మరింత పెంచే చిత్రమవుతుందని నిర్మాతలు చెబుతున్నారు. 2023 జూలై 28న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.. ప్రస్తుతం చిత్ర నిర్మాణ సనులు శరవేగంగా జరుగుతున్నాయి.. మరికొద్ది రోజుల్లో చిత్రీకరణ పూర్తికానుంది.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది... చిత్ర నిర్మాణ కార్యక్రమాలన్నీ త్వరగాపూర్తిచేసి ప్రేక్షకులను కొత్త అనుభూతిని పంచే అద్భుతమైన చిత్రాన్ని అందించాలని చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో హీరోయిన్లుగా కేతికశర్మ, ప్రియా ప్రకాష్‌తోపటు నటులు సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్ నటిస్తున్నారు.

## సందేశాత్మక చిత్రాన్ని ఆదరించాలి:

### 'ఐక్యూ' ట్రైలర్ ఆవిష్కరణలో బాలకృష్ణ



సాయిచరణ్, పల్లవి జంటగా తెరకెక్కుతున్న చిత్రం ఐక్యూ.. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కెఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు.. నందమూరి బాలకృష్ణ ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. చక్కని సందేశంతో తెరకెక్కిన ఈచిత్రం విజయవంతం కావాలని నిర్మాతకు మంచి పేరు, లాభాలు రావాలని బాలకృష్ణ అభిలషించారు.. దర్శకుడు మాట్లాడుతూ స్టూడెంట్ పవర్ అంటే ఏంటో చెప్పే చిత్రమని అన్నారు.. నిర్మాత మాట్లాడుతూ, చక్కని కథతోసాగే చిత్రమన్నారు. స్టూడెంట్స్ తలచుకుంటే ఏమైనా చేయగలరు అన్న ఇతివృత్తాంతంతో దర్శకుడు చక్కగా తెరకెక్కించారని అన్నారు. బాలకృష్ణగారి చేతులమీదుగా ట్రైలర్ విడుదల కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. జూన్2న సినిమాను గ్రాండ్‌గా విడుదలచేస్తామన్నారు.. ఈకార్యక్రమంలో మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాయల్ మురళీ మోహన్, రైటర్ ఘటికాచలం, దండు శ్రీనివాసులు, శ్రీధర్ లక్ష్మీ నరసింహ వెంకటప్ప, అంబిక లక్ష్మీనారాయణ వడ్డే గోకుల్, లోకనాథ్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

**వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘనవిజయాలను అందుకున్నారు దర్శకుడు తేజ.. అభిరామ్ అరంగేట్రంచేస్తున్న యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు. జూన్ 2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈసందర్భంగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

సినిమా ఉన్నా లేకపోయినా.. రోజుకి 18 గంటలు పనిచేస్తాను. కన్నడలోకొన్ని సినిమాలుచేస్తున్నాను.. అలాగే దర్శకత్వంకు సంబంధించిన కొన్ని కథలురాస్తున్నాను.. అయితే నాకు మ్యూజిక్ ఎక్కువ పేరు తీసుకొచ్చింది.. కానీ ఒక సందర్భంలో మానేశాను.. అయితే బాలుగారు నేను ఎక్కడ కన్పించినా.. మళ్లీ సంగీతం ఎపుడు మొదలు పెడుతున్నావ్.. అని అడిగేవారు.. అడిగిన ప్రతిసారీ చేస్తాను గురువుగారు..



## 'అహింస'... 'జయం' లాంటి మ్యాజిక్ చేస్తుంది....

అని చెప్పేవాడిని.. సమస్యం ఏంటంటే నాకు కథ నచ్చితేనే చేస్తాను.. మధ్యలో చాలా వచ్చాయి. కానీ చేయాలన్పించలేదు.. బాలుగారు వెళ్లిపోయిన తర్వాత ఆయనకి ఇచ్చిన మాట నేరవేర్చలేక పోయాననే గిల్ట్ ఎక్కువైంది.. బాలుగారు నాకుస్ఫూర్తి., ఆయన పాటపై ఉన్న అభిమానంతో పరిశ్రమలోకి వచ్చాను. ఆయనకి ఇచ్చిన మాట తీర్చలేకపోయాననే బాధ ఎక్కువైంది.. ఈ క్రమంలో ఒకసారి తేజగారిని కలవటం జరిగింది.. మళ్లీ మ్యూజిక్ చేయాలి.. అది బాలు గారి కోరిక ..అని తేజగారికి చెప్పాను. కొన్ని రోజుల తర్వాత తేజగారు ఫోన్‌చేసి సినిమా చేస్తున్నాం..అన్నారు. అదే 'అహింస' మూవీ.

**సంగీత దర్శకుడు, నటుడు, దర్శకుడు ..ఈ మూడింటిలో ఏది ఎక్కువ తృప్తిని ఇచ్చింది.?**

నేను నమ్మిందేచేస్తాను.. నేను నమ్మిందే చేశానుకాబట్టి.. ప్రతిదీ నాకు ఇష్టమే.

**ఇపుడు ట్రెండ్ మారింది కదా.. మీకు ఎలా అన్పిస్తుంది?**

నేను ఎపుడూ ట్రెండ్‌ను ఫాలో అవ్వలేదండీ... సినిమాకి ఏం కావాలో దానిపై దృష్టి పెట్టాను.. ట్రెండ్ అనేది ప్రత్యేకగా ఉండదని నా వ్యక్తిగత అభిప్రాయం.. మనం ఇచ్చేది జనాలకు నచ్చితే అదే ట్రెండ్. ఈచిత్రానికి సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్స్ మధ్యప్రదేశ్‌లో చేయటానికి కారణం?

ప్రత్యేక కారణం ఏం లేదు. .లొకేషన్ రెక్కీకి వెళ్లాం.. ఇందులో చాలా ఒరిజినల్ లొకేషన్స్ ఉన్నాయి. ఇందులో ఉండే లొకేషన్స్ మీరు ఎక్కడా చూసి ఉండరు. చాలా కొత్తగా ఉంటాయి.. విజువల్‌కి ఆరెస్ట్ అయిపోతారు. అంత గొప్పగా ఉంటాయి.

## 'ఐఫా' వేదికగా



## అందాల విందు

టాలీవుడ్ అందాల భామ రకుల్‌ప్రీత్‌సింగ్.. తన అందంతో, అభినయంతో అభిమానులను మెస్మరైజ్ చేస్తుందనే సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు తనలోనిఫ్యాషన్ సెన్స్‌ను బయటకు తీస్తూ ఉంటుంది కూడ..తాజాగా ఐఫా వేదికపై అమ్మడు ట్రెండీ లుక్‌తో చూపురులను ఆకట్టుకుంది.. ఈ వేడుకకే ఆమె స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.. బ్లాక్ కలర్ డ్రెస్‌లో మెరిసిపోయింది.. స్పెషల్‌గా డిజైన్‌చేసిన గౌనులో అందాల విందు చేసింది.. ఈ ఫొటోలను ఆమె తన సోషల్ మీడియాలో షేర్ చేయగా, అవికాస్తా వైరలైకూర్చున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస ఆఫర్లను అందుకుంటోంది.. గత ఏడాది ఆమె నటించిన ఐదు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.. ఇదిలా ఉండగా బాలీవుడ్‌లో ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలిసింది. తాజాగా ఓ తమిళ చిత్రంలో ఆఫర్ అందుకున్నట్టు సమాచారం.

## 'మేమ్ ఫేమస్' యూనిట్‌కు రాజమౌళి అభినందన

చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరిఫిలింస్ సంయుక్తగా నిర్మించిన మేమ్‌ఫేమస్.. చిత్రం సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.. ఈచిత్రం ఫస్ట్ వీకెండ్‌లోప్రపంచ వ్యాప్తంగా రూ.3.1 కోట్లు గ్రామస్ వసూలుచేసింది.. తన గత చిత్రం ఆర్ఆర్ఆర్‌తో ఆస్కార్ అవార్డును గెలుచుకున్న దర్శకధీరుడు రాజమౌళి ఈచిత్రాన్ని థియేటర్‌లో వీక్షించి యూనిట్‌ను అభినందించారు. నలుడు,



దర్శకుడు సుమంత్ ప్రభాస్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మిగతా నటీనటులందరినీ, ముఖ్యంగా అంజిమామను కూడ ప్రశంసించారు. చాలా కాలం తర్వాత థియేటర్‌లో ఓసినిమాను పూర్తిస్థాయిలో ఎంజాయ్ చేశానని, ఈ అబ్బాయి సుమంత్ కోసం చూడండి దర్శకుడు, నటుడు సుమంత్‌కు మంచి భవిష్యత్ ఉందని అన్నారు.. అందరూసహజంగా నటించారని అన్నారు. యూత్‌ను ఎంకరేజ్ చేయాలని అన్నారు. ఈమేకు ట్వీట్ చేశారు.

## యూనిక్ లవ్ స్టోరీ 'టక్కర్': సిద్ధార్థ



తెలుగు చిత్రసీమలో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే సినిమాతో సరికొత్తగా అలరించబోతున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవ హరిస్తున్నారు. ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. 2023 జూన్ 9న తెలుగు, తమిళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఈచిత్రం ప్రమోషన్స్‌లోభాగంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, నన్ను చాలా మంది అడుగుతుంటారు.మీరు కంప్లీట్ కమర్షియల్ సినిమా చేయొచ్చుకదా అని,, దానికి సమాధానమే ఈసినిమా.. ఇప్పటి వరకు ఒక లవర్‌బాయ్‌లా చూశారు. నేను కంప్లీట్ డిఫరెంట్ చూపించబోతున్నానని అన్నారు.. పూర్తికమర్షియల్ సినిమాగా కార్తీక్ జి. క్రిష్ ఈసినిమాను తెరకెక్కించారని అన్నారు.ఇప్పటికీ నా చేతిలో ఓ అరడజను సినిమాలు ఉండటం ఆనందాన్ని కల్గిస్తోందన్నారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుని మరీ ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ చేశానని అన్నారు.. ఈ ఆగస్టుకు హీరోగా 20 ఏళ్ల కెరీర్ పూర్తిచేసినట్టవుతుందని అన్నారు.. ఈసినిమాలో దివ్యాంన్ష పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. ఈసినిమా యూనిక్ లవ్‌స్టోరీ అన్నారు.. కార్యక్రమలో దర్శకుడు కార్తీక్ జి. క్రిష్ మాట్లాడుతూ, సిద్ధార్థ్‌ను ఒక రగ్గడ్ లవర్‌బాయ్‌గా ఇందులోచూపించానని అన్నారు.. ఈసినిమా అన్ని సినిమాల్లాగా కాకుండా కొంచెం కొత్తగా ఉండబోతోందని అన్నారు. లవ్,కామెడీ, రొమాన్స్ అన్నీ ఉంటాయన్నారు. కార్యక్రమంలో సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ 'నేను స్టూడెంట్ సర్' చిత్రంతో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతూన్నరు. రాజేష్ ఉప్పలపాటి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నాంది సతీష్‌వర్మ ఈచిత్రానిన నిర్మించారు.. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈసినిమా టీజర్, ట్రైలర్ అంచనాలు పెంచాయి.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో నిర్మాత 'నాంది' సతీష్ వర్మ మీడియాతో మాట్లాడారు.

## 'నాంది'కి వచ్చిన క్రేజ్‌ను నిలబెడుతుంది: సతీష్ వర్మ



**'నాంది'తో మీ సంస్థకు గుర్తింపు వచ్చింది. ఆ గుర్తింపును 'నేను స్టూడెంట్‌సర్' ఎంత వరకు పెంచుతుంది?**

నాంది అయినా నేను స్టూడెంట్ సర్ అయినా. .ఏదైనా ఒకే చేయటానికి కారణం కథలో ఉన్న మంచి కొత్త పాయింట్.. నాంది సినిమాలో హీరో లీగల్‌గా రీవెంజ్ తీర్చుకోవటం అనేది కొత్తపాయింట్ నేను స్టూడెంట్ సర్‌లో కూడ కొత్త పాయింట్ ఉంది... మంచి థ్రిల్లర్ జోన్‌లో వెళుతుంది.. బెల్లంకొండ గణేష్ ఈ కథకు చక్కగా సరిపోయారు. నేను స్టూడెంట్‌సర్ నాందికి వచ్చిన క్రేజ్‌ను నిలబెడుతుందని భావిస్తున్నాను..

**కథ విన్నాక ఆకర్షించిన అంశాలు, కొత్త దర్శకుడిని ఎంచుకోవటానికి కారణం?**

కృష్ణచైతన్య ఓ అరగంట కథ చెప్పారు. కథ ఒక మొబైల్ ఫోన్‌తో మొదలవుతుంది.. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే అంశం.. స్టూడెంట్స్ మంచి ఐఫోన్ కొనుక్కోవాలని చాలా తాపత్రయ పడుతుంటారు.. ఇది ప్రతి కుటుంబంలో చూస్తాం.. ఆ పాయింట్ బాగా నచ్చింది. అలాగే ఈసినిమాల ఐఫోన్‌తో స్టార్ట్ అవుతుంది.. కానీ మంచి థ్రిల్లర్‌గా వెళుతుంది. మూడు మైండ్ బ్లోయింగ్ ట్విస్టులు ఉంటాయి.. .ఆ ట్విస్టులు నచ్చి కథ ఒకే చేశాను. కృష్ణచైతన్యగారు నితిన్‌సినిమాతో బిజీగా ఉండటం వల్ల దర్శకత్వం చేయటం కుదరలేదు.. కథ మాత్రం ఇచ్చారు.. రాజేష్ ఇది వరకు నాకు ఒక కథ చెప్పారు.. కానీ అది నేను చేసే జోనర్ కాదు.. అలాగే ఓ వెబ్‌సిరీస్‌కు ఒక ఎపిసోడ్ షూట్ చేసుకుని చూపించారు.. మేకింగ్ చాలా బాగుంది.. ఇది కథని రాకేష్ బాగా తీస్తాడనిపించింది.. మరో ప్రధానకారణం ఏంటంటే.. ఒక పెద్ద దర్శకుడి దగ్గర నాలుగు సినిమాలకు సహాయకుడిగా పనిచేస్తే సినిమాపై పూర్తి పట్టు వస్తుంద ని నమ్ముతాను.. మంచి కథ ఇస్తే బాగా చేస్తారనే నమ్మకం ..నాందికి అలాగే ప్రూవ్ అయ్యింది. నేను స్టూడెంట్‌సర్ చూసినపుడు కూడ రాకేష్ చాలా బాగా తీశాడనిపించింది.

**భాగ్యశ్రీ కూతురును హీరోయిన్‌గా తీసుకున్నారు కదా?**

భాగ్యశ్రీ గారు హిందీ చత్రపతిలో చేశారు. అదే సమయంలో వాళ్ల అమ్మాయిని సౌత్‌లో లాంచ్ చేఆయలని ప్రయత్నిస్తున్నారు.. ఆ విధంగా సంప్రదించటం జరిగింది.. అవంతిక ఇంతకుముందు ఒక వెబ్‌సిరీస్ చేసింది.. ఈచిత్రంలో తన పాత్రని చాలా చక్కగాచేసింది.

**'నాంది'కి నేషనల్ అవార్డ్స్‌లో అప్లై చేశారా?**

చేశాం.. ఏదో కేటగిరిలో అవార్డు వస్తుందని ఆశిస్తున్నాం.. ఇంతకుముందు సైమా, సాక్షి ఎక్స్‌లెన్స్, దాదాసాహెబ్ ఫెస్టివల్స్ అవార్డులు వచ్చాయి.

**కొత్త కథలురెడీ చేసుకున్నారా?**

బెల్లంకొండ శ్రీనివాస్‌కి ఓ కథ రెడీ చేశాం.. ఇది అయనకు చాలా నచ్చింది.. భాగ్ మిల్ఖా భాగ్ తరహాలో ఫిక్షనల్ బయోపిక్ . దీనికి రాకేష్ దర్శకత్వం వహిస్తారు. నాకు థ్రిల్లర్స్, కామెడీ ఎంటర్‌టైనర్స్ ఇష్టం..

**నాంది సీక్వెల్ ఉంటుందా?**

చేస్తాం. కానీ అది ఎపుడు జరగుతుందో ఇప్పుడేచెప్పలేను.

**చిన్న సినిమాకు మార్కెట్ ఎలా ఉంది?**

ఏదైనా కథ నచ్చి చేయటమే.. నాంది కూడ కథ నచ్చి చేసిందే... ఇది కూడ అంతే.. .ఎలాంటి లెక్కలు వేసుకోలేదు.. కథ బావుంటే వర్కవుట్ అవుతుందనే నమ్మకంతో చేశాం..

# పండుగలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, అధికారులు

## అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**సంగారెడ్డి బ్యూరో, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవతరణ దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు అట్టహాసంగా నిర్వహించతలపెట్టిన రాష్ట్రఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరిం చుకుని సోమవారం సచివాలయం నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లు సన్నద్దత గురించి జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి శాఖల వారీగా ప్లెక్సీలు, కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవాల మొదటి రోజు జూన్ 2న మొదటగా అమరవీరుల స్తూపాల వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించాలని, ఉదయం 9 గంటలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సిఎస్‌కు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి రమణకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ నగేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ సాకారం కాని తెలంగాణ స్వప్నం

## కెసిఆర్ పాలనలో రాష్ట్రం నలిగిపోయింది

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మె 29, ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చిన స్వప్నం ఇంకా సాకారం కాలేదని, కెసిఆర్ పాలనలో తెలంగాణ నలిగిపోయిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, సంగిశెట్టి జగదీష్, సమీరుల్లాలతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమాల నిర్వహణ కోసం కమిటీలు వేస్తామన్నారు. జూన్ 2న తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని టిపిసిసి నిర్ణయం తీసుకుందన్నారు. అమరవీరుల స్థూపం నుంచి గాంధీభవన్ వరకు భారీ ర్యాలీని చేపడుతున్నామన్నారు. తెలంగాణ ఎవరివల్ల వచ్చిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. తెలంగాణ ఎలా మోసపోయిందో ప్రజలకు వివరించేలా కాంగ్రెస్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ కోసం కష్టపడ్డ ఎంపిలకు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు జూన్ 2 గాంధీభవన్‌లో సాన్మనం చేపడుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబానికి తప్ప ఉద్యమాకరులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలు ఇంకా సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన వాళ్లు కెసిఆర్ కేబినెట్‌లో ఉన్నాన్నారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతు న్నా యన్నారు. ఆచరణ సాధ్యం కాని హామిలు ఇచ్చి కెసిఆర్ ప్రజలందరికి మోసం చేశాడనన్నారు. కెసిఆర్‌కి ఓటేస్తే తెలంగాణ భూములు ఆక్రమించుకున్నారన్నారు. డికె శివకుమార్, షర్మిల కలవడం మంచి పరిణామం అని, సెక్యులర్ పార్టీలు ఎవరైనా కాంగ్రెస్ నేతలను కలవవచ్చునని ఆయన అన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పిజి ఇసెట్-2023 పరీక్షలు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలు జూన్ 1 వ తేది వరకు జరగనున్నాయి. మొదటి రోజు జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 6054 మందికి గానూ 5820 మంది(96.13శాతం) హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కు 4597 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4046 మంది(88.01శాతం) హాజరైనట్టు పీజీఈసెట్-2023 కన్వీనర్ డాక్టర్ బి రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగనున్నాయి.

## ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద దొంగల ముఠాపై పోలీసుల కాల్పులు

**నిజామాబాద్, మే 29, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద పోలీసులు దొంగల ముఠా నుంచి రక్షణ కోసం కాల్పులు జరపడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. కొంతసేపటి వరకు ఏమి జరిగిందో అర్థం కాక ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వారు ఆందోళనకు గురయ్యారు. దొంగల ముఠా పయనిస్తున్న కారుతో పోలీసు వాహనాన్ని ఢీకొని వెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంతరాష్ట్ర ముఠాను పట్టుకోవడానికి కాపుకాచి ఉన్న పోలీసులపైకి ముఠా పయనిస్తున్న కారు దూసుకురావడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్ వైర్లను దొంగల ముఠా చోరీకి పాల్పడింది. అంతర్జాతీయ స్థాయి ముఠా ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి పుటేజీలను పరిశీలించారు. ఈ క్రమంలో ఈ దొంగల ముఠా ఇందల్వాయి మీదుగా వెళుతున్నట్లు స్పష్టమైన సమాచారం వారికి లభించింది. దీనితో వెంటనే ఇందల్వాయి, దర్పల్లి పోలీసులు అప్రమత్తమ య్యారు, ఇందల్వాయి ఎస్ఐ నరేష్, దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డిలు తమ సిబ్బందితో ఇందల్వాయి టోల్‌గేటు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో దొలముఠా అక్కడకి చేరుకుంది. పోలీసులు తనిఖీలు చేస్తున్న విషయాన్ని గ్రహించి అక్కడి నుంచి పారిపోయే యత్నం చేశారు. ఈ సమయంలో వారిని పట్టుకోవడానికి ముందుకు వచ్చిన దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి వాహనాన్ని ఢీకొన్నారు. అనంతరం ఎస్ఐని సైతం వాహనంతో ఢీకొట్టడానికి ప్రయత్నించడంతో ఆత్మరక్షణ కోసం గాలిలో కాల్పులు జరిపారు. దొంగలు తప్పించుకుని అతివేగంతో అక్కడి నుంచి పారిపోయారు. అంతరాష్ట్ర ముఠాపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సమాచార కమిషన్‌ను పునరుద్ధరించి..

# చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లను తక్షణమే నియమించాలి

### సిఎస్ శాంతికుమారిని కోరిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను వెంటనే పునరు ద్ధరించాలని, ఏళ్ల తరబడి ఖాళీగా వున్న చీఫ్ కమిషనర్, కమిషనర్ల పోస్టులను అర్హులైన వారితో వెంటనే భర్తీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేర కు సంస్థ కార్యదర్శి ఎం.పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి సోమవారం లేఖ రాశారు. పాలనలో పారదర్శకత కోసం 2005లో కేంద్ర ప్రభుత్వం సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాలలో ఇది అమలయ్యేలా ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలలో ఒక చీఫ్ కమిష నర్, పది మందికి తగ్గకుండా కమిషనర్లను ప్రభుత్వాలు నియమించాయని ఆయన తెలిపారు. తెలంగాణ వరకు వస్తే రెండేళ్ల క్రితం చీఫ్ కమిషనర్ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవరినీ నియమించలేదని, ఇదే సమయంలో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మిగతా ఐదుగురు కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో సమాచార కమిషన్ కార్యాలయం పూర్తిగా మూతపడిందని పద్మనాభ రెడ్డి తెలిపారు.

దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గత ఏడాది డిసెంబర్ నెలలోనే సర్కారుకు లేఖ రాసి సమాచార కమిషన్ పూర్తిగా మూతపడకుండా చూడాలని కోరడం జరిగిందని, అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన వెల్లడించారు.

2023 ఫిబ్రవరి నాటికి కమిషన్ వద్ద 9244 అప్పీళ్లు పెండింగ్‌లు వున్నాయని, దీంతో పాటు ప్రతీనెల 650 అప్పీళ్లు సమాచార కమిషన్‌కు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇదే సమయంలో సర్కారు జారీచేస్తున్న ముఖ్యమైన జిఓలు వెబ్‌సైట్‌లో వుంచడం లేదని, దీంతో ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు తెలియడం లేదని, దీనివల్ల పారదర్శకత లోపించి ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ సమాచార కమిషన్ వుండివుంటే ప్రభుత్వ విభాగాల్లో అవినీతి, బంధుప్రీతి కొంతరకైనా తగ్గే వీలుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సర్కారీ విభాగాల్లో జరుగుతున్న విచ్చలవిడి అవినీతి, బంధుప్రీతితో పాటు జవాబుదారితనం లేకపోవడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార కమిషన్‌ను వెంటనే పునరుద్దరించాల్సి న అవసరం వుందని ఆయన తెలిపారు. దీనిపై వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని ఆయన కోరారు.

# జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత



జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశ పేర్పాట్లపై డిజిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డిజిపి అభిలాష్ బిస్త్. చిత్రంలో శాంతిభద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి తదితరులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** జూన్ నాలుగు, ఐదు, ఆరవ తేదీల్లో శివార్లలోని హెచ్ఐసిసిలో జరగనున్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భద్రతా ఏర్పాట్లపై పోలీసు సహా ఇతర సర్కారీ విభాగాల అధికారులు సోమవారం భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీకి పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్ అధ్యక్షత వహించారు. ఇందులో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్ రవీంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి సహా పాస్ పోర్టు, సహస్ర సీమా దళ, ఐబి, కస్టమ్స్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిలాష్ బి స్త్ మాట్లాడుతూ కేంద్రంతో పాటు రాష్ట్ర సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత కల్పించనున్నట్లు తెలి పారు. ఇందుకోసం హెచ్ఐసిసిలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంగా ముందుకు సాగాలని ఆమె కోరారు.

## బంగారం షాప్‌లో చోరీ కేసు నలుగురి అరెస్టు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 29, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పాట్ మార్కెట్ బంగారం దుకాణంలో జరిగిన దోపిడీ ఘటనలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇన్‌కమ్‌టాక్స్ అధికారుల ముసుగులో దొంగతనానికి పాల్పడిన నిందితులు జాకీర్, రహీం, ప్రవీణ్, అక్షయ్‌లను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మార్కెట్ పోలీసులు అరెస్టుచేసి విచారిస్తున్నట్లు తెలిసింది. నిందితులంతా మహారాష్ట్రకు చెందిన వారని పోలీసులు తెలిపారు. వారికోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇంటిదొంగల సహకారంతోనే చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. దుకాణాల యజమానులు, అందులో పనిచేస్తున్న సిబ్బంది ఫోన్ కాల్స్ డాటాను సేకరిస్తున్నట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన నలుగురి నింది తుల ను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 అడ్మిట్‌కార్డులు విడుదల

### జూన్ 4న రెండు సెషన్లలో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023కి సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో పొందుపర్చినట్టు ఐఐటీ గువాహటి ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఐఐటీ గువాహటి అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 1.90 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇందులో 1.46 లక్షల మంది బాలురు ఉండగా.. 44వేలే మంది బాలికలున్నారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్షను జూన్ 4న ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులకు పరీక్ష నిర్వహించిన అనంతరం జూన్ 9న అభ్యర్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. అలాగే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ కీని 11న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. జూన్ 18న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను రూపొం దించు కున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యా ర్థులు ఉండే అవకాశం ఉంటుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికెతో వైఎస్ షర్మిల రెండోసారి భేటీ



**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** కర్ణాటక ఉపముఖ్య మంత్రి డికె శివకుమార్‌తో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. సోమవారం ఉదయం బెంగుళూరు శివకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి ఎంతో కష్టపడ్డారని, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని షర్మిల డికెను అభినం దించారు. మహానేత వైఎస్సార్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా డికె గుర్తుచేసుకున్నారు. ఇటీవల డికె శివకుమార్ జన్మదినం సందర్భంగా షర్మిల కలిసి శుభాకాంక్షలు తెలిపింది. షర్మిల కాంగ్రెస్‌కు వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతున్న నేపథ్యంలో డికెతో తరుచుగా భేటి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా డికె ద్వారానే షర్మిల కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారంటూ వార్తలు గుప్పుమంటున్నాయి.

# రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా?

## ● కేంద్రం తీరుపై మంత్రి కెటిఆర్ ధ్వజం

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** కేంద్రం రెజ్లర్ల విషయంలో వ్యవహరిస్తున్న తీరుపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లను అరెస్టు చేయడంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. రెజ్లర్లకు మంత్రి మద్దతు ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. రెజ్లర్ల తీరుపై ఢిల్లీ పోలీసులు తీరును తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ వేదికపై దేశ ఖ్యాతిని చాటిన రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు పట్ల ఈ విధంగా ఎందుకు ప్రవర్తించాల్సి వచ్చిందో కేంద్ర మంత్రులు ఎవరైనా వివరణ ఇవ్వగలరా? అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు దేశ ప్రజలకు మద్దతుగా నిలవాలని, వారికి మనందరం గౌరవం ఇవ్వాలంటూ ట్విట్టర్ వేదికగా కోరారు.

### మహిళా రెజ్లర్లపై దాడి అమానుషం: సిపిఐ నేత కూనంనేని

తెలంగాణ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆదివారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై పోలీసులు దాడి చేయడం అమానుషమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అక్రంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ రాజధానిలోని జంతర్‌మంతర్ దగ్గర దేశానికి ఎన్నో పతకాలు సాధించి కీర్తి సంపాదించి పెట్టిన మహిళా రెజ్లర్లపై రెజ్లర్ల శిక్షణా విభాగానికి చీఫ్‌గా వ్యవహరిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైగింక వేధింపులకు పాల్పడుతున్నారని.. గత 35 రోజులుగా రెజ్లర్లు తమ నిరసన తెలపుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎంపీని అరెస్టు చేయకపోవడం మహిళల పట్ల బీజేపీకి ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. నూతన పార్లమెంటు ప్రారంభోత్సవం జరుపుకుంటూ.. ప్రజాస్వామ్య పద్దతిలో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై అరాచక పద్ధతుల్లో దాడి చేయడం అమానుషమన్నారు. బేటీ బచావో.. బేటీ పడావో అంటూనే మహిళలను భక్షిస్తున్నారని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు క్షమాపణ చెప్పాలని.. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు.

## టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని ప్రకటించారు. కమిటీకి చైర్మన్‌గా టిపిసిసి సీనియర్ వైస్ ప్రసిడెంట్ నిరంజన్, కన్వీనర్‌లుగా రాజేష్‌కుమార్, సభ్యులుగా రామచంద్రారెడ్డి, నరేంద్ర తన్వీర్, మహ్మద్ వాజీద్‌హుస్సేన్, రామకృష్ణలు ఉన్నారు.

## నాకే రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు!

### పొంగులేటి, జూపల్లిపై బిజెపి ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బిజెపిలో చేరే అంశంపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలన సందర్భంగా కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి, జూపల్లిలు బిజెపిలో చేరడం కష్టమే అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉందని, బిజెపి బలంగా లేదు. పొంగులేటి, జూపల్లితో రోజు మాట్లాడుతున్నానని అయితే వారు నాకు రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు. ఇప్పటి వరకు వారు కాంగ్రెస్ పార్టీలో చేరకుండా మాత్రమే ఆపగలిగాను అన్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఇప్పటికీ కమ్యునిస్టు ఐడియాజీ ఉన్న జిల్లా ఖమ్మం అన్నారు. దేశానికి కమ్యునిస్టు సిద్దాంతం నేర్పిన గడ్డ తెలంగాణ అన్నారు. ఖమ్మంలో వామపక్షాలు, టిడిపి సహా అన్ని పార్టీలు ఉన్నాయన్నారు. ప్రియాంకగాంధీని అప్పట్లో పొంగులేటి కలిసారని, అంతకుముందే తాను ఖమ్మం వెళ్లి పొంగులేటితో చర్చించినట్లు తెలిపారు. కానీ వారు రివర్స్‌లో మాట్లా డుతున్నారన్నారు.



ఐక్యతను చాటుతున్న మాల సంఘాల నేతలు. చిత్రంలో జి.చెన్నయ్య తదితరులు

## అమరవీరులను కించపరిచేలా ఆర్థికమంత్రి హారీశ్‌రావు వ్యాఖ్యలు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడిన మాటలు అమరవీరులను కించపరిచేలా ఉన్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుల నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలగాణ ఏర్పాటుకు మూలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున 20 రోజులు పాటు ఆవిర్భావ వేడుకలు జరుపుతున్నట్లు వెల్లడించారు. బిఆర్ పార్టీ కెసిఆర్ పాలనలో ఏ విధంగా ఫెయిల్ అయిందో ప్రజలకు వివరిస్తామన్నారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద వేలాది మందితో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే వాటి గురించి ప్రజలల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇప్పటికే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు తెలిపారు. చరిత్ర అనేది బయటకు రాకుండా కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందనేది ప్రజలకు తప్పుగా తెలుపుతున్నారన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో ప్రజలను ఎలా మోసం చేసేశాడనేది ఈ 20 రోజుల్లో తీసుకుని వెళ్తామన్నారు. మంత్రి హారీష్‌రావు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ నాయకుల వితండ వాదలు వాదనలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## 'మాలల భవన్'ను నిర్మించాలి

### 5 ఎకరాల భూమి కేటాయించాలి: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సబ్బండ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 'మాలల భవన్' నిర్మించకపోవడం అన్యాయమని నూతనంగా ఎన్నికైన మాలల జెఎసి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మాలల భవన్‌కు 5 ఎకరాల భూమిని, నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎసి గార్డ్స్‌లోని వేటూరి టవర్స్‌లో మాల సంఘాల నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ 125 అడుగుల ఎత్తుగల రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిష్టించడం, తెలంగాణ రాష్ట్ర సచివాలయంకు అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, దళితుల సంక్షేమం కోసం 'దళిత బందు' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాల సంఘాల జి.చెన్నయ్యను మాలల జెఎసి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. వర్కింగ్ ఛైర్మన్‌లుగా బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, మట్టుపల్లి సుబ్బారాయుడు, గద్ద శ్రీనివాస్, గోపాజు రమేష్, కావలి అనంతరాములు, పుణ్య భానుప్రకాష్, మంచాల లింగస్వామి, పేరోజి మహేశ్వర్‌ను ఎన్నుకున్నారు. తనను జెఎసి ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు మాల సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాధికారంతోనే సామాజిక అభివృద్ధి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 29, ప్రభాతవార్త:** దళిత, గిరిజన, వెనుకబడిన అన్ని కులాలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారం సాధించాలని, రాజ్యాధికా రంతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ అన్నారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో దళితబందు కొరకు ఎస్సీ 57 ఉపకులాల లొల్లి పేరుతో తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి బిఎస్పీ నేత ఆర్.ఎస్.ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.

వారు మాట్లాడుతూ జనాభాలో పదిశాతం ఉన్నవాళ్లు పాలిస్తూ ఉంటే తొంభై శాతం ఉన్న బహుజనులు అణచివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం అడగాల్సింది దళితబంధు కాదని, రాజ్యాధికారం కోసం పోరా డాలని, ఉపకులాల నుండి కూడా ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాజ్యాధికా రమే అంతిమలక్ష్యం అన్న అంబేద్కర్ స్ఫూర్తితో ఓటును అమ్ముకోకుండా, మనకు కిరీటంపెట్టే వారికే మన ఓటు వేసుకుని రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు.

ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ టంటం జహంగీర్, ప్రధాన కార్యదర్శి బాణాల మంగేష్ మాట్లాడుతూ దళిత బందు ప్రతి నియోజకవర్గంలో 25 శాతం ఉపకులాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, ఎస్సీ కమీషన్ ఛైర్మన్ ఉపకులాలకు ఇవ్వాలని, గవర్నర్ కోటా కింద ఉన్న ఎంఎల్‌సీ పదవులు ఉపకులాలకు ఇవ్వాలని, 57 ఉపకులాలకు ఐదు ఎకరాలలో భవనం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## తెలంగాణలో ఏం ఒరగబెట్టారని దశాబ్ది ఉత్సవాలు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మే 29, ప్రభాతవార్త:** దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతితో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం జరిపించకుండా ప్రధాని నరేంద్రమోడీ తన ఆధిపత్యాన్ని చెలాయించారని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. దేశంలోని ప్రజాప్రతినిధులను ముచ్చెమటలు పట్టేలా చేస్తున్న మోడీ తన పక్షం కోసమే పాకులాడుతూ తన పార్లమెంట్ సభ్యులను వెనకేసురావడంపై విరుచుకుపడ్డారు. దేశంలో ప్రధాని వ్యవహారం ఇలా ఉంటే ఇక్కడ తెలంగాణలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఏం ఒరగబెట్టాడని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని వృదా చేస్తున్న వైనాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో హామీలను నెరవేర్చు తున్నట్లుగా ప్రకటించాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. జూన్ నాలుగున ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షమంది సమీకరణతో భారీ బహిరంగసభను నిర్వహించనున్నట్లు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గడిపె మల్లేష్, జాగీరు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో రైల్వేస్టేషన్‌లోనే
# ధోనీ ఫ్యాన్స్ పాట్లు





### ఈరోజు ఫుల్ వినోదం అని భరోసా ఇచ్చిన ధోనీ

**అమ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ తుది మ్యాచ్‌ను వీక్షించేందుకు అహ్మదాబాద్‌చేరుకున్న ధోనీ ఫ్యాన్స్ అనేక పాట్లుపడ్డారు. వర్షం కారణంగా మ్యాచ్‌రద్దుకావడంతో ఫ్యాన్స్ స్టేడియం చుట్టూతా ఉన్న రోడ్లపైనా, రైల్వేస్టేషన్లలోనే పడుకుని వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. తమిళనాడునుంచి గుజరాత్ వచ్చిన ఫ్యాన్స్ అర్థరాత్రి అర్థాంతరంగా హోటల్స్ వెదుక్కోలేక అనేక తిప్పలు పడ్డారు. అనేకమంది రైల్వేస్టేషన్‌లోనే ఉన్నారు. ప్లాట్‌ఫారాలపై పడుకుని నిద్రపోయారు. ఇవిచూసిన చెన్నై ఫ్యాన్స్ ధోనీపై అభిమానంతోనే వీరంతా అహ్మదాబాద్ వెళ్లి కష్టాలుపడ్డారని భావిస్తున్నారు. దీనిపై టాస్ గెలిచిన అనంతరం ఫైనల్ పరంగా ధోనీ మాట్లాడుతూ మాకోసం ఎంతో కష్టపడ్డారని, మ్యాచ్‌ను వీలైనంతగా ఎంటర్‌టైన్‌చేస్తామని వారికి హామీ ఇచ్చాడు. వర్షం కారణంగా టీమ్ మొత్తండ్రెస్సింగ్‌రూమ్‌కే పరిమితం అయ్యామని, మాకంటే ఎక్కువగా అభిమానులే బాధపడ్డారని ధోనీ అన్నాడు. నిన్నటిమ్యాచ్‌కోసం రాత్రంతా ఎదురుచూసి నిరాశచెందారని, ఈరోజు వారికి ఫుల్ వినోదం అందుతుందని చిన్న నమ్మకమని ధోనీఅన్నాడు. వర్షంకారణంగా అంతరాయంకలిగితే ఐదు ఓవర్ల మ్యాచ్ ఆడే అవకాశాలుంటాయనుకున్నామని, కానీ ఈరోజు 20 ఓవర్ల కోటా గేమ్ జరుగుతున్నదని, అలా అయితేనే టోర్నీకి సరైన ముగింపు ఉంటుందని ఇక క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఫైనల్‌బరిలోకి వచ్చామని అభిమానులకు ధోనీ భరోసా ఇచ్చాడు.

### ఐసిసి అంపైర్లలో కెటిల్‌బరోపై
## ఫ్యాన్స్ ఆగ్రహం

**దుబాయ్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు సంబంధించి అధికారిక జాబితాను అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ సోమవారంప్రకటించింది. జూన్ ఏడునుంచి 11 వరకూ ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగాజరగనున్న ఈ మెగా ఫైనల్‌లో ఆస్ట్రేలియా భారత జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇపుడు ఐసిసి ప్రకటించిన మ్యాచ్ అధికారుల జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ కూడా ఉన్నారు. న్యూజిలాండ్‌కు చెందిన క్రిస్ గాఫనే ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా కొనసాగుతారు. ఇంగ్లండ్‌కే చెందిన రిచర్డ్ కెటిల్‌బరో టివి అంపైర్‌గా పనిచేయనున్నాడు. ఐసిసి ప్రకటి ంచిన ఈ జాబితాలో రిచర్డ కెటిల్‌బరోపేరుచూసి భారత్‌ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఆతడు అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్‌ఓడింది. దాంతోనే ఆతడిని అంపైర్‌గా తీసుకోవద్దని ఫ్యాన్స్ ఐసిసికి సూచించాయి. 2014 టి20 ప్రపంచకప్‌నుంచి 2021 వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ ఓటమి పాలయింది. 2014టి20ప్రపంచకప్ ఫైనల్‌లో రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేయగా ఈమ్యాచ్‌లోధోనీసేన శ్రీలంకజట్టుచేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిచవిచూసింది. తర్వాత 2015 వన్డే వరల్డ్‌కప్‌లోనూ భారత్‌కు ఇదేపరిస్థితి. దీనితో కెటిల్‌బరో ఐరన్‌లెగ్ అంపైరింగ్ అని ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.




## సన్‌రైజర్స్‌పై ఫ్యాన్స్ మండిపాటు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో తనకంటూ ప్రత్యేకస్థానంలో కొనసాగిన సన్‌రైజర్స్ లీగ్‌లోకి ప్రవేశించిన తొలి ఏడాదే 2013లో ప్లేఆఫ్స్‌చేరిన సన్‌రైజర్స్ 2016లో టైటిల్ గెలిచింది. తర్వాత వరుసగా నాలుగేళ్లపాటు ప్లేఆఫ్స్‌చేరడమే కాకుండా 2018లో రన్నరప్‌గా నిలిచింది. 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్‌గా ఇదేరోజు అంటే మే 29న గెలిచింది. ఆమ్యాచ్‌లోసన్‌రైజర్స్ ఓదశలో ఓటమి దిశగా సాగుతున్నట్లనిపించినా చివరి ఏడేనిమిది ఓవర్లలో ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పుంజుకుని జట్టును ఎనిమిది పరుగుల తేడాతో గెలిపించారు. సన్‌రైజర్స్ చరిత్రలోనే ఇది గుర్తుంచుకోదగ్గ విజయం. ఆరోజు తమ ఆటగాళ్లు టైటిల్ గెలిచిన ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేసే సన్‌రైజర్స్ ఈరోజును కనీసం గుర్తుంచుకోకపోవడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. యశస్వి జైస్వాల్ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం లండన్ వెళుతున్న విమానంలో సెల్ఫీదిగిన ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేసింది.

రెడ్‌బాల్‌క్రికెట్‌మోడ్ ఆన్ అంటూ క్యాప్షన్ జతచేసింది. యశస్వికి ఆల్‌దిబెస్ట్ చెప్పాలని కోరింది. తన జట్టు ఆటగాడు కాకపోయినా ఆతడిని ట్వీట్‌చేసిన సన్‌రైజర్స్ తాను ట్రోఫీ గెలిచిన రోజును గుర్తుంచుకుని షేర్‌చేయకపోవడం ఫ్యాన్స్‌ను అసహనానికి గురిచేసింది. డేవిడ్ వార్నర్‌మీద కోపంతోనే ఆతడి కెప్టెన్సీలో గెలిచిన కప్‌ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేయడంలేదని ఫ్యాన్స్ మండిపడ్డారు. కనీసం డేవిడ్‌భాయ్‌లేని ఫోటో అయినా వేయాలి కదా అని కొందరు చెపుతున్నారు. ట్రోఫీ పోస్టు ఎక్కడా సిగ్గుచేటు ఐపిఎల్ 2016 విన్నర్ ఫోటోను ట్వీట్‌చేయలేని ఫ్రాంచైజీ శుద్ధదండగ అంటూ పోస్టులతో వెల్లువెత్తించారు. 2016సీజన్‌లో 848 పరుగులుచేసిన వార్నర్ సన్‌రైజర్స్ టైటిల్ గెలవడంలో కీలకంగా నిలిచాడు.

## ఐపిఎల్‌లో ధోనీ అరుదైన రికార్డు!




**అమ్మాదాబాద్:** ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసిం గ్ ధోనీ సరికొత్త రికార్డు సాధిం చాడు. ఐపిఎల్ చరిత్రలో 250 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడి గాధోనీ రికార్డుల్లోకి వచ్చాడు. ఐపిఎల్ 2023లోభాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు బరిలోకి దిగిన ధోనీ ఈ ఘనతను తన పేరిట రాసుకున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జాబితాలో ధోనీ తర్వాత ముంబయి కెప్టెన్ రోహిత్‌వర్మ 243, ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ 242, ఆర్సీబీ విరాట్‌కోహ్లీ 237, సిఎస్కే రవీంద్రజడేజా 225, పంజాబ్ సారథి శిఖర్‌ధావన్ 217,సిఎస్కే మాజీ ప్లేయర్లు సురేశ్‌రైనా 205, రాబిన్ ఊతప్ప 2025, అంబటిరాయుడు 203, రాజస్థాన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ 197 వరుసగా పదిస్థానాల్లో నిలిచారు. ఇకఫైనల్‌లో టాస్‌గెలిచిన ధోనీ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఇపుడు సిఎస్కే ఫైనల్‌మ్యాచ్ తలపడింది. ఎలాంటి మార్పులు లేకుండా రెండుజట్లు తుదిసమరంలో పాల్గొన్నాయి.



## రోహిత్‌తో కుర్రహీరో సెల్ఫీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌కు టీమిండియానుంచి లండన్‌కు పిలుపు అందింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో స్టాండ్‌బై ప్లేయర్‌గా జైస్వాల్‌కు అవకాశం వచ్చింది. రుతురాజ్‌గైక్వాడ్ పెళ్లికావడంతో ఆతనిస్థానం జైస్వాల్‌తోభర్తీ చేసారు. ఐపిఎల్ రెండో క్వాలిఫయర్‌లో ఓటమి తర్వాత ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ఉన్న టీమిం డియా ఆటగాల్లుకూడా ఇంగ్లండ్ బయలుదేరారు. ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మతోకలిసి జైస్వాల్‌కూడా విమానం ఎక్కాడు. ఈ సందర్భంగా రోహిత్‌తోకలిసి సెల్ఫీదిగిన ఆతడు దాన్ని సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఇంగ్లండ్‌కువెళుతున్నా. అదినేను నమ్మే రోహిత్‌శర్మతో కలిసి అని తన ఫోటోకు క్యాప్షన్ పెట్టాడీ లెఫ్ట్‌హ్యాండ్ ఓపెనర్. ఐపిఎల్‌లో జైస్వాల్ అద్భుతంగా ఆడాడు. మొత్తం 14 మ్యాచ్లఉ ఆడిన ఆతడు 163.61 స్ట్రైక్‌రేటుతో 625 పరుగులుచేసాడు. ఈ క్రమంలో ఒకసీజన్‌లో అత్యధికపరుగులుచేసిన అన్‌క్యాప్డ్‌ప్లేయర్‌గా రికార్డుసాధించాడు. కాగా ఈ మ్యాచ్‌కు రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యార్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్ వంటి కీలకమైన ఆటగాళ్లు దూరం అయ్యారు. ఇప్పటివరకూ ఎంపికయిన బృందంలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేశ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లున్నారు.

## ఐపిఎల్ ఫైనల్ తర్వాతనే ఆసియాకప్ వేదిక నిర్ణయం



**అమ్మాదాబాద్:** ఐపిఎల్ ఫైనల్‌జరిగే సమయంలో ఆసియాకప్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ లీగ్‌కు ఆతిథ్యం ఇచ్చే ఛాన్స్ పాకిస్తాన్‌కు దక్కింది. అయితే తమ జట్టును పాక్‌కు పంపడం బిసిసిఐ కుదరదని తేల్చింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును పాక్‌కు పంపలేమని ఖరాఖండిగా చెప్పింది. ఇపుడు ఐపిఎల్ ఫైనల్‌మ్యాచన వీక్షించేందుకు ఆసియామండలి సభ్యదేశాల ప్రతినిదులు కూడా హాజరవుతున్నందున వారితో చర్చించి తుదినిర్ణయం తీసుకునేందుకు జైషా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. టోర్నీ ఫైనల్ తర్వాతనే ఎసిసి సెక్రటరీ జైషా ఆధ్వర్యంలో కార్యనిర్వాహక బోర్డు సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని చెపుతున్నారు. టోర్నీలో ఆరుదేశాలు ఆడతాయని, మిగిలిన 19 దేశాలకు ఈ విషయమై ఎలాంటి అవగాహన ఉండదని, వారి వైఖరి ఎలా ఉంటుందోకూడా చెప్పలేమని, అలాంటప్పుడు వారు ఈవిషయంలో ఎలా ఓట్లువేస్తారని ఎసిసి సభ్యుడొకరు చెప్పారు. ఐపిఎల్‌ఫైనల్ వీక్షించేందుకు బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక క్రికెట్‌బోర్డుల అధ్యక్షులు భారత్‌కు వస్తున్నారు. ఈసందర్భంగా ఆసియాకప్ పరంగాకూడా ఒకనిర్ణయానికి వచ్చేఛాన్స్ ఉందని తెలుస్తోంది. బిసిసిఐ కోరినట్లే జరగాలంటే ఆసియాకప్ వేదికను శ్రీలంక లేదా బంగ్లాదేశ్‌కు మార్చాల్సి ఉంటుంది. పాకిస్థాన్ మాత్రం అందుకు అంగీకరించడంలేదు.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, 2 ka 4 offer and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant.Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.